


ఆత్మీయ సమావేశంలో ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న చంద్రబాబు, తదితరులు


వేదికపై ముస్లింలతో కలిసి దువా చేస్తున్న చంద్రబాబు, టీడీపీ నాయకులు

# మేం ఎంతో చేశాం!
# వారేం చేశారు!?

- నెల్లూరులో చిన్న భవనమైనా కట్టారా!?
- ముస్లింలకు తీవ్ర అన్యాయం చేసిన వైసీపీ
- మైనారిటీల అభివృద్ధి టీడీపీతోనే సాధ్యం
- ఆత్మీయ సమావేశంలో తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబు

**నెల్లూరు, ఏప్రిల్ 28 (ఆంధ్రజ్యోతి) :** 'నెల్లూరు నగరంలో మేము రూ.8కోట్లతో ఆధునిక వసతులతో షాదీ మంజిల్ నిర్మించాం. 20 వేల మంది ముస్లింలకు మంచి చేశాం. రొట్టెల పండుగను రాష్ట్ర పండుగగా మార్చి గుర్తింపునిచ్చాం. రూ.కోట్లు నిధులిచ్చి బారాషాహీద్ దర్గాను అభివృద్ధి చేశాం. ముస్లిం యువత కోసం స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటు చేశాం. గోషా ఆసుపత్రి నిర్మించాం. మసీదుల మరమ్మతులు, రంగులకు నిధులిచ్చాం. రంజాన్ తోఫా, దుల్హన్ పథకాలతో పేద ముస్లింలకు అండగా నిలిచాం. కానీ వైసీపీ ప్రభుత్వం నెల్లూరులో ముస్లింలకు చిన్న భవనమైనా కట్టిందా!?' అని టీడీపీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రశ్నించారు. నగరంలోని కోటమిట్ట షాదీమంజిల్‌లో ముస్లింలతో ఆదివారం జరిగిన ఆత్మీయ సమావేశంలో చంద్రబాబు పాల్గొన్నారు. శనివారం రాత్రి బుచ్చిలో బస చేసిన ఆయన ఆదివారం హెలికాప్టర్‌లో నెల్లూరుకు చేరుకున్నారు. సుమారు గంటకుపైగా ముస్లింలతో సమావేశమయ్యారు. చంద్రబాబుతో కరచాలనం చేసేందుకు, సెల్ఫీలు తీసుకునేందుకు మహిళలు పోటీపడ్డారు. ముస్లిం నేతలు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ముస్లింల సమ స్యలను వారి నుంచే చంద్రబాబు తెలుసుకున్నారు. పలువురు మహిళలు తమ బాధలను చెప్పుకోగా వారికి చంద్రబాబు భరోసా కల్పించారు. అధికారంలోకి వచ్చాక ముస్లిం సామాజిక వర్గ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికతో పని చేస్తామని హామీ ఇచ్చారు.

## ముస్లిం సమాజం ఆలోచించాలి

టీడీపీ ప్రభుత్వంలో ముస్లింలు ప్రశాంతంగా జీవించేవారని, కానీ నేడు వారిపై దాడులు, అరాచకాలు ఎక్కువయ్యాయని చంద్రబాబు అన్నారు. అబ్దుల్ సలాం, మిస్బా వంటి అనేక మంది వైసీపీ చేష్టలతో మరణించారని ఆరోపించారు. సీఏఏ, ఎన్‌ఆర్‌సీ చట్టాలకు పార్లమెంటులో వైసీపీ సపోర్ట్ చేసిందని, ఏ2 విజయసాయిరెడ్డి ఇవి మంచి చట్టాలంటూ మాట్లాడారని గుర్తు చేశారు. కానీ అదే విజయసాయి నేడు నెల్లూరులో ముస్లింలకు అన్యాయం జరుగుతోందని మాట్లాతున్నారని విమర్శించారు. తన పాలనలో న్యాయం జరిగిందా.. లేక జగన్ పాలనలో న్యాయం జరిగిందా.. అన్నది ముస్లిం సమాజం ఆలోచన చేయాలని చంద్రబాబు కోరారు. ఎన్డీఏలో ఉన్నా ఏ ఒక్క ముస్లింకు అన్యాయం జరగకుండా చూశామని చెప్పారు. ప్రజాసేవే లక్ష్యంగా పని చేస్తున్న ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, సిటీ అభ్యర్థి పొంగూరు నారాయణ, రూరల్ అభ్యర్థి కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డిలను గెలిపించాలని చంద్రబాబు అభ్యర్థించారు. ఈ సమావేశంలో అభ్యర్థులతోపాటు టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, నాయకులు తాళ్లపాక రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ముస్లింల అభివృద్ధికి హామీలు

నెల్లూరులో ముస్లింలు తనపై చూపిన అభిమానంతో తన జన్మ సార్థకం అయ్యిందని చంద్రబాబు సంతోషం వ్యక్తం చేశారు. అధికారంలోకి రాగానే ముస్లిం యువత కోసం ప్రత్యేకంగా కాలేజీలు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. అలానే స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లు ఏర్పాటు చేసి అవసరమైన నైపుణ్యాన్ని అందించి ఉపాధి కల్పిస్తామని ప్రకటించారు. పోర్టు, రైల్వే, హైవే వసతులతో నెల్లూరు జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు చాలా అవకాశాలు ఉన్నాయని, ఇందుకు ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తామని చెప్పారు. టీడీపీ ప్రభుత్వంలో స్వర్ణకారుల సంక్షేమం కోసం రూ.10 కోట్లు మంజూరు చేస్తే వైసీపీ ప్రభుత్వంలో ఆ ఫైల్ పక్కన పడేశారని ఓ వ్యక్తి చంద్రబాబు దృష్టికి తీసుకురాగా తాము అధికారంలోకి రాగానే ఆ రూ.10 కోట్లతోపాటు అదనంగా నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. హజ్‌యాత్రకు వెళ్లే ప్రతి ఒక్కరికీ రూ.లక్ష సాయం అందిస్తామని ప్రకటించారు. డ్వాక్రా సంఘాల మహిళలకు రూ.10 లక్షల వరకు సున్నా వడ్డీ రుణాలను మంజూరు చేసి స్వయం ఉపాధికి తోడ్పాటును అందిస్తామని హామీ ఇచ్చారు. ఎటువంటి ఆంక్షలు లేకుండా దుల్హన్ పథకాన్ని తిరిగి కొనసాగిస్తామని భరోసా ఇచ్చారు. నెల్లూరులో ముస్లిం గురుకుల పాఠశాలను తాము 90 శాతం పూర్తి చేస్తే మిగిలిన పది శాతం పనులను వైసీపీ ప్రభుత్వం పూర్తి చేయలేకపోయిందని దుయ్యబట్టారు. అధికారంలోకి రాగానే ఆ పనులు పూర్తి చేసి ముస్లింలకు అందుబాటులోకి తీసుకొస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వడంతో పాటు ఇళ్లు నిర్మించుకునేందుకు ఆర్థిక సాయం కూడా చేస్తామని ప్రకటించారు.



### మైనారిటీలకు వెన్నుపోటు పొడిచిన జగన్

మైనారిటీలకు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి వెన్నుపోటు పొడిచారు. పండుగ పూట ఇస్తున్న రంజాన్ తోఫా వంటి కానులకు ఎత్తేశారు. దుల్హన్ పథకం ఆపేశారు. రాష్ట్రంలో పరిస్థితులు దుర్భరంగా మా రాయి. ముస్లింల అభివృద్ధి ఒక్క చంద్రబాబుతోనే సాధ్యం. దేశంలో మొదటిసారి ఇమామ్, మౌజమ్‌లకు గౌరవ వేతనాలు ఇచ్చిన ఘనత చంద్రబాబుకే దక్కుతుంది. టీడీపీ ప్రభుత్వంలో మసీదుల మరమ్మతులు, రంగులకు నిధులు ఇచ్చారు. మరి జగన్‌కు ఎందుకు మనసు రావడం లేదు..?

**- అబ్దుల్ అజీజ్, నెల్లూరు పార్లమెంటు టీడీపీ అధ్యక్షుడు**


ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న ముస్లింలు


మాట్లాడుతున్న చంద్రబాబు

## పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్

**నెల్లూరు (హరనాథపురం), ఏప్రిల్ 28 :** సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా జిల్లాలో పోలింగ్ విధులకు పోలింగ్ సిబ్బందిని ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించారు. ఆదివారం కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్‌హాల్లో రెండో విడత మ్యాన్ పవర్ మేనేజ్మెంట్ ర్యాండమైజేషన్‌ను ఎన్నికల పరిశీలకుల సమక్షంలో కలెక్టర్ హరినారాయణన్ నిర్వహించారు. జిల్లావ్యాప్తంగా పోలింగ్ విధుల్లో పాల్గొనే ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు, ఇతర పోలింగ్ అధికారుల కేటాయింపు, రిజర్వు సిబ్బందిని ఆన్‌లైన్ ద్వారా ర్యాండమైజేషన్ చేసి కేటాయించారు. వీరంతా ఆయా పోలింగ్ కేంద్రాల్లో విధులు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో సాధారణ పరిశీలకులు నితిన్‌సింగ్ బదౌరియ, రామ్‌కుమార్ గౌతమ్, ట్రైనీ కలెక్టర్ సంజనాసిన్హా, డీఆర్వో లవన్న, సీపీఓ సాల్మన్‌రాజు, ఎన్ఐసీ డీఐఓ సురేష్‌కుమార్, కలెక్టరేట్ ఏఓ మధుసూధన్‌శర్మ, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## మేకపాటి కుటుంబం ఆత్మకూరుకు చేసింది శూన్యం

- బ్రాహ్మణపల్లి ప్రచారంలో వీపీఆర్, ఆనం


మాట్లాడుతున్న వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, పక్కన ఆనం

**మర్రిపాడు, ఏప్రిల్ 28:** మేకపాటి కుటుంబం ఆత్మకూరుకి చేసింది శూన్యమని నెల్లూరు టీడీపీ ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఆత్మకూరు టీడీపీ అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి అన్నారు. ఆదివారం సాయంత్రం మండలంలోని చిన్నమాచునూరులో వారు ప్రచారం నిర్వహించారు. అనంతరం వైసీపీ అభ్యర్థి మేకపాటి విక్రమ్‌రెడ్డి స్వగ్రామమైన బ్రాహ్మణపల్లిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబునాయుడి సమిష్టి నాయకత్వంలో తాము మీ ముందుకొచ్చామని, ఆదరిస్తే ఏ స్థాయిలోనైనా పోరాడి మీ సమస్యలు పరిష్కరిస్తామని చెప్పారు. ఆత్మకూరు నియోజకవర్గ అభివృద్ధికి మేకపాటి కుటుంబం చేసిందేమీ లేదన్నారు. గతంలో ఐదేళ్ల కాలంలో తాను రూ.3,600కోట్లతో అభివృద్ధి చేశానని ఆనం అన్నారు. మేకపాటి వాళ్లకు చేతకాక ఆత్మకూరుకి వచ్చిన ఫ్లవుడ్ ఇండస్ట్రీయల్‌ని కడప జిల్లాకు తరలించారని దుయ్యబట్టారు. చంద్రబాబునాయుడు సీఎం అయితే గ్రామాల నుంచి వలసలు తగ్గుతాయన్నారు. చిత్తశుద్ధి లేనప్పుడు గ్రామాల్లో పనులు చేసే ఆలోచనలు ఎలా వస్తాయి? మీ 25 రాజకీయ జీవితంలో ఏం సాధించారు.? పెద్ద పెద్ద జుబ్బాలు వేసుకొని రచ్చబండల పేరుతో ప్రజల వద్దకు వెళ్తున్నారంటూ మేక పాటి రాజమోహన్ రెడ్డిని ఉద్దేశించి ఆనం అన్నారు. నంద వరం నుంచి ఉదయగిరి వెళ్లే రహదారిని రెండు లైన్ల రోడ్డుగా నిర్మించేందుకు గత ప్రభుత్వంలో తాను అనుమ తులు మంజూరు చేసించానని, ఆ రోడ్డు వేయలేక ఇప్పుడు ఉన్న రోడ్డును కూడా మట్టిరోడ్డుగా మార్చారని ఆనం అన్నారు. రెండేళ్లలో పూర్తి చేయ గలిగే సోమశిల హైలెవెల్ పనులను చేతకాక, నిధులు బొక్కడానికే చెరువు కట్టల పేరుతో మట్టి పనులు చేశారని విమర్శించారు. మేకపాటి గౌతమ్‌రెడ్డి, విక్రమ్‌రెడ్డి అన్నదమ్ములు ఎమ్మెల్యేలుగా ఉండి సొంత మండలం మర్రిపాడుకు ఏం చేశారో? ప్రజలకు సమాధానం చెప్పాలని ఆనం డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి, కంభం విజయరామిరెడ్డి, కొమ్మి లక్ష్మయ్యనాయుడు, బీజేపీ నాయకులు కర్నాటి ఆంజనేయులురెడ్డి, జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అంతా ఏకపక్షమే!?

- గంటసేపు సీఎం జగన్ ఒక్కరే ప్రసంగం
- సిట్టింగ్ ఎమ్మెల్యే అభ్యర్థికి నోచాన్స్
- స్థానిక సమస్యలను ప్రస్తావించని వైనం
- గత హామీలపైనా ఉలుకూ పలుకూ లేదు!

**కందుకూరు, ఏప్రిల్ 28:** కందుకూరులో ఆదివారం జరిగిన ఎన్నికల సభలో పాల్గొన్న సీఎం జగన్ ఎవరినీ మాట్లాడనీయకుండా తానొక్కడే గంటసేపు మాట్లాడారు. అయితే ఆయన స్థానిక సమస్యల గురించి ప్రస్తావించకపోవటంపై ప్రజలు పెదవి విరుస్తున్నారు. కందుకూరు అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్, సిట్టింగ్ ఎమ్మెల్యే మానుగుంట మహీధరరెడ్డికి కనీసం మాట్లాడే అవకాశం ఇవ్వలేదు. ఇది జగన్ నియంతృత్వ పోకడకు నిదర్శనంగా జనం అభివర్ణిస్తున్నారు.

- **ఆ హామీలు ఏమయ్యాయి?**

కందుకూరు నియోజకవర్గానికి గతంలో జగన్ అనేక హామీలు ఇచ్చారు. రామాయపట్నం పోర్టు భూమి పూజ కోసం వచ్చిన సందర్భంగా ఆయన కందుకూరుకు ఉత్తర బైపాస్‌రోడ్డు ఎంతో అవసరమని, మహీధరన్న కోరిక మేరకు రూ.25 కోట్లు మంజూరు చేస్తున్నట్లు ప్రకటిం చారు. అలాగే రాళ్లపాడు ఎడమ కాలువ పొడిగింపు ద్వారా 8500 ఎకరాల అదనపు ఆయకట్టు సాగులోకి వస్తున్నందున, అందుకోసం వెంటనే రూ.27 కోట్లు కేటాయించి పనులు మొదలు పెడతామని చెప్పారు. అలాగే కరేడులో పీహెచ్‌సీకి శాశ్వత భవనాల నిర్మాణా నికి, గుడ్లూరు మండలం చినలాటిరపిలో ఉద్యానకళాశాల భవన నిర్మాణాలకు కూడా నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ నాలుగు హామీలు అమలుకు నోచుకోకపోగా, కందు కూరు మున్సిపాలిటీలో అభివృద్ధి పనులకు రూ26 కోట్లు మంజూ రు చేస్తానన్న హామీ మాత్రం పాక్షికంగా నెరవేరింది. అయితే ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా కందుకూరుకు ఏమి చేయాల్సి ఉందో స్థానిక ప్రజాప్రతి నిధులు ప్రస్తావిస్తే, సీఎం తన ప్రసంగంలో అందుకు సమాధానం చెప్పి వెళ్లడం ఆనవాయితీ. అయితే సిట్టింగ్ ఎమ్మెల్యే, అభ్యర్థికి మాట్లాడే అవకాశం జగన్ ఇవ్వలేదు. పోనీ తనంతట తానైనా కందుకూరుకు ఏమి చేస్తాడో చెబుతాడని ఆశించిన ప్రజలకు నిరాశే మిగిలింది. ఎమ్మెల్యే మహీ. దరరెడ్డి గురించి మాట్లాడుతూ ఆయన ఎంతో మంచివాడని, సౌమ్యుడని ప్రశంసించారు. అయితే తన మనోభావాన్ని మహీధరరెడ్డి చేత ప్రజలకు చెప్పించేందుకు కూడా అవకాశం ఇవ్వలేదు. ఇందులో ఆంతర్యం ఏమిటని వైసీపీ క్యాడరే గుసగుసలాడుకుంటుడం విశేషం. కాగా, సీఎం ప్రసంగిస్తుండగానే జనం వెనుతిరుగుతూ కనిపించారు.

గుర్రంవారిపాలెం రోడ్డులో స్తంభించిన ట్రాఫిక్



### కందుకూరులో ట్రాఫిక్ కష్టాలు

సీఎం సభ సందర్భంగా ఆదివారం కందుకూరు ప్రజలు ట్రాఫిక్ కష్టాలతో నరకయాతన అనుభవించారు. పట్టణానికి ప్రధాన రహదారేకాక 167బీ జాతీయ రహదారి అయిన ప్రధాన రహదారిని బ్లాక్‌చేసి ఏరియా హాస్పిటల్ సెంటర్‌లో బహిరంగ సభ ఏర్పాటు చేశారు. దీంతో కందుకూరు నుంచి వివిధ మార్గాలకు వెళ్లే వాహనాలతో పాటు కందుకూరు మీదుగా బెంగళూరు, కావలి, విజయవాడ, ఒంగోలు తదితర ప్రాంతాలకు వెళ్లే వాహనాలను, పామూరు, ఉదయగిరి, వింజమూరు, సీఎస్ పురం, కనిగిరి తదితర ప్రాంతాలకు వెళ్లే వాహనాలను ఆదివారం ఉదయం నుంచే దారి మళ్లించేశారు. ప్రత్యామ్నాయంగా బలిజపాలెం, చాకలికుంట, పామూరు రోడ్డు, గుర్రంవారిపాలెం, క్లబ్ రోడ్డు మీదుగా వాహనాలు వెళ్లేలా ఏర్పాటుచేసిన పోలీసులు ఈ మార్గంలో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా చర్యలు చేపట్టలేదు. ఎదురెదురుగా భారీ వాహనాలు వస్తే తొలిగేందుకు అవకాశం లేని ఈ మార్గంలోనే రాకపోకలకు అనుమతించారు. మరోవైపు మధ్యాహ్నం నుంచి చిన్నచిన్న వాహనాలను కూడా పట్టణంలోకి అనుమతించకుండా దారి మళ్లించారు. ఈ మార్గాల్లో కనీసం పాదచారులను కూడా అనుమతించలేదు. ఉలవపాడు, కందుకూరు మండలాల్లోని గ్రామాల నుంచి జగన్ సభకు వచ్చే వాహనాలకు కూడా ఇదే మార్గం కావటంతో గంటలతరబడి ట్రాఫిక్ నిలిచిపోయింది. అయినా పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోలేదు.


మినగల్లు రీచ్ ఒడ్డున యార్డు నుంచి ఇసుక లోడ్‌తో వస్తున్న లారీ

"ఎన్నికల కోడా అయితేనేం... మా దోపిడీ మాదే. మమ్మల్ని అడిగేదెవరు.. ఆపేదెవరు." ఇదీ ఇసుక అక్రమార్కుల దౌర్జన్యకాండ. ఓ వైపు ఎన్జీటీ ఆదేశించినా.. మరోవైపు హైకోర్టు కన్నెర్ర చేసినా ఇంకోవైపు ఎన్నికల కమిషన్ సీరియస్ అయినా జిల్లాలో ఇసుక దందా మాత్రం ఆగడం లేదు.

# ఇదిగో ఇసుక దోపిడీ!?

- యార్డుల పేరుతో విచ్చలవిడిగా తవ్వకాలు
- రాత్రివేళ నదిలో తవ్వకాలు.. పగలు యార్డుల నుంచి రవాణా
- ఏడాది నుంచి తరగని నిల్వలు
- రోజూ రూ.లక్షల్లో అక్రమ సంపాదన

**నెల్లూరు, ఏప్రిల్ 28 (ఆంధ్రజ్యోతి) :** ఎన్నికల కోడ్ రాకముందు అనుమతులు లేకపోయినా దర్జాగా పెన్నా నదిలో తవ్వకాలు జరుపుతూ దోచుకున్నారు. అటువైపు కన్నెత్తి చూసేందుకు కూడా ఏ అధికారీ సాహసించలేదు. రోజూ రూ.2 కోట్ల నుంచి 3 కోట్ల ఇసుక అక్రమ వ్యాపారం సాగేది. ఈ అక్రమ తవ్వకాలపై నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ నివేదిక కోరగా జిల్లాలో ఎక్కడా ఇసుక తవ్వకాలు జరగడం లేదని మూడు నెలల క్రితం జిల్లా అధికారులు నివేదిక ఇచ్చారు. ఓ వైపు కళ్ల ముందు కనిపిస్తున్నా తమకు కనిపించడం లేదు అన్నట్లుగా ఉన్నతాధికారులే తప్పుడు నివేదికలు ఇవ్వడంపై ప్రజలు నివ్వెరపోయారు. అయితే ఎన్నికల కోడ్ వచ్చాక ఈ దఫా హైకోర్టు ఇసుక అక్రమ తవ్వకాలపై కన్నెర్ర జేసి నివేదిక ఇవ్వాలని ఆదేశించింది. దీంతో స్పందించిన అధికారులు ఎట్టకేలకు నదీ గర్భంలో ఇసుక తవ్వకాలను నిలిపివేశారు. ఎక్కడా ఇసుక తవ్వకాలు జరగడం లేదంటూ హైకోర్టుకు నివేదించారు. అప్పటినుంచి పెన్నా నదిలో బహిరంగంగా ఇసుక తవ్వకాలు జరగడం లేదు. కానీ అక్రమ సంపాదనకు అలవాటు పడిన వ్యక్తులు రూ.కోట్ల సంపాదనను వదులుకుంటారా?! ఇప్పుడు యార్డుల పేరుతో కొత్త దోపిడీకి తెరలేపారు.

- **లెక్కలేవీ!?**

నదిలో తవ్వకాలు నిలిపేయడంతో యార్డుల్లోని ఇసుకను విక్రయిస్తున్నారు. ఏపీఎండీసీ సంస్థ ఏర్పాటు చేసిన యార్డులను కాంట్రాక్టు సంస్థలు ఎలా తమవిగా వాడుకుంటున్నాయన్నది అనుమానంగా మారింది. ఏడాదన్నరగా నదిలో తవ్వకాలకు అనుమతులు లేవని అధికారుల నివేదికలు చెబుతున్నాయి. అప్పటి నుంచి స్టాక్ యార్డుల పేరుతో కాంట్రాక్టు సంస్థ బిల్లులు ఇస్తోంది. మరి అంత కాలం నుంచి యార్డుల్లోని ఇసుకను తరలిస్తుంటే ఇంకా తరిగిపోలేదా.. అన్నదే అసలు ప్రశ్న. పగలంతా యార్డుల్లో నుంచి ఇసుకను విక్రయిస్తున్న అక్రమార్కులు, రాత్రివేళల్లో నదిలో నుంచి తవ్వకాలు జరిపి మళ్లీ యార్డులను నింపుకుంటున్నారు. దీంతో నెలలు గడిచినా యార్డుల్లో నిల్వలు తరగడం లేదని స్థానికులు చెబుతు న్నారు. అసలు యార్డుల్లో ఎంత ఇసుక నిల్వ ఉంది..? ఎంత విక్రయించారు..? ఎంత మిగిలి ఉంది..? ఎప్పటివరకు ఈ ఇసుక విక్రయాలకు అనుమతులున్నాయి..? అన్న వివరాలేవీ అధికారుల వద్ద లేవు. పల్లిపాడు, మినగల్లు ఇసుక రీచ్‌ల ఒడ్డును ఏర్పాటు చేసిన ఇసుక స్టాక్ యార్డులను ఓ సారి పరిశీలిస్తే దోపిడీ ఏ స్థాయిలో జరుగుతోందో స్పష్టమవుతుంది. ప్రస్తుతం ఈ రెండు రీచ్‌ల నుంచి నిత్యం రూ.50 లక్షల వరకు విక్రయాలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. మరి ఆ ప్రజాధనమంతా ఎక్కడికి పోతోందన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. దీనిపై జిల్లా మైనింగ్ డీడీ శ్రీనివాసకుమార్‌ను వివరణ కోరగా స్టాక్ యార్డులో నిల్వలు ఎంత ఉన్నాయన్న వివరాలను తెలుసుకొని పరిశీలన జరుపుతామని చెప్పారు.


పల్లిపాడు రీచ్ ఒడ్డున స్టాక్ యార్డులో ఇసుకను లారీలకు లోడ్ చేస్తున్న ఎక్స్‌కవేటర్లు

# నిలిచేదెవరు... తప్పుకునేదెవరు ?

- తేలేది నేడే..
- నామినేషన్ల ఉపసంహరణ గడువు నేటితో పూర్తి
- సాయంత్రానికి అభ్యర్థుల వివరాల వెల్లడి

**ఆమోదించిన నామినేషన్లు**

| నియోజకవర్గం | నామినేషన్లు |
|---|---|
| సర్వేపల్లి | 13 |
| నెల్లూరు రూరల్ | 12 |
| నెల్లూరు సిటీ | 18 |
| కావలి | 15 |
| కందుకూరు | 24 |
| ఉదయగిరి | 16 |
| కోవూరు | 19 |
| ఆత్మకూరు | 13 |
| మొత్తం | 130 |

**నెల్లూరు(హరనాథపురం), ఏప్రిల్ 28:** సార్వత్రిక ఎన్నికల నామినేషన్ల ఉపసంహరణ గడువు సోమవారంతో ముగుస్తుంది. పోటీ నుంచి వైదొలగే అభ్యర్థులు ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 3 గంటలలోగా తమ నామినేషన్‌ను ఉపసంహరించుకోవచ్చు. మధ్యాహ్నం 3.30 గంటల తరువాత బరిలో నిలిచేవారి వివరాలను అధికారులు వెల్లడిస్తారు. జాతీయ, ప్రాంతీయ పార్టీల గుర్తులు యథాతథంగా ఉంటాయి. నామినేషన్ల ఉపసం హరణ తరువాత ఇండిపెండెంట్లకు కలెక్టర్ గుర్తులు కేటాయిస్తారు. నామినేషన్ల పరిశీలన తరువాత జిల్లాలోని 8 అసెంబ్లీ నియోజకవర్గాలకు 130 మంది రంగంలో మిగిలారు. నెల్లూరు ఎంపీ స్థానానికి 15 మంది పోటీ పడుతున్నారు. వీరిలో ఎవరు పోటీలో నిలబడనున్నారో.. ఎవరు వైదొలుగుతారో సోమవారం సాయంత్రం తేలిపోతుంది.

# ఆత్మకూరు ఉదయగిరి

## నేడు ముస్లిం మైనార్టీల ఆత్మీయ సమావేశం

**ఉదయగిరి రూరల్, ఏప్రిల్ 28:** స్థానిక చెంచురామయ్య అతిథిగృహంలో సోమవారం సాయంత్రం 5గంటలకు ముస్లిం మైనార్టీల ఆత్మీయ సమావేశం నిర్వహించనున్నట్లు టీడీపీ ముస్లిం మైనార్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ రియాజ్ ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. కార్యక్రమానికి నెల్లూరు పార్లమెంట్, ఉదయగిరి అసెంబ్లీ ఉమ్మడి అభ్యర్థులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కాకర్ల సురేష్‌లు పాల్గొంటారన్నారు. నియోజకవర్గంలోని ముస్లిం మైనారిటీ సోదరులు అధికసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

## నేటి నుంచి వేసవి విజ్ఞాన శిబిరం

**వింజమూరు, ఏప్రిల్ 28:** పట్టణంలోని గ్రంథాలయంలో సోమవారం నుంచి వేసవి విజ్ఞాన శిబిరం నిర్వహిస్తున్నట్లు లైబ్రరీ అధికారి జ్యోతికొండయ్య తెలిపారు. శిబిరంలో చిన్నారులకు నేర్పించే అంశాలు పుస్తక పఠనం, కథలు చెప్పించడం, చదివించడం, పుస్తక సమీక్ష, చిత్ర లేఖనం, పేపర్ ఆర్ట్, గ్రామర్, స్పోకెన్ ఇంగ్లిషు, కవితలు, సులువుగా గణితం నేర్పించడం, సంగీతం, డ్యాన్స్, భగవద్గీత శ్లోకాలు, చదరంగం, క్యారమ్స్, యోగా, మొదలైనవి నేర్పించబడతాయన్నారు. తల్లిదండ్రులు తప్పనిసరిగా పిల్లలను గ్రంథాలయానికి పంపించాలని కోరారు.

**అనంతసాగరం:** స్థానికశాఖ గ్రంథాలయంలో సోమవారం నుంచి జూన్ 7వరకు వేసవి శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు గ్రంథ పాలకుడు డీ.నారాయణరావు ఆదివారం ఒక ప్రటనలో తెలిపారు. విద్యార్థులు సమయం వృథా చేసుకోకుండా గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలని, అందుకు తల్లిదండ్రులు చొరవ చూపాలని కోరారు.

## భగవద్గీతపై ప్రచారం



ప్రచారం నిర్వహిస్తున్న కమిటీ సభ్యులు

**ఉదయగిరి రూరల్, ఏప్రిల్ 28:** దుత్తలూరు వారి త్రైతసిద్ధాంతం-ప్రబోధ సేవాసమితి ఇందూజ్ఞాన వేదిక సభ్యులు ఆదివారం అప్పసముద్రం, నడింపల్లి, తిరుమలాపురం, చవటపల్లి గ్రామాల్లో కరపత్రాలు పంపిణీ చేసి భగవద్గీతపై విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా త్రిమత ఏకైక గురువు, తెలుగు బుక్ఆఫ్ రికార్ప్ అవార్డు గ్రహీత ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు రచించిన ఆధ్యాత్మిక త్రైతసిద్ధాంత గ్రంథాలను ప్రచారం చేశారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు ప్రసాద్, కమిటీ సభ్యులు సుధాకర్, వెంకటేశ్వర్లు, నరసింహులు, నాగమ్మ, మహేంద్ర, రమణయ్య, ప్రేమ్‌కుమార్ పాల్గొన్నారు.

## కృష్ణంపల్లిలో ప్రచారం

**ఉదయగిరి, ఏప్రిల్ 28:** కృష్ణంపల్లిలో సర్పంచ్ అక్కి ప్రమీల ఆధ్వర్యంలో వైసీపీ నాయకులు ఇంటింటా ఎన్నికల ప్రచా రం నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మో డి రామాంజనేయులు, ఎంపీపీ మూలె పద్మజావి నయ్‌రెడ్డి, మండల వైసీపీ కన్వీనర్ ఓబులరెడ్డి, సర్పంచ్ కల్లూరి వెంకటేశ్వరరెడ్డి, ఉప సర్పంచ్ ముర్తుజా పాల్గొన్నారు.

## నాగారప్పమ్మదేవికి పూజలు



**సంగం, ఏప్రిల్ 28:** కోలగట్ల పెన్నానది ఒడ్డున వెలసిన నాగారప్పమ్మ ఆలయంలో ఆదివారం భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా అమ్మవారి మూలవిరాట్‌కు క్షీర, పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు. అనంతరం పూలతో అలంకరించారు. వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు పొంగళ్లను నైవేద్యంగా సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. మధ్యాహ్నం ఆలయంలో అన్నదానం చేశారు.

### జెట్టివారిపల్లిలో..

**ఉయగిరి, ఏప్రిల్ 28:** జెట్టివారిపల్లిలో ఆదివారం తెల్లవారుజామున చెన్నకేశవస్వామి కొలుపు వైభవంగా జరిగింది. గ్రామస్థులు, మహిళలు వారుకడవతో నీరుపోసి కాయకర్పూరం సమర్పించి మొక్కులు తీర్చుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం పోతురాజు వద్ద బోనం కార్యక్రమాన్ని నిర్వహించారు. మధ్యాహ్నం చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేశారు. కొలుపు కార్యక్రమానికి వలసవాసులు గ్రామానికి చేరుకోవడంతో సందడిగా మారింది.

### ఉప్పరపల్లిలో..

**ఉదయగిరి రూరల్:** అర్లపడియ పంచాయతీలోని ఉప్పరపల్లి కోదండరామస్వామి ఉత్సవాలు వైభవంగా జరిగాయి. అర్చకులు స్వామికి తిరుమంజున అభిషే కం చేసి ప్రత్యేకంగా అలంకరించి గ్రామోత్సవం చేపట్టా రు. భక్తులు మొక్కులు తీర్చుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## నిలువ నీడ కరువు!

- ఆత్మకూరు ప్రధాన కూడళ్లలో బస్‌షెల్టర్ల కొరత
- ఎండలోనే రోడ్డుపై నిరీక్షిస్తున్న ప్రయాణికులు



జిల్లా ప్రభుత్వ వైద్యశాల ఎదురుగా ఎండలో నిల్చున్న ప్రయాణికులు

**ఆత్మకూరు, ఏప్రిల్ 28:** నియోజకవర్గకేంద్రమైన ఆత్మకూరు పట్టణం చుట్టుపక్కల 80గ్రామాలకు ప్రధాన కూడలిగా ఉంది. 30కి పైగా పాఠశాలలు ఉన్నాయి. ప్రతి నిత్యం వివిధ ప్రాంతాల నుంచి 5వేల మందికి పైగా ప్రజలు పట్టణానికి వివిధ పనుల మీద ఆటోలు, బస్సుల్లో ఆత్మకూరుకు రాకపోకలు సాగిస్తుంటారు. ప్రస్తుతం వేసవిలో ఎండలు మండిపోతున్నాయి. ప్రధాన కూడళ్లలో బస్ షెల్టర్లు లేక ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కనీసం మండుతున్న ఎండలకు తాగునీటి చలివేంద్రం కూడా లేదు. ఆత్మకూరు మున్సి పాలిటీ పరిధిలో బస్‌షెల్టర్ల కొరత తీవ్రంగా ఉన్నది. ముఖ్యంగా జిల్లా ప్రభుత్వ వైద్యశాల, టిడ్కో భవనాల ఎదురుగా తలదాచుకునేందుకు షెల్టరు లేకపోవడంతో ప్రయాణికులు ఎండలో నిలబడి వాహనాల కోసం ఎదురుచూస్తూ ఉంటారు. అదే క్రమంలో సోమశిల రోడ్డు సెంటరు, నాగులపాడు రోడ్డు సెంటరు, జాతీయ రహదారికి పక్కనే ఉన్న నెల్లూరుపాళెం, ఆంధ్ర ఇంజనీరింగ్ కళాశాల సెంటర్‌లో ఎటువంటి బస్సుషెల్టర్లు లేవు. ప్రయాణికులు ఎండకు, వానకు, మంచుకు తట్టుకుని బస్సులు, ఆటోల కోసం వేచి ఉండాల్సిన దుస్థితి నెలకొంది. సంబంధిత అధికారులు స్పందించి ప్రధాన కూడళ్లలో అయినా బస్‌షెల్టర్లు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

## ప్రజా సంక్షేమమే టీడీపీ ధ్యేయం

**చేజర్ల, ఏప్రిల్ 28:** రాష్ట్రప్రజల సంక్షేమమే తెలుగుదేశం ముఖ్యధ్యేయమని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ శాసనసభ్యుడు కొమ్మి లక్ష్మయ్య నాయుడు, కిమ్స్ హాస్పిటల్ ఈడీ తాళ్లూరు గిరినాయుడు అన్నారు. ఆదివారం కోటితీర్థం కోటీశ్వరాలయంలో ప్రత్యేక పూజలు చేసి ఆత్మకూరు టీడీపీ అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి, నెల్లూరు పార్లమెంటు అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి తరుపున ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. గ్రామంలో ఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంచి సైకిల్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. తెలుగుదేశంను గెలిపిస్తేనే అన్నివర్గాల అభివృద్ధి సాధ్యం అవుతుందన్నారు. ప్రతి గడపకు వెళ్లి తెలుగుదేశం అధికారంలోకి రాగానే చేపట్టబోయే పథకాల గురించి వివరిస్తామన్నారు. రావిలక్ష్మ నరసారెడ్డి, కొమ్మి పార్థసారథి, తిరపతినాయుడు పాల్గొన్నారు.



కోటితీర్థంలో ప్రచారం నిర్వహిస్తున్న కొమ్మి లక్ష్మయ్యానాయుడు, కిమ్స్ హాస్పిటల్ ఈడీ తాళ్లూరు గిరినాయుడు

### వైసీపీ నుంచి టీడీపీలోకి భారీగా చేరికలు

**ఆత్మకూరు:** రామస్వామిపల్లి మాజీ సర్పంచ్ వై.నాగమోహన్‌రెడ్డి, మెంతం విష్ణువర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం పలువురు వైసీపీ నుంచి టీడీపీలోకి చేరారు. అందులో కొప్పోలు సురేష్‌రెడ్డి, అంబటి నాగేశ్వరరావు, కొప్పోలు ఎల్లారెడ్డి, షేక్ హుస్సేన్, పొడమేకల సుందరయ్య, అచ్చోలు పప్పిరెడ్డి, సానా బలరామిరెడ్డి, వడ్డిబోయిన సుబ్బారెడ్డి, సానా వెంకటరెడ్డి, కొప్పోలు శ్రీకాంత్, వెలుతుర్ల సుందరరామిరెడ్డి, కొప్పోలు పుల్లారెడ్డి ఉన్నారు. వీరికి ఆనం రామనారాయణరెడ్డి పార్టీ కండువా వేసి టీడీపీలోకి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో ఎంపీపీ కేతా వేణుగోపాల్ రెడ్డి పాల్గొన్నారు.



ఆత్మకూరు: ఆనం రామనారాయణరెడ్డి సమక్షంలో టీడీపీలో చేరిన వైసీపీ కార్యకర్తలు

### టీడీపీలో చేరిన బట్టేపాడు సర్పంచి

ఆత్మకూరు మండలం బట్టేపాడు సర్పంచ్ చెరుకూరు చినచెంచయ్యతో పాటు గ్రామానికి చెందిన చెరుకూరు వెంకటస్వామి, కఠారి సుబ్బారావు, కటారి నాగేశ్వరరావు, రెడ్డిపోగు పెంచలయ్య, బట్టేపాడు ఎంపీటీసీ సభ్యుడు డాక్టర్ తూమాటి శశిధర్‌రెడ్డిలు పార్టీ మండలాధ్యక్ష ప్రధానకార్యదర్శులు సుంకర పెంచలచౌదరి, కేతా విజయభాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం వైసీపీ నుంచి టీడీపీలో చేరారు. మర్రిపాడు మండలం నాగరాజుపాడులో ఆనం రామ నారాయణరెడ్డి ప్రచారంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు.

### టీడీపీలోకి వైసీపీ ఎంపీటీసీ భర్త

**సంగం:** మేజర్ పంచాయతీలోని మూడో ఎంపీటీసీ సభ్యురాలు సురేఖ భర్త బండి మోహన్ వైసీపీని వీడి ఆనం రామనారాయణరెడ్డి సమక్షంలో టీడీపీ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన ఆయనకు ఆనం రామనారాయణరెడ్డి కండువా వేసి స్వాగతించారు. ఈ సందర్భంగా మోహన్ మాట్లాడుతూ వైసీపీలో సరైన గౌరవం దక్కకపోవడంతో పార్టీని వీడి టీడీపీలో చేరినట్లు తెలిపారు. పార్టీలో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు గౌరవం లేదన్నారు. ఆయన వెంట సంగం మాజీ సర్పంచ్ కోటు వెంకట కరుణాకర్‌రెడ్డి, వెంగారెడ్డిపాళెం సర్పంచ్ ఆనం ప్రసాద్‌రెడ్డి, తాళ్లూరు గిరినాయుడు ఉన్నారు.

## తెలుగుదేశం అధికారంలోకి రావడం ఖాయం

- కురుగొండ్ల లక్ష్మీసాయిప్రియ

**కలువాయి, ఏప్రిల్ 28:** ఈమారు తెలుగుదేశం అధికారంలోనికి రావడం ఖాయమని వెంకటగిరి టీడీపీ అభ్యర్థి కురుగొండ్ల రామకృష్ణ కుమార్తై లక్ష్మీసాయిప్రియ అన్నారు. ఆదివారం పర్లకొండ, చీపినాపిలో టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులతో కలసి ఆమె ఇంటింటా ప్రచారం నిర్వహించారు. స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఆమెకు ఘనస్వాగతం పలికారు. ఇంటికి తిరిగి టీడీపీ ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను తెలియజేశారు. టీడీపీ అధికారంలోని వచ్చిన వెంటనే సామాజిక భద్రత పింఛన్లు నెలకు రూ.4వేలు ఇంటికి తీసుకొచ్చి ఇస్తామన్నారు. మహిళలకు ఉచితంగా గ్యాస్ సిలిండర్లు, ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం, 18ఏళ్ల నిండిన ప్రతి మహిళకు నెలకు రూ.1500లు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ సైకిల్ గుర్తుపై ఓటు వేసి కురుగొండ్ల రామకృష్ణను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ప్రభుత్వం రాగానే సమస్యలను మా దృష్టికి తీసుకొస్తే వెంటనే పరిష్కస్తామని హామీ ఇచ్చారు. చంద్రబాబు నాయుడు సీఎం అయితే చదువుకొన్న బిడ్డలకు ఉద్యోగాలు వస్తాయని గుర్తుంచుకోవాలన్నారు. ఆమె వెంట టీడీపీ నాయకులు చల్లా రఘురామిరెడ్డి, చల్లా బుజ్జిరెడ్డి, జగదల్‌నాయుడు, కొలపనేని బుజ్జిబాబు, చీపినాపి సర్పంచు పెంచలయ్య, బొల్లినేని ఆంజనేయులు నాయుడు పాల్గొన్నారు.



పర్లకొండలో ప్రచారం చేస్తున్న కురుగొండ్ల లక్ష్మీసాయిప్రియ

## మీ అభిమానం మరువలేనిది: కాకర్ల

**జలదంకి, ఏప్రిల్ 28:** ఉదయగిరి కూటమి అభ్యర్థి కాకర్ల సురేష్ ఆదివారం జమ్మలపాలెంలో మధ్యాహ్నం ఒంటిగంటకు ప్రచారం ప్రారంభించారు. టీడీపీ నేత ఎల్‌కె.నాయుడు ఆధ్వర్యంలో హ్యాపీహోమ్స్ అపార్ట్‌మెంటు నివాసాల వారు కాకర్లకు స్వాగతం పలికారు. అక్కడి నుంచి కాకర్లను ముందు మా కాలనీకి రావాలి.. మావీధికి రావాలి అంటూ పార్టీ నాయకులు, కార్యకర్తలు పోటీలు పడి ఆహ్వానించారు. వారికి ఆయన సర్దిచెప్పి ప్రచారంలో ముందుకుసాగారు. మిక్సిడ్‌కాలనీలో మాజీ సర్పంచ్ నక్కా మాధవరావు, ఎస్సీ కాలనీలో దేవరపల్లి శ్రీను, బీసీకాలనీలో జాజుల కోటయ్యయాదవ్ స్వాగతం పలికారు. మహిళలు, యువతతో కాకర్ల కాసేపు మాట్లాడారు. ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. జమ్మలపాలెంలో ప్రచారం ముగించుకున్న కాకర్ల ఎల్.ఆర్ అగ్రహారం చేరుకుని సర్పంచ్ మంగళి తిరుపతి, మాజీసర్పంచ్ కొర్రపాటి రామారావు, యువనేత గుర్రం ప్రవీణ్ ఆధ్వర్యంలో ప్రచారం చేపట్టారు. అవ్వాతాతలకు చంద్రబాబు సీఎం అయితే నెలకు రూ.4వేలు, దివ్యాంగులకు రూ.6వేలు ఇస్తాడన్నారు. రైతులకు ఏడాదికి రూ.20వేలు, 18ఏళ్లు నిండిన మహిళలకు నెలకు రూ.1500, ఉచితంగా ఏడాదికి మూడు గ్యాస్‌సిలిండర్లు, ఉచిత బస్సుప్రయాణం, చదువుకునే పిల్లల తల్లికి ఇంట్లో ఎందరుంటే అందరికీ ఏడాదికి రూ.15వేలు చొప్పున అందజేస్తారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ గోచిపాతల వెంకటరమణయ్య, పి.మధురెడ్డి, భాస్కర్‌రెడ్డి, జయచంద్రారెడ్డి,డి. మాల్యాద్రిరెడ్డి, వి.శ్రీనాథ్‌రెడ్డి, బి.తిరుపతిరెడ్డి, సిహెచ్ హనుమారెడ్డి, కె.శరత్, ఎన్.రామ్‌చైతన్య పాల్గొన్నారు.



జలదంకి: మహిళలతో మాట్లాడుతున్న కాకర్ల సురేష్ దంపతులు

**వరికుంటపాడు:** ఉమ్మడి అభ్యర్థి కాకర్ల సురేష్‌ను గెలిపించాలంటూ ఆయన సతీమణి కాకర్ల ప్రవీణ ఆదివారం రాత్రి జి.కొండారెడ్డిపల్లి, కొత్తపల్లిలో ఇంటింటి ప్రచారం చేపట్టారు. పథకాల కరపత్రాలను పంచారు. మెట్ట ప్రాంతమైన నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలంటే తన భర్తతో పాటు ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిలను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ ఎన్నికల్లో చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందన్నారు. మహిళలు ఆమెకు ఘన స్వాగతం పలికి శాలువాలు, పూలమాలతో సన్మానించారు. కార్యక్రమంలో కన్వీనర్ చంద్ర మధుసూదన్ రావు, వైస్ ఎంపీపీ దేవన బోయిన మధు, నాయకులు ముజేలక్ష్మీనారాయణ,చంద్ర వెంకయ్య, కుమ్మిత రమణారెడ్డి ఉన్నారు.

**సీతారామపురం:** బసినేనిపల్లి పంచాయతీలోని ఏసీ నగర్, బసినేనిపల్లి, పెదనాగంపల్లి, సింగరెడ్డిపల్లి, సీతారామపురంలో టీడీపీ మండల కో ఆర్డినేటర్ చింతల శ్రీనివాసులు, కన్వీనర్ కప్పా ప్రభాకర్ రాజు, మండల క్లస్టర్ ఇన్‌చార్జ్ వెంగళశెట్టి వెంకటేశ్వర్లు, నియోజకవర్గ వడ్డెర సంఘం అధ్యక్షుడు తురక వెంకటే శ్వర్లు ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. జగన్‌మోహన్‌రెడ్డిపై చేస్తున్న ఈ పోరాటంలో మనతో కలిసి వచ్చే ప్రజల గొంతుకే ప్రజాగళమన్నారు. ఉదయగిరి శాసనసభ అభ్యర్థి కాకర్ల సురేష్, పార్లమెంట్ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని గెలిపించాలని కోరారు. ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు, సూప ర్ సిక్సర్ క్యాలెండర్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో చేన్నకేశ వులు, బోగినేని కాశిరావు, సీతారామపురం సర్పంచ్ భాగ్య కుమారి, పాలిశెట్టి శ్రీని వాసులు, కలివెల జ్యోతి వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.

**ఉదయగిరి రూరల్:** వైసీపీ ప్రభుత్వ పతనానికి రోజులు దగ్గర పడ్డాయని మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి, మాజీ జెడ్పీ చైర్మన్ పొన్నెబోయిన చెంచలబాబుయాదవ్ అన్నారు. దాసరిపల్లిలో కాకర్ల సునీల్, కాకర్ల సురేఖలతో పాటు టీడీపీ నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో మౌలిక వసతులు కల్పించిన దాఖలాలు లేవన్నారు. ముస్లిం మైనార్టీల సంక్షేమం టీడీపీకే సాధ్యమన్నారు. టీడీపీ హయాంలో రంజాన్ తోఫా, దుల్హాన్‌లాంటి ఎన్నో పథకాలు అమలు చేసిందన్నారు. ఒక్క చాన్స్ పేరుతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన వైసీపీకి మరో చాన్స్ ఇస్తే రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగుతుందన్నారు. నెల్లూరు పార్లమెంట్, ఉదయగిరి అసెంబ్లీ అభ్యర్థులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కాకర్ల సురేష్‌లకు సైకిల్ గుర్తుపై ఓట్లేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సయ్యద్ జమ్రుత్‌జాఫర్ మొహిద్దీన్, ఎం.వెంకటరెడ్డి, సీహెచ్ బయ్యన్న, రియాజ్, సయ్యద్ నవాజ్, అక్రం, హరీష్, వెంకటస్వామి పాల్గొన్నారు.

**వింజమూరు:** పార్టీ మండల కన్వీనర్ గొంగటి రఘునాథరెడ్డి ఆధ్వర్యంలో నాయకులు పోస్టు ఆఫీస్ ఇది టీచర్స్‌కాలనీ, చెర్లో తోట ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించారు. ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్, పార్లమెంటు అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి మెజార్టీతో గెలిపించాల కోరారు.



కొండారెడ్డిపల్లిలో కాకర్ల ప్రవీణకు హారతులిస్తున్న మహిళలు



సీతారామపురం బస్టాండ్ సెంటర్‌లో కరపత్రాలను ఇస్తున్న వెంగళశెట్టి వెంకటేశ్వర్లు






పెదపవని రోడ్డులో పూర్తికాని ఆర్వోబీ వంతెన

## ఆర్వోబీ వంతెన... అంతులేని జాప్యం !

- పదేపదే ఎమ్మెల్యే హామీ ఇచ్చినా పూర్తికాని వైనం
- బ్రిడ్జి నిర్మాణం కాకనే రైల్వేగేటు మార్గం మూత
- రాకపోకలకు ప్రజల ఇక్కట్లు
- పట్టించుకోని పాలకులు, అధికారులు

**కావలి, ఏప్రిల్ 28 :** ప్రజలంటే పాలకులకు ఎంత చిన్నచూపో కావలి పెద్దపవని రోడ్డులో 15 ఏళ్లుగా సాగుతున్న ఆర్వోబీ వంతెన చూస్తే అర్థమవుతోంది. ఆ మార్గంలో రాకపోకలకు ప్రజలు పడుతున్న ఇబ్బందులు వర్ణనాతీతం. పాలకులు ఓట్ల కోసం కల్లబొల్లి మాటలు చెబుతున్నారేగానీ ప్రజలు మొర ఆలకించటంలేదు. 15 ఏళ్ల కిందట వంతెన నిర్మాణానికి శిలాఫలకం వేసినా రైల్వేపరిధి వరకు వంతెన నిర్మాణం చేపట్టి వదిలేశారు. రాష్ట్రప్రభుత్వ పరిధిలోని ఆర్అండ్ చేపట్టాల్సి నిర్మాణం అడుగు కూడా ముందుకు పడలేదు.



పెదసవని రోడ్డులో రైల్వేట్రాక్ దాటి రాక పోకలు లేకుండా నిర్మించిన గేట్

### ● పదేపదే ఎమ్మెల్యే చెప్పినా..

ఎమ్మెల్యే ప్రతాప్ కుమార్‌రెడ్డి ఎన్నికల హామీలలో భాగంగా పదేళ్లుగా పదేపదే చెపుతూ వస్తున్నాడే కాని నిర్మాణం మాత్రం ముందుకు కదలలేదు. 15 ఏళ్ల కిందట వంతెన నిర్మాణానికి శిలాఫలకం వేయగా, వైసీపీ ప్రభుత్వం వచ్చాక మళ్లీ ఎమ్మెల్యే ప్రతాప్ శంకుస్థాపన శిలాఫలకం వేశారు. కానీ నిర్మాణపనులు పూర్తికాలేదు.

### ● టెండర్ పిలిచినా..

వంతెన నిర్మాణానికి అవసరమైన స్థల సేకరణ చేపట్టి దాన్ని ఆర్అండ్‌బీకి అప్ప గించారు. దీంతో ఏడెనిమిది నెలల కిందట ఆర్అండ్‌బీ వారు ప్రస్తుత నిర్మాణ విలువల ప్రతిపాద నల మేరకు సుమారు రూ.16 కోట్లతో టెండర్ పిలిచారు. ఆ టెండర్‌ను టీఎస్సార్ నిర్మాన్ సంస్థ దక్కిం చుకుని అగ్రిమెంట్ కూడా చేసుకుంది. అయినా నేటికి నిర్మాణంపై కాంట్రాక్టర్ కానీ లేక వైసీపీ ప్రభుత్వం కానీ పట్టించుకోలేదు. పనులు చేస్తే బిల్లులు రాకపోతే మళ్లీ ప్రభుత్వం మారితే ఇబ్బందులు వస్తాయనే భయంతో కాంట్రాక్టర్ పనులు చేయటం లేదని కొందరు చెబుతున్నారు. కానీ ప్రతిపక్ష నాయకులు మాత్రం ఆ కాంట్రాక్టర్‌ను ఎమ్మెల్యే పర్సంటేజీ అడిగారని అందువల్ల ఆయన పనులు చేయకుండా వదిలేశారని చెబుతున్నారు. ఏది ఏమైనా ఎమ్మెల్యే కారణంగానే వంతెన నిర్మాణం ఆగిపోయిందంటున్నారు.

**రాకపోకలు మూసేశారు..**

వంతెన నిర్మాణంలో భాగంగా రైల్వే వారు తమ పరిధిలో వంతెన నిర్మాణం చేపట్టి అక్కడ ఉన్న గేట్‌ను శాశ్వతంగా తొలగించారు. ఆ మార్గంలో రాకపోకలు లేకుండా చేశారు.అయినా ప్రజలు ట్రాక్ దాటి వెళ్తుతుండటంతో ట్రాక్‌కు రెండు వైపులా ఇనుప కమ్మెలు, సిమ్మెంట్ దిమ్మెలతో కంచె వేసి కేవలం రైల్వే వారు మాత్రమే వారి అవ సరాలకు రాక పోకలు సాగించేలా ట్రాక్‌కు పడమర వైపున గేట్ ఏర్పాటు చేశారు. దీం తో ప్రజలు రాకపోకలు పూర్తిగా స్తంభించాయి. దీంతో పాదాచారులు, ద్విచక్ర వాహ నదారులు కలుగోళ్ల శాంభవి ఆలయం పక్కన ఉన్న వరవ కాలువ తూము ద్వారా రాకపోకలు సాగిస్తున్నారు. ఆమార్గం వర్షాకాలంలో అక్కడ నీరు ఉండి ఇబ్బంది పడటమేకాకు ఆ తూముల వద్ద ఆకతాయిల వలన రక్షణ లేక ఆ మార్గంలో రాకపోకలకు భయపడుతున్నారు.



**ఇబ్బంది పడుతున్నాం...**

15 ఏళ్లుగా వంతెన నిర్మాణం పేరుతో ఆ మార్గంలో రాకపోకలు నిలిపివేశారు. దీంతో ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా పాలకులకు చీమ కుట్టినట్లు లేదు. జనతా పేట,వైకంఠపురం వాసులు పక్కనే ఉన్న కలుగోళ్ల శాంభవి ఆలయానికి వెళ్లలేక పోతున్నారు. వరవ కాలువ తూము ద్వారా రాకపోకలు సాగించాలంటే ఆకతాయిల వల్ల రక్షణ ఉండటం లేదు.

\- కొల్లి హజరత్తయ్య, జనతాపేట

## విద్యుత్‌తీగలు తగలి గడ్డిలోడ్ ట్రాక్టర్ దగ్ధం

**అనంతసాగరం, ఏప్రిల్ 28:** ఆమనిచిరివేళ్ల సమీపంలో ఆదివారం గడ్డిలోడుతో వెళ్తున్న ట్రాక్టర్‌కు విద్యుత్ తీగలు తగలి మంటలు చెలరేగాయి. వెంగంపల్లి నుంచి మర్రిపాడుకు వెళ్తున్న క్రమంలో ఈ ప్రమాదం చోటుచేసుకొంది. విషయం గుర్తించిన డ్రైవర్ మాల్యాద్రి అప్రమత్తమై గడ్డిని అన్‌లోడ్ చేసే ప్రయత్నం చేయగా మంటలతో ఉన్నా గడ్డి అతనిపై పడడంతో గాయా లైయ్యాయి. స్థానికులు అతన్ని 108 వాహనంలో ఆత్మకూరు జిల్లా వైద్యశాలకు తరలించారు.



మంటల్లో కాలుతున్న ట్రాక్టర్

## వడదెబ్బకు గురై ఆటోడ్రైవర్ మృతి

**మనుబోలు, ఏప్రిల్ 28:** వడదెబ్బకు గురై మండలంలోని యాచవరం గ్రామానికి చెందిన ఆటోడ్రైవర్ బండి సురేష్ (46) ఆదివారం మృతిచెందాడు. ప్యాసింజర్ ఆటో నడుపుకుంటూ జీవనం సాగించే సురేష్ బాడుగకు వెళ్ళి వడదెబ్బకు గురై ఇంటికి చేరుకున్నాడు. కొద్దిసేపటికి కుప్పకూలి మృతిచెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.



మృతిచెందిన బండిసురేష్

## గ్రంథాలయాల్లో నేటి నుంచి వేసవి తరగతులు

**నెల్లూరు (సాంస్కృతికం):** నగరంలో రేబాలవారివీధిలోని జిల్లా గ్రంథాలయ సంస్థతోపాటు జిల్లాలోని అన్ని గ్రంథాలయాల్లో సోమవారం నుంచి జూన్ 7వతేదీ వరకు వేసవి విజ్ఞాన తరగతులు జరుగుతాయని జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కుమార్ రాజా ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ తరగతుల్లో పుస్తక పఠనం, కథ చెప్పించడం, పేపర్ ఆర్ట్, డ్రామా, స్పోకెన్ ఇంగ్లీషు, కవితలు, సులువుగా గణితం, సంగీతం, డ్యాన్సు, భగవద్గీత శ్లోకాలు, చదరంగం, క్యారమ్స్, యోగా నేర్పుతామని తెలిపారు. ఈ శిక్షణకు విద్యార్థులు హాజరయ్యేలా తల్లిదండ్రులు చొరవ చూపాలని కోరారు.

### చికెన్ ధరలు

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్

| | కిలో |
|---|---|
| బాయిలర్ లైవ్ | 143 |
| లేయర్ లైవ్ | 93 |
| స్కిన్ చికెన్ | 254 |
| స్కిన్‌లెస్ | 284 |
| లేయర్ | 158 |

### బంగారం, వెండి ధరలు

బంగారం (22 క్యారెట్లు)

| | |
|---|---|
| ఒక గ్రాము ధర | రూ. 6878 |
| వెండి కిలో ధర | రూ. 83,500 |
| వెండి ఒక గ్రాము | రూ. 85.50 |

# కావలిలో టీడీపీ జెండా ఎగురవేయాలి

● మాలేపాటికి చంద్రబాబు సూచన


చంద్రబాబును కలిసిన మాలేపాటి

కావలి, ఏప్రిల్ 28: టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడిని ఆదివారం బుచ్చిరెడ్డిపాలెంలో ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కావలి నియోజకవర్గ మాజీ ఇన్‌చార్జి మాలేపాటి సుబ్బానాయుడు కలిశారు. ఈ సందర్భంగా కావలి నియోజకవర్గంలో పార్టీ స్థితిగతులపై అడిగి తెలుసుకున్న చంద్రబాబు అన్ని పరిస్థితులు అనుకూలంగా ఉన్నందున ఈ ఎన్నికల్లో కావలిలో టీడీపీ జెండా ఎగురవేయాలని చెప్పినట్లు మాలేపాటి పేర్కొన్నారు.

### టీడీపీ గెలుపే ధ్యేయం

దగదర్తి(బిట్రగుంట) : తెలుగుదేశం పార్టీ గెలుపే ధ్యేయంగా ప్రతి ఒక్కరు సమష్టిగా పనిచేయాలని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాలేపాటి సుబ్బానాయుడు స్థానికులను కోరారు. దగదర్తి మండలం సున్నపుబట్టి, పెద్దపుత్తేడు, ఉలవపాళ్ల గ్రామాల్లో ఆదివారం ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రజల కోసం చంద్రబాబునాయుడు రూపొందించిన సూపర్ సిక్స్ మేనిఫెస్టోలోని పథకాలను వివరించారు. రానున్న ఎన్నికల్లో వైసీపీ రాక్షస పాలనకు తగిన బుద్ధి చెప్పాలని కోరారు.

## చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని పూజలు

కావలిటౌన్, ఏప్రిల్ 28: టీడీపీ అధికారంలోకి వచ్చి చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావాలని జిల్లా రైతు సంఘం నాయకులు రామిరెడ్డి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక అక్కమ్మబావి సెంటర్ వద్దనుంచి పాతూరు రైతులు, వందలాది మహిళలు మేళతాళాలతో ఊరేగింపుగా బయలు దేరి పాతూరులోని పోలేరమ్మ అరుగు వద్ద పూజలు నిర్వహించారు. అక్కడినుంచి గ్రామదేవత కలుగోళశాంభవి అమ్మవారి ఆలయం చేరుకుని కుంకుమ పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతు నాయకులు పులిగుంట రామిరెడ్డి, వాకా శ్రీనివాసులు రెడ్డి, కొమరా తిరుపతి గౌడ్, పరుసు శ్రీహరి, ఆర్ తిరుపతి, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## బొడ్డు రాళ్ల పునఃప్రతిష్ఠ


పూజలు చేస్తున్న యాగ్నికులు

బిట్రగుంట, ఏప్రిల్ 28: బోగోలు మండలం యాదవపాలెంలో అష్ట దిక్కుల దేవతల, బొడ్డు రాళ్ల పునఃప్రతిష్ఠ కార్యక్రమ ప్రత్యేక పూజలు ఆదివారంతో పూర్తయ్యాయి. యాదవపాలెంలో కొన్ని సంవత్సరాల క్రితం పెద్దలు ఏర్పాటు చేసిన పురాతన దేవతల, బొడ్డురాళ్లను జీర్ణోద్ధరణ, పునఃప్రతిష్ఠ కార్యక్రమాలు మూడు రోజుల పాటు జరిగాయి. ఈ సందర్భంగా ప్రతిష్ఠాచార్యులు బ్రహ్మశ్రీ అయలార్జుల శివకుమార్ శాస్త్రి మాట్లాడుతు ప్రతిష్ఠించిన దేవతామూర్తుల విగ్రహాలు, కలిశాలను పవిత్రంగా చూసుకోవాలన్నారు. యాదవపాలెం గంగమ్మ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మధ్యాహ్నం అన్నసంతర్పన కార్యక్రమం జరిగింది.

# కావలి కందుకూరు

● దుస్థితిలో వైకుంఠపురం ముంపు ప్రాంతాల్లో రోడ్లు
● నెల రోజుల్లో చేపడుతామన్న పనులకు 17 నెలలైనా దిక్కులేదు..!
● ప్రశ్నించే వారికి తాయిలాలు
● ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తీరుపై ప్రజలు ఆగ్రహం


వరద నీటితో జలమయమైన వైకుంఠపురం రోడ్లు (ఫైల్)

# ఎమ్మెల్యే హామీ నీటిపాలు!




కావలి రూరల్, ఏప్రిల్ 28: ఎమ్మెల్యే సారూ.. మీ మాటలన్నీ నీటి పాలయ్యాయి. వరద నీటిలో మునిగిన వైకుంఠపురం ముంపు ప్రాంతాల్లో పర్యటించి నెల రోజుల్లో రోడ్లు, డ్రైనేజీ కాలువులు నిర్మిస్తామన్న మీ హామీకి 17 నెలలైనా దిక్కు లేదు.. మా చెవిలో ఇలా పువ్వు పెడతారనుకోలేదు సారూ..

కావలి పట్టణ 38వ వార్డు వైకుంఠపురంలో పేదలు నివశిస్తున్నారు. 2022 నవంబరులో కురిసిన కుండ పోత వర్షాలకు నీరు బయటకు వెళ్లే మార్గం లేక అన్నపుగుంట రోడ్డులో ఉన్న నిరుపేదల నివాసాల్లోకి చేరింది. ఆ ప్రాంత వాసులు మంచాలపై బీరువాలు, బియ్యపు బస్తాలు పెట్టుకుని నాలుగు రోజుల పాటు వర్షపు నీటిలోనే బిక్కుబిక్కుమంటూ గడిపారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే నవంబరు 14వ తేదీన ఆ ప్రాంతంలో అప్పటి మున్సిపల్ కమిషనర్ శివారెడ్డితో కలసి సందర్శించారు. నడుము లోతు నీటిలో దిగి స్థానికులు, అధికారులతో చర్చించారు. ఈ సమస్యను నెల రోజుల్లో పరిష్కరిస్తానని హామీ ఇచ్చి బాధితులకు భోజనం పొట్లాలు తెచ్చి చేతులు దులిపేసుకున్నారు. అయితే 30 రోజుల్లో మా ప్రాంతానికి రోడ్లు, డ్రైనేజీ కాలువలు వస్తాయని ఎంతో ఆశగా ఎదురుచూసిన ఆ ప్రాంత ప్రజలకు నేటికి 17 నెలలైనా కార్యరూపం దాల్చకపోవడంతో ఎమ్మెల్యే మాటలు నీటి మీద రాతలుగా మిగిలాయని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

● హామీలపై ప్రశ్నించిన వారికి తాయిలాలు

ఇటీవల గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఈ ప్రాంతానికి వచ్చిన ఎమ్మెల్యేను నెల రోజుల్లో వేయిస్తానన్న సీసీ రోడ్డు, మురుగునీటి కాలువల నిర్మాణాలపై స్థానికులు కొందరు ప్రశ్నించారు. రెండు దఫాలుగా ఎమ్మెల్యేగా గెలిపించినా రోడ్లు వెయ్యకపోగా ఎన్నికలు దగ్గర పడటంతో మళ్లీ వస్తున్నారని ప్రశ్నించారు. అలాంటి వారిని ఎమ్మెల్యే ఇంటికి పిలిపించి చీర, సారెలతో పాటు విందు భోజనాలతో నగదు తాయిలాలు అందించినట్లు సమాచారం. ఇచ్చిన మాట ప్రకారం రోడ్డు నిర్మాణం చేపట్టక పోగా సీసీ రోడ్డు పైకి మురుగునీరు చేరే ప్రాంతంలో మట్టి పోయించారని స్థానికులు చర్చించుకుంటున్నారు.

## ఎమ్మెల్యే రామిరెడ్డికి మరో అవకాశం ఇస్తే

# సముద్రాన్నే మింగేస్తాడు!

● టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర ● కొండబిట్రగుంట మాజీ చైర్మన్ శ్రీరాం మాల్యాద్రి టీడీపీలో చేరిక


వేమిరెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న శ్రీరాం మాల్యాద్రి

కావలి, ఏప్రిల్ 28: రెండు దఫాలు ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని అడ్డం పెట్టుకుని అవినీతి, అరాచాక పాలన సాగించిన కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డికి మరో అవకాశం ఇస్తే సముద్రాన్నే మింగేస్తాడని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర ఆరోపించారు. ఆదివారం రాత్రి కావలిలోని వ్యాపార వర్గాలు, ఆర్యవైశ్యుల పరిచయ కార్యక్రమం స్థానిక బృందావనం కాలనీ కల్యాణ మండపంలో జరిగింది. ఈ కార్యక్రమంలో బృందావనం హౌసింగ్ కాలనీ వ్యవస్థాపక అధ్యక్షుడు, కొండబిట్రగుంట ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయ తాజా మాజీ చైర్మన్ శ్రీరాం మాల్యాద్రి టీడీపీలో చేరారు. ఈ సందర్భంగా బీద మాట్లాడుతూ కావలి నియోజకవర్గం ఏర్పడిన నాటి నుంచి ఎంతోమంది ఎమ్మెల్యేలను చూశామని, కానీ ప్రతాప్ కుమార్‌రెడ్డి అంత అవినీతి, దోపిడీ, అరాచక ఎమ్మెల్యేను ఇప్పటికి చూడలేదన్నారు. ఒక్కసారి అవకాశమని చెప్పి ఇసుక, గ్రావెల్ దోపిడీతో పాటు సుమారు 42 వేల అంకణాల ప్రభుత్వ భూములను కబ్జాచేసి మాయం చేశారన్నారు. మరోసారి అవకాశ ఇస్తే సముద్రాన్ని కూడా వెనుకకు నెట్టి దానిని కూడా మింగేస్తాడని చెప్పారు. కావలిని కనకపట్నం అని చెప్పి వరదపట్నంగా మార్చారన్నారు. వర్షాలు వస్తే ఇక కావలి మునకేనన్నారు. కావలిలో జరిగిన అక్రమాలను వెలికి తీసి కావలిని కాపాడాల్సిన బాధ్యత కావ్య క్రిష్ణారెడ్డిపై ఉందన్నారు. టీడీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, దగుమాటివెంకట(కావ్య) క్రిష్ణారెడ్డిలు మాట్లాడుతూ టీడీపీ అభ్యర్థులైన మేము ఎలాంటి అవినీతి మరకలు లేని క్లీన్ చిట్‌లమని, వైసీపీ అభ్యర్థులైన విజయసాయిరెడ్డి, రామిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిలవి 420 చార్జిషీట్లని పేర్కొన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేయగల చంద్రబాబు నాయుడిని ముఖ్యమంత్రిని చేస్తే మనకు మంచి రోజులు వస్తాయన్నారు. టీడీపీ అధికారంలోకి రాగానే అన్ని వనరులు ఉన్న కావలిని అభివృద్ధి చేస్తామని చెప్పారు. ఈ ఐదేళ్ల వైసీపీ పాలనలో భయం, భక్తి ఏమీ లేకుండా పోయిందన్నారు. ఆర్యవైశ్యులు, భయం భక్తి రెండూ ఉన్న వారని అలాంటి వారంటే తమకు ఎంతో గౌరవం అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాలరెడ్డి, ఎమ్మెల్సీ రాంభూపాల్‌రెడ్డి, పోతుగంటి అలేఖ్య, గుత్తికొండ క్రిషోర్, కేతిరెడ్డి శశిధర్‌రెడ్డి, నాయుడు రాంప్రసాద్, వేణుగోపాల్, బీజేపీ నేతలు కందుకూరి వెంకటసత్యనారాయణ, జీ. భరత్‌కుమార్, జనసేన నేతలు సాయి కిరన్, సిద్దూ తదితరులు పాల్గొన్నారు.

### టీడీపీలోకి భారీగా వలసలు

అధికారపార్టీపై వ్యతిరేకత, కావలి ఎమ్మెల్యే అరాచకాలకు విసిగి వేసారిన పలువురు వైసీపీని వీడి టీడీపీలో చేరుతున్నారు. అలాగే స్వతంత్ర అభ్యర్థి పసుపులేటి సుధాకర్ వెంట ఉన్న మరికొందరు కూడా ఆయనను వీడి టీడీపీలో చేరుతున్నారు. కావలి పట్టణం ముసునూరు టీడీపీ కార్యాలయానికి వచ్చి పార్టీలో స్వచ్ఛందంగా చేరుతున్న వారందరికీ కూటమి అభ్యర్థి దగుమాటి వెంకట(కావ్య) క్రిష్ణారెడ్డి పార్టీ కండువాలను కప్పి సాదరంగా ఆహ్వానిస్తున్నారు.

### చినరాముడిపాలెం నుంచి 10 కుటుంబాల చేరిక

కావలి రూరల్ మండలం తుమ్మలపెంట పంచాయతీ చినరాముడిపాలెంకు చెందిన కోడూరు యానాది, కప్పంగారి వెంకటేశ్వర్లు, కాటంగారి మణికంఠ తదితర 10 కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీలో చేరారు. అలాగే కోడూరు కుమార్, నామాల వెంకటేశ్వర్లు, రవిలు తిరిగి సొంత గూటికి చేరుకున్నారు. తుమ్మలపెంట రోడ్డు వేయలేని దుస్థితిలో ఉన్న వైసీపీనేతలపై నమ్మకం లేక పార్టీని వీడినట్లు తెలిపారు.

### రుద్రకోట నుంచి...

కావలి రూరల్ మండలం రుద్రకోట నుంచి 70 కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీలో చేరారు. పసుపులేటి బాల కోటేశ్వరరావు, దేవెళ్ల శ్రీకాంత్ ఆధ్వర్యంలో రాయిని పాపారావు, రాయిని శ్రీను, రాయిని గోపి తదితర 40 కుటుంబాలు పసుపులేటి సుధాకర్ గూటిని వీడి టీడీపీలో చేరారు. అలాగే ఉప్పు ప్రసాద్, ఉప్పు శివకోటయ్య, ఉప్పు మాల్యాద్రిల ఆధ్వర్యంలో 5 కుటుంబాలు పసుపులేటిని వీడి టీడీపీలో చేరారు. నూతనంగా ఓటు వచ్చిన ఆల్వేకింగ్‌కు సంబంధించిన యువత ఆధ్వర్యంలో 15 కుటుంబాలు, గండికోట బాబూరావు, తమ్మిశెట్టి ఆంజనేయులు కుటుంబాలు టీడీపీలో చేరారు.

### 16వ వార్డు నుంచి...

కావలి పట్టణం 16వ వార్డు బాలక్రిష్ణారెడ్డినగర్‌కు చెందిన 30 కుటుంబాలు వైసీపీని వీడి నేలపాటి మాల్యాద్రి, కమ్మిశెట్టి రమణయ్య, కోసూరి సురేష్ ఆధ్వర్యంలో టీడీపీలో చేరారు. బాలక్రిష్ణారెడ్డి నగర్‌లో మౌలిక వసతులు కల్పించటంలో వైసీపీ ప్రభుత్వం విఫలమైనందున ఆ పార్టీని వీడినట్లు తెలిపారు. అలాగే 37వ వార్డుకు చెందిన సాదిక్ ఆధ్వర్యంలో ఆ వార్డు వైసీపీ ముఖ్యనేత షేక్ సత్తార్ వైసీపీని వీడి టీడీపీలో చేరారు.

### విష్ణు అనుచరుడు...

మాజీ ఎమ్మెల్యే కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి వైసీపీలో చేరడాన్ని జీర్ణించుకోలేక ఆయన ముఖ్య అనుచరుడు గొట్టిపాటి మధుసూదనరావు అలియాస్ రంగయ్య టీడీపీలో చేరారు. కావలి పార్టీ ఆఫీస్‌లో ఆదివారం చేరిన వారందరికీ క్రిష్ణారెడ్డి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు.


టీడీపీలో చేరిన రుద్రకోట వాసులు


టీడీపీలో చేరిన చినరాముడిపాలెం వాసులతో క్రిష్ణారెడ్డి

# ఆదరించండి.. అండగా ఉంటా : ఇంటూరి


గుడ్లూరు : తెట్టులో ప్రచారం నిర్వహిస్తున్న నాగేశ్వరరావు


కందుకూరు : టీడీపీలో చేరుతున్న వైసీపీ కార్యకర్తలతో ఇంటూరి

గుడ్లూరు, ఏప్రిల్ 28 : రానున్న ఎన్నికల్లో కందుకూరు టీడీపీ కూటమి అభ్యర్థిగా బరిలో దిగిన తనను ప్రజలు పెద్దమనసుతో ఆదరించాలని, ఇచ్చిన మాటను తప్పకుండా నెరవేర్చి నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో అండగా ఉంటానని కందుకూరు తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. మండలంలోని తెట్టు, మోచర్ల గ్రామాల్లో ఆదివారం సాయంత్రం ఆయన పర్యటించి ప్రచారం నిర్వహించారు. మొదట తెట్టు సయ్యద్ సుల్తాన్ బీబీ దర్గా దగ్గర టెంకాయ కోటి అమ్మవారిని వేడుకున్ని ముస్లింలతో కలసి దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. తెట్టులో ఆయనను గుర్రంపై ఊరేగించి గ్రామస్థులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ప్రతి ఇంటికి వెళ్లి తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రవేశ పెట్టి అమలుపరిచే సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసీపీ పాలనతో రాష్ట్రం అంధకారంగా మరిందని, జగన్ కనుసన్నల్లో నడిచే బడా నాయకులు అక్రమంగా దోచుకొని దాచుకోవడానికి తప్ప ప్రజలకు చేసింది ఏమిలేదన్నారు. గత ఎన్నికలకు ముందు అబద్ధపు వాగ్దానాలు ఇచ్చి ప్రజలను మోసం చేసిందే కాక ఈ సారికూడా మోసపూరిత మాటలతో ప్రజలను మభ్యపెట్టేందుకు ప్రయత్నిస్తున్నాడన్నారు. రాష్ట్రంలో నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కాకపోతే రౌడీరాజ్యం మల్లా రాజ్యమేలుతుందన్నారు. ప్రజలు ఆలోచన చేసి కూటమి అభ్యర్థులను గెలిపించుకుంటేనే రాష్ట్రానికి భవిష్యత్ ఉంటుందన్నారు. రాబోయే తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి ప్రభుత్వంలో కందుకూరు నియోజకవర్గంలో పెద్దఎత్తున పరిశ్రమలు ఏర్పాటు చేయడమే లక్ష్యమని, వాటివల్ల యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెండుగా లభిస్తాయని పేర్కొన్నారు. గత టీడీపీ ప్రభుత్వం తీసుకుని వచ్చిన ఏషియన్ పల్ప్ అండ్ పేపర్ పరిశ్రమను ఈ ప్రభుత్వం తరిమివేయకుండా ఉంటే వేలాదిమందికి ఉపాధి అవకాశాలు రావటమే గాక ఈ ప్రాంతంలోని రైతులకు ఎంతో మేలుజరిగేదన్నారు. ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి తన సేవాకార్యక్రమాలతో ఎంతో మంచిపేరు తెచ్చుకున్నారని, భవిష్యత్తులో ఆయన సేవలు మనకు కూడా అందుతాయన్నారు. ఎంపీగా వేమిరెడ్డిని, ఎమ్మెల్యేగా తనను గెలిపించాలని విజ్ఞప్తిచేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం మండల అధ్యక్షుడు జనిగర్ల నాగరాజు, చెరుకూరి సూర్యనారాయణ, కావలి ఏసుదాస్, ఎస్‌కే రంతుల్లా, ఎస్‌కే బాబు, యర్రంశెట్టి వెంకటేశ్వర్లు, దారా వెంకట్రావు, కాలేషా, నేలకూరి కొండయ్య, మర్రిబోయిన వెంకటేశ్వర్లు, గొత్తల మురళి, కుందుర్తి పోతురాజు, మద్దసాని వెంకటేశ్వర్లు, ఎస్. కే పెదబాబు తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెట్టు గ్రామానికి చెందిన షేక్ బుడేసాహెబ్, కత్తుల నరసింహం తదితరులు నాగేశ్వరరావు సమక్షంలో టీడీపీలో చేరారు.

### వైసీపీ నుంచి టీడీపీలోకి వలసలు

కందుకూరు : కందుకూరు నియోజకవర్గంలో వైసీపీ నుంచి టీడీపీలోకి వలసలు కొనసాగుతున్నాయి. వైసీపీ ప్రభుత్వంపై అసంతృప్తితో ప్రతిరోజు గ్రామాల నుంచి స్వచ్ఛందంగా తరలివచ్చి టీడీపీ కూటమి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావుకు మద్దతు ప్రకటిస్తూ ఆయన సమక్షంలో టీడీపీలో చేరుతున్నారు. ఆదివారం వివిధ గ్రామాల నుంచి పెద్దసంఖ్యలో వైసీపీ కార్యకర్తలు టీడీపీ కార్యాలయానికి వచ్చి పార్టీలో చేరారు. మండలంలోని పందలపాడుకు చెందిన వైసీపీ సీనియర్ నేత కంజుల వెంకటరామిరెడ్డితో పాటు ఆయన ఆధ్వర్యంలో పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు టీడీపీలో చేరారు.

● ఉలవపాడు మండలం పెద్దపల్లిపాలెం నుంచి వెయ్యాల అశోక్, గ్రామకాపు వెయ్యాల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో అప్పాడి వెంకటేశ్వర్లు, పొన్నాడి వెంకటేశ్వర్లు, పొన్నాడి బ్రహ్మయ్య, నాగేశ్వరరావు, చింతా చిన్నవెంకటేశ్వర్లు, అయిల శేషయ్య, వెంకటేశ్వర్లు తదితర కుటుంబాల వారు వైసీపీని వీడి టీడీపీలో చేరారు. ఉలవపాడు మండలంలోని చాకిచర్ల పంచాయతీ నుంచి సుదర్శి సాంబయ్య ఆధ్వర్యంలో ఎస్సీ కాలనీవాసులు అధికసంఖ్యలో టీడీపీలో చేరారు. లింగసముద్రం మండలం రాళ్లపాడు గ్రామానికి చెందిన పది ఎస్సీ కుటుంబాల వారు నాగేశ్వరరావు సమక్షంలో టీడీపీలో చేరారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు గొల్లపల్లి వెంకటేశ్వర్లు, తాళ్లూరి మునలయ్య, మిరియం మల్లిఖార్జున, ఎండోటి శ్రీను, సుదర్శి శ్రీను, నార్నె రోశయ్య, కూనం సుబ్బారెడ్డి, గుళ్లా శ్రీనివాసులు, ఎస్వీ సుబ్బారావు, గోచిపాతల మోషే, బుస్సారెడ్డి కృష్ణారెడ్డి, రావెళ్ల వెంకటేశ్వర్లు, రావుల రవి, భైరపనేని రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

● కందుకూరు మండలం విక్కిరాలపేటకు చెందిన పలు కుటుంబాల వారు నాగేశ్వరరావు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. గ్రామ నాయకుడు గంగవరపు రవి ఆధ్వర్యంలో పంచాయతీ ఉపసర్పంచు ఎండ్లూరి మధు, ఎండ్లూరి సురేంద్ర, ఎండ్లూరి బాలకృష్ణలతో పాటు 15 కుటుంబాల వారు టీడీపీలో చేరారు. కార్యక్రమంలో గ్రామపార్టీ అధ్యక్షుడు మన్నం శ్రీనివాసులు, గంగవరపు బ్రహ్మయ్య, మన్నం శ్రీను, కొత్తపల్లి సుధాకర్, గంగవరపు నారాయణ, మన్నం శైలజ తదితరులు పాల్గొన్నారు.

### ఇంటూరి సౌజన్య ప్రచారం

కందుకూరు నియోజకవర్గ టీడీపీ కూటమి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావుకు మద్దతుగా ఆయన సతీమణి ఇంటూరి సౌజన్య ఆదివారం పట్టణంలోని 15వ వార్డు ఖాజీపాలెంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రానున్న టీడీపీ ప్రభుత్వంలో ముస్లింల అభ్యున్నతికి పాటుపడతామని వారికి ఉపాధి అవకాశాలు మెరుగుపరిచేందుకు కృషి చేస్తామని హామీఇచ్చారు. ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకరరెడ్డిని, ఎమ్మెల్యేగా ఇంటూరి నాగేశ్వరరావును గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.


గుడ్లూరు : ఇంటూరికి హారతులు పడుతున్న మహిళ

## బోగోలులో టీడీపీ నేతల ప్రచారం

బిట్రగుంట, ఏప్రిల్ 28: బోగోలు మండలంలో ఆదివారం టీడీపీ నేతలు ప్రచారం నిర్వహించారు. మండల కన్వీనర్ నాగేశ్వరావు ఆధ్వర్యంలో కప్పరాళ్లతిప్ప, బౌడన్‌పేట గ్రామాల్లో జరిగిన ఇంటింటి ప్రచారంలో కావలి అభ్యర్థి దగుమాటి క్రిష్ణారెడ్డి సోదరుడు వేణుగోపాల్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానికులు ఎస్.దావీదు, టీ.హరిబాబు, ఎహెజికేల్, మనోహర్‌ల ఆధ్వర్యంలో బొచ్చు రాముతో పాటు అతని అనుచరులు 150 మందికి పైగా టీడీపీలో చేరారు. వారికి వేణుగోపాల్‌రెడ్డి పార్టీ కండువ కప్పి ఆహ్వానించారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. టీడీపీ, బీజేపీ, జనసేనల కూటమి నెల్లూరు ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కావలి అభ్యర్థి దగుమాటి క్రిష్ణారెడ్డిలను గెలిపించి చంద్రబాబును సీఎంగా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు వెంకటేశ్వర్లురెడ్డి, సుధీర్‌బాబు, తిరుమలేష్, మాధవరావు, వరప్రసాద్, రంగారావు, క్రాంతి తదితరులు ఉన్నారు.

## ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించొద్దు

బిట్రగుంట, ఏప్రిల్ 28: ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా సకాలంలో వైద్యులను సంప్రదించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని వాకర్స్ మాజీ అధ్యక్షుడు శశికుమార్ అన్నారు. బిట్రగుంట రైల్వే ఫుట్‌బాల్ క్రీడా మైదానంలో వాకర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సమావేశం అధ్యక్షుడు ఎం.స్వర్జన్ రాజు ఆధ్వర్యంలో ఆదివారం జరిగింది. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన వాకర్స్ సభ్యుడు చీకుర్తి మధు మృతికి సంతాపం తెలియ చేస్తు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షుడు కుందుర్తి శ్రీనివాసులు, మాజీ అధ్యక్షుడ ఏకే.సుందర్‌రాజ్, సత్యనారాయణచార్యులు, జిలానీ బాషా, జనార్దన్, శ్యాంసుధాకర్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబుతో టీడీపీ అభ్యర్థుల భేటీ

బుచ్చిరెడ్డిపాళెం, ఏప్రిల్ 28 : తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడుతో ఆ పార్టీ అభ్యర్థులు, ముఖ్య నాయకులు బుచ్చిలోని కేవీఆర్ కల్యాణమండపంలో భేటీ అయ్యారు. శనివారం రాత్రి బుచ్చిలో సభ అనంతరం చంద్రబాబు ఇక్కడ బస చేశారు. ఆదివారం ఉదయం టీడీపీ అభ్యర్థులు వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి, ప్రశాంతిరెడ్డి, సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, ఆనం రామనారాయణరెడ్డి, ఇంటూరి నాగేశ్వరరావు, కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, కాకర్ల సురేష్, కావ్య కృష్ణారెడ్డి, టీడీపీ నేతలు బీద రవిచంద్ర, దేవినేని ఉమామహేశ్వరరావు, వంటేరు వేణుగోపాల్‌రెడ్డి, పోలంరెడ్డి దినేష్‌రెడ్డిలతోపాటు బీజేపీ, జనసేన నాయకులు తదితరులు కలిశారు. పలు సమస్యలపై చంద్రబాబుకు వినతిపత్రాలు అందజేశారు. కనిగిరి రిజర్వాయర్ కరకట్టల్లో రూ.200 కోట్ల విలువైన గ్రావెల్‌ను వైసీపీ నాయకులు కొల్లగొట్టారని బీజేపీ నాయకులు చంద్రబాబుకు తెలిపారు.

## ఉద్యోగ అవకాశాలు బాబుతోనే సాధ్యం

అల్లూరు, ఏప్రిల్ 28 : ఉపాధి లేక గతి తప్పుతున్న యువతకు ఉద్యోగ అవకాశాలు రావాలంటే రాష్ట్రానికి చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావాలని టీడీపీ నెల్లూరు పార్లమెంటు ఉపాధ్యక్షుడు బీద గిరిధర్ అన్నారు. ఆదివారం మండలంలోని సింగపేటలో బండి అమర్‌రెడ్డి ఆధ్వర్యంలో కావలి అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి అల్లుడు బినీత్‌రెడ్డి, ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మేనల్లుడు చందన్‌రెడ్డి, జనసేన రాష్ట్ర జనరల్ సెక్రటరీ నాయకుడు సుందరరామిరెడ్డిలతో కలసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నార్తుమోపూరులో నెల్లూరు నిరంజన్‌రెడ్డి, రేబాల శంకర్‌రెడ్డిల ఆధ్వర్యంలో ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి సహోదరుడు వేమిరెడ్డి కోటారెడ్డి ఇంటింటా తిరిగి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు మేనిఫెస్టో సూపర్ సిక్స్ పథకాలను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఏలూరు సుధాకర్‌రెడ్డి, దేవళ్ల హరిప్రసాద్‌రెడ్డి, చేజర్ల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## యువతకు 20 లక్షల ఉద్యోగాలు లక్ష్యం

లింగసముద్రం, ఏప్రిల్ 28 : రాష్ట్రంలోని యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలన్న లక్ష్యంతో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు ముందుకు సాగుతున్నారని టీడీపీ నేత గొర్రెపాటి సాంబయ్య, కందుకూరు నియోజకవర్గ ముస్లిం మైనారిటీ అధ్యక్షుడు సయ్యద్ నాయబ్‌రసూల్ చెప్పారు. ఆదివారం రాత్రి మండలంలోని పెదపవనిలో టీడీపీ నేతలు, కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించి, సూపర్ సిక్స్ పథకాల గురించి వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ ఎన్నికల్లో నెల్లూరు టీడీపీ ఉమ్మడి ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కందుకూరు అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావులను భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు రామిశెట్టి మాలకొండయ్య, షేక్ రఫీ, దనుంమధు, షేక్ కరీముల్లా, పఠాన్ హిదయతుల్లా, పందల వినయ్, ఎస్ కొండలరావు, ఎస్ రాఘవేంద్ర, రాజారత్నం, జనసేన నాయకులు ఎస్ మనోహర్, దినేష్ ఎన్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

### వాకమళ్లవారిపాలెం వాసులు టీడీపీలో చేరిక

లింగసముద్రం పంచాయతీ వాకమళ్లవారిపాలెంలోని వైసీపీకి చెందిన 30 కుటుంబాల వారు నేతలు ఉప్పతి బాబురెడ్డి, మునగల నారపరెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం నెల్లూరులోని పార్లమెంటు టీడీపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి సమక్షంలో టీడీపీలో చేరారు. పార్టీలో చేరిన బాబురెడ్డి, నారపరెడ్డి, మన్నెం బసిరెడ్డి, అంబవరపు గోపాలరెడ్డి, మన్నెం ఆదినారాయణరెడ్డి, కొరివి ఆదినారాయణరెడ్డి, అంబవరపు లక్ష్మీనారాయణ, సిద్ధమూర్తి సుధాకర్, రామచంద్రయ్య, మన్నెం మాల్యాద్రి, మాలకొండయ్య, కొరివి శ్రీనివాసులురెడ్డి, వెంకట్రాములు, పోకల కొండయ్య, అశోక్‌కుమార్, మన్నెం వెంకటేశ్వర్లు, పుల్లయ్య, పంగా వెంకటనర్సయ్య, భైరెడ్డి బ్రహ్మరెడ్డి, అంబవరపు మాలకొండయ్యకు వేమిరెడ్డి టీడీపీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. వీరి చేరికతో వాకమళ్లవారిపాలెంలో వైసీపీకి భారీ షాక్ తగిలినట్టైంది. రాబోయే ఎన్నికల్లో టీడీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఇంటూరి నాగేశ్వరరావుల గెలుపు కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తామని వారు తెలిపారు.


వేమిరెడ్డి సమక్షంలో టీడీపీలో చేరిన వాకమళ్లవారిపాలెం వాసులు

## కాంగ్రెస్ నేతల ప్రచారం

లింగసముద్రం, ఏప్రిల్ 28 : నెల్లూరు పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి కొప్పుల రాజు, కందుకూరు ఎమ్మెల్యే అభ్యర్థి సయ్యద్ గౌస్ మొహిద్దీన్‌లను గెలిపించాలని కోరుతూ ఆదివారం లింగసముద్రంలో కాంగ్రెస్, సీపీఎంల ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మనం అంజయ్య, మస్తాన్, హిమాంవలి, హమీద్, సాధు చెన్న కేశవులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుదాఘాతంతో రెండు గేదెల మృతి



కొండాపురం, ఏప్రిల్ 28: విద్యుదాఘాతంతో రెండు గేదెలు మృతి చెందిన ఘటన ఆదివారం మండలంలోని తూర్పుబ్రాహ్మణపల్లిలో జరిగింది. వివరాల మేరకు.. చింతలదీవి పంచాయతీ తూర్పుబ్రాహ్మణపల్లిలో బొచ్చు బ్రహ్మయ్యకు చెందిన ఒక గేదె కడియంపాటి సుగుణమ్మకు చెందిన ఒక గేదె మేతకు పొలాలకు వెళ్లి నీరు తాగేందుకు స్థానిక ఉప్పుటేరు వద్దకు వెళ్లాయి. అక్కడ 11 కేవీ విద్యుత్‌లైను కిందకువాలి ఉండటంతో గేదెలకు తగిలి అక్కడికక్కడే మృతి చెందాయి. గమనించి మిగిలిన గేదెలను పక్కకు తోలడంతో పెద్దప్రమాదం తప్పిందని బాధితులు తెలిపారు. ఈప్రమాదంలో మృతిచెందిన గేదెలు దాదాపు రూ 1.5 లక్ష వరకు విలువ చేస్తాయని, విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం వలన ప్రమాదం జరిగిందని, ప్రభుత్వం తమను ఆదుకోవాలని బాధితులు కోరుతున్నారు.

# ఒమే.. లచ్చిమీ జగనాలు సేతులెత్తేశాడు !

● పింఛన్ పెంచేది నాలుగేళ్లకంట ● అదీ రెండొందల యాభైయేనంట...

ఒమే లచ్చిమీ జగనాలు చేతులెత్తేశాడు.. ఏందిమే ఎంకమ్మా నువ్వు అనేది... నాకు అర్థమే కాలేదుమే... నువ్వు టీవీ సూడ్లే... సూడలేదుమే... ఏంది సెప్పరాదా... ఇప్పుడు ఓట్లెచ్చన్లు జరగుతుల్లే.. అందుకు నేను మళ్లా సీఎం అయితే ఏమేమి సేస్తాడో సెప్పాడే... ఏమి సెప్పిండు ఎంకమ్మ... అదేనే మనకి ఇప్పుడు నెలనెలా ఇచ్చే మూడేల పింఛను ఇంకో మూడేళ్లు మూడేలేనంట... మూడేళ్ల తర్వాత నాలుగో పేడు అంటే 2028లో రెండొందలయాభై పెంచతాడంట... ఆ మరుసటి ఏడాది ఇంకొక రెండందల యాభై పెంచి మూడేలైదొందలు సేస్తాడం టమే... ఇదేంది మే ఎంకమ్మా కొంపముం చాడే జగనాలు... సెందరబాబు సీఎం అవగానే నాలుగేలు సేస్తా నన్నే... అదీ ఈ నెలతోటి లెక్కింటగదమే... అదే అచ్చప్పా నేను సేప్పేది... జగ నాలు సేతులెత్తాడని గదా నేను అనింది... ఊరికినే అన్నానంటమే... నీ పాసుగాల ఇదేందిమే ఇది సెందరబాబు నాలు గేలంటే జగనాలు ఐదేలం టాడనుకుంటే... మూడేలే అంటే ఎట్టమే... ఎంకమ్మ ఎక్కడ సెప్పాడుమే... అమరావతిలో అంట ఆయన ఇంట్లో ఈ రోజు మళ్లా సీఎం ఐతే ఇది సేస్తా... అది సేస్తా పెజలకి అని సెప్పాడుమే... ఇంకేమి సెప్పాడు ఎంకమ్మా... అదే సదువుకేనూ పిలకాయలకి ఇంటికొకరికి పదమూడువేలిస్తున్నిల్లే అది పదేనేలు సేస్తానన్నాడు... అదేందిమే సెందర బాబు ఇంట్లో ఎంతమంది పిలకాయలు సదువుకుంటే అంతమందికీ ఒక్కొక్కరికి పదే నేలుల ఏస్తానన్నే.. అదేనే నేను ఎందుకు సెప్పినాననుకుంటున్నావా... జగనాలు సేతు లెత్తేశాడనే ఇందుకే లచ్చప్పా.. ఒమే ఏందిమే ఇదా... ఇట్టా ఎందుకు సెప్పా డుమే... డబ్బులు లేవంట... అందుకంటమే... మరి సెందరబాబు ఎట్టిస్తానన్నాడుమే.. డబ్బులేకపోతే... సెందరబాబు కంప్యూ టరు కంపెనీలు... కార్లకంపెనీలు లాంటివి ఇక్కడి తెప్పించి డబ్బులు సంపాయిస్తాడం టమే... ఆ డబ్బులు మనలాంటి పేదోళ్ళకి పంచతాడంట... అదేమే మొన్న టీడీపోళ్లు మా ఇంట్లో ఒక కాగితం ఇచ్చారుమే... అది నా మనవడి చేత సదివిచ్చా... ఏందో సంవచ్చరా నికి మూడు గేసు సిలిండర్లంట... ఎర్రబస్సెక్కి తే ఆడోళ్ళు డబ్బులు ఇయ్యబల్లేదంట... మా కోడలు వయసోళ్ళకి నెలకి పదేనొందలు ఇస్తారంట కదమే... అవునే లచ్చప్పా... దాని పేరేందో నాకు నోరుతిరగలేదే... ఉండే మా మనవ డిని పిలిసి అడగతా ఉండు... ఒరే మనవడా ఇట్రా... ఏందవ్వా... మొన్న టీడీ పోళ్లు మనింట్లో కాగి తమిచ్చారు కద నాయనా... దాని పేరేంటి... ఓ అదా బాబుష్యూరిటీ... భవి ష్యత్తుకు గ్యారెంటీ అవ్వా... అదేనే దాంట్లో ఇయ్యన్నీ రాసున్నాయే మా మనవడు సదివితే ఇన్నా... అయితే ఏంది మందల ఎంకమ్మ... అదేనే జగనాలు సెప్పింది ఏమీ నచ్చలే దే... ఈ సారి ఓట్లెలచ్చన్లో మనకి మేలు చేస్తానని సెపతుండా డుకదా... అందుకే లచ్చప్పా... నేనైతే సెందరబాబుకే ఓటేద్దామను కుంటు న్నానే... అంతేకదంటే ఎంకమ్మ నాలుగేళ్ళకి రెండొందల యాభై పించిను పెంచేదేంటే మరీను ఉప్పుపొప్పు పెరిగిపోయి మనలాంటి ముసలోళ్లకు ఇళ్ల గడి సేదే కట్టంగా ఉంటే... నేను కూడా నా ఓటు సైకిలికేస్తానే ఎంకమ్మా... జలదంకి మండలం బ్రాహ్మణక్రాకలో ఓ ఇంటి ముందు అరుగు పై చేతి కర్ర ఊతతో ఉన్న ఇద్దరు వృద్ధ మహిళల మధ్య జరిగిన చర్చ ఇది.

- జలదంకి

షోడ్ మందు




## పెద్దమాట

# మాటిస్తే.. ఓటేసేవాళ్లం !



అప్పట్లో మాట ఇచ్చిన వారికే ఓటు వేసే వాళ్లం. 83 ఏళ్ల వయసులో ఈ సారీ కూడా ఓటు వేసేందుకు సిద్ధంగా ఉన్నా. అప్పట్లో ప్రచారం తక్కువే. గ్రామానికి ఒకరు వచ్చి చెప్పి వెళ్లేవారు. డబ్బుల పంపిణీ ఉండేది కాదు. ఎన్నికల్లో ఘర్షణల్లేవు. మనస్పర్థలు లేవు. నడుచుకుంటూ వెళ్లి పోలింగ్ కేంద్రంలో ఓటు వేసి వచ్చేవాళ్లం.

- ఎండీ ఉస్మాన్‌అలీ, రిటైర్డ్ పీఈటీ, ఉదయగిరి రూరల్

## సిరాకో చరిత్ర !

తెలుసుకుందాం

పోలింగ్‌రోజు ఓటు వేశామని తెలియచేసేం దుకు గుర్తుగా ఎడమ చేతివేలి గోరుపై సిరా గుర్తు పెడతారు. ఒకసారి ఓటు వేసిన వ్యక్తి మరోసారి ఎక్కడా ఓటు వేయడానికి అవకాశం లేకుండా ఈ సిరా గుర్తు పనిచేస్తుంది. వారం పది రోజుల వరకు ఇది చెరగకుండా ఉంటుంది. ఇందుకు కారణం 7.25 శాతం సిల్వర్ నైట్రేట్ ఉండడమే. కర్ణాటక రాష్ట్రంలోని మైసూర్‌లో ఈ సిరాను తయారు చేస్తారు. మైసూర్ మహారాజ్ నల్వాడి కృష్ణవడయార్ స్థాపించిన సిరా కర్మాగారాన్ని తరువాత ఆ రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకుంది. తొలిసారిగా 1962 ఎన్నికల్లో ఈ సిరాను వినియోగించగా ఫలితాలు మెరుగ్గా వచ్చాయి. అప్పట్నుంచి ప్రతి ఎన్నికల్లో ఈ సిరాను వినియోగిస్తున్నారు. - ఉదయగిరిరూరల్




శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు

# నెల్లూరు జన కేతనం

ఆంధ్రజ్యోతి

8 www.andhrajyothy.com సోమవారం 29 ఏప్రిల్ 2024

సీఎం జగన్ ఎన్ని సార్లు బటన్ నొక్కినా పేద, మధ్యతరగతి కుటుంబాలు బతుకు బండి లాగడానికి ఎంతో ఆయాసపడుతున్నాయంటే... ? అందుకు ప్రధాన కారణం పెరిగిన నిత్యావసరాల ధరలే. కంటికి కనిపించని విధంగా, పెద్దనష్టంగా భావించని విధంగా ప్రతి కుటుంబంపై ఉప్పు..పప్పు.. బియ్యం.. బెల్లం.. కొనుగోళ్లలో నెలకు వెయ్యి రూపాయల వరకు అదనపు భారం పడింది. జిల్లా మొత్తంపై ఈ భారాన్ని లెక్కకడితే ఏటా రూ. 800 కోట్ల అదనపుభారం జనంపై పడింది. ఈ ఐదేళ్ల కాలంలో రూ. 4వేల కోట్ల వరకు అదనంగా ఖర్చు చేయాల్సి వచ్చింది.

- నెల్లూరు, (ఆంధ్రజ్యోతి)

● ధరల పెరుగుదలపై సామాన్యుల రుసరుసలు
● ఐదేళ్లలో ఆకాశాన్నంటిన నిత్యావసరాలు
● 2019తో పోల్చితే ఏటా రూ.800 కోట్ల భారం
● జగనన్న పాలనలో ఏం కొని.. ఏం తింటాం !

# ధరల దరువు.. బతుకు బరువు




జిల్లాలో 8లక్షల కుటుంబాలు ఉన్నాయి. అన్ని కుటుంబాల పరిస్థితి కూడా ఇంతే. పేద, ధనిక తేడా లేకుండా ప్రతి కుటుంబంపై ఈ ధరల పీడన ఒకేలా కొనసాగుతుంది. ప్రతి కుటుంబంపై సభ్యుల సంఖ్య ఆధారంగా ఏడాదికి రూ. 10 నుంచి రూ.15వేల వరకు అదనపు భారం పడింది. ఈ లెక్కన 2019- 2024కు పెరిగిన నిత్యావసరాల ధరల రూపంలో జిల్లా పరిధిలోని మొత్తం కుటుంబాలపై పడిన భారం లెక్కకడితే సుమారుగా ఏడాదికి (రూ.10వేలు చొప్పున) 800 కోట్ల రూపాయలు పెరిగిన ధరల రూపంలో ప్రజల నష్టపోయారు. ఈ ఐదేళ్ల కాలానికి లెక్కకడితే ధరల నియంత్రణలో ప్రభుత్వ వైఫల్యం కారణంగా ప్రజలు సుమారుగా రూ. 4వేల కోట్ల వరకు అదనపు భారం మోయాల్సి వచ్చింది.

● ఓనుగంటి కిషోర్. ఇతనిది మధ్యతరగతి కుటుంబం. నెల్లూరు బాలాజీనగర్‌లో ఉంటున్నాడు. అమ్మా, నాన్న, భార్యతో కలిపి మొత్తం నలుగురు సభ్యులున్నారు. 2019 ధరలతో పోల్చితే నిత్యావసరాల ధరలు విపరీతంగా పెరిగిపోయాయని అంటున్నాడు. నెలకు పది వేల వరకు అదనపు ఖర్చు అవుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేశాడు. పెరిగిన తన కుటుంబ వ్యయాన్ని ఇలా లెక్కకట్టి వివరించాడు. కుటుంబానికి నెలకు 30 కిలోల బియ్యం అవసరం. 2019లో సోనా మసూరా కిలో రూ.47. ఇప్పుడు రూ. 60. ఒక్క బియ్యంపైనే రూ. 490 పెరిగింది. నెలకు కిలో కందిపప్పు వినియోగిస్తారు. 2019లో కిలో రూ. 87. ఇప్పుడు 180. తేడా 93 రూపాయలు. శనగపప్పు కిలో ధర అప్పట్లో 69 రూపాయలు. ఇప్పుడు రూ. 103. నెలకు 500 గ్రాములు వాడుతారు. దీనిపై రూ. 18లు అదనపు భారం. పెసరపప్పు అర కిలో. అప్పటికి ఇప్పటికి దీనిపై అదనపు భారం రూ. 20. మినపప్పు నెలకు కిలో. అప్పట్లో కిలో రూ.80. ఇప్పుడు రూ. 133. దీనిపై అదనపు భారం 57 రూపాయలు. పల్లీలు అప్పట్లో కిలో రూ. 80. ఇప్పుడు రూ. 137. నెల అవసరం కిలో. దానిపై అదనపు భారం రూ.50. ఉల్లి అప్పట్లో రూ.16. ఇప్పుడు రూ.30. నెలకు ఐదు కిలోలకు 75రూపాయలు అదనపు భారం. వేరుశనగనూనె అప్పుడు రూ.112. ఇప్పుడు రూ. 175. నెలకు ఖర్చు రెండు లీటర్లు. దీనిపై భారం 126రూపాయలు. చింతపండు అప్పుడు రూ. 113. ఇప్పుడు రూ.215. నెలకు అర కిలో అవసరం. దీనిపై అదనపు భారం రూ.40లు. చక్కెరపై అదనపు భారం మరో 15 రూ పాయలు. 2019కి ఇప్పటికి పెరిగిన ధరల ప్రకారం ఆ కుటుంబ ఆహార సరుకు లపై నెలకు పడిన అదనపు భారం 858 రూపాయలు. సంవత్సరానికి రూ. 10,300.

## ఏం కొనేటట్టులేదు..



ఇప్పట్లో డబ్బులకు తగ్గట్టు సరుకులు రావడం లేదు. ఏం కొనాలన్నా భయమేస్తుంది. ధరల దెబ్బకి దిమ్మతిరిగిపోతుంది. అంగట్లో సరుకుల ధరలు రోజురోజుకు పెంచుకుంటూ పోతున్నారే తప్ప వాటిని తగ్గించే వారే కనిపించడం లేదు. ఇలాగైతే ఏం తినాలి..? ఎలా బతకాలి...?

- మల్లి జయమ్మ, వావిలేటిపాడు

| కిలో | 2019లో ధర రూపాయల్లో | 2024లో ధర రూపాయల్లో |
|---|---|---|
| సోనామసూరి | 47 | 60 |
| కందిపప్పు | 87 | 180 |
| శనగపప్పు | 69 | 103 |
| పెసరపప్పు | 87 | 123 |
| మినపప్పు | 80 | 137 |
| పల్లీలు | 80 | 133 |
| ఉల్లిపాయలు | 16 | 30 |
| వేరుశనగ నూనె | 112 | 175 |
| పామాయిల్ | 68 | 103 |
| సన్‌ఫ్లవర్ ఆయిల్ | 90 | 120 |
| చింతపండు | 133 | 215 |
| పంచదార | 39 | 46 |
| బెల్లం | 48 | 65 |



### నిత్యావసరాల ధరలు పైపైకి... సామాన్యుల జీవనం ఎలా ?

నిత్యావసరాల ధరలు పైపైకి పోవటంతో సామాన్య కుటుంబాలు జీవనం సాగించడం కష్టంగా మారింది. కందిపప్పు, పెసరపప్పు, మినపప్పు, వేరుశనగపప్పుల ధరలు ఇటీవల కిలోకు రూ.10 నుంచి రూ.20ల వరకు పెరిగాయి. గతంలో రేషన్ షాపుల ద్వారా సబ్సిడీపై కందిపప్పు ఇస్తుండటంతో సామాన్యులకు కొంత వెసులు బాటు ఉండేది. కానీ ఇప్పుడు కందిపప్పు ఇవ్వకపోవటంతో మండుతున్న ధరలకు పప్పులు కొని కుటుంబ జీవనం సాగించటం ఎంతో భారమైంది.

- మాదాల గోవిందమ్మ, ఇందిరమ్మ కాలనీ, కావలి



### ఇంతటి ధరలు నేనెప్పుడూ చూడలేదు...

నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగాయి. భారమైనా భరించక తప్పడంలేదు. నా జీవితంలో ఇంతటి ధరలు మునుపెన్నడూ చూడలేదు. కూలీనాలీ చేసుకుని బతికేటోళ్లం. మునుపు రూ.1,500లకు నెల సరుకులు వచ్చే యి. నేడు రూ.4000కు పైగా ఖర్చు అవుతుంది. బియ్యంబస్తా రూ.700 ఉండేది. నేడు రూ.1300 పలుకుతోంది. చింతపండు, ఉప్పు, పప్పు, నూనె, పప్పుదినుసులు, కూరగాయలు ధరలు పేదలకు అందుబాటులో లేవు. చేసేదిలేక సరుకుల కొనుగోళ్లు తగ్గించుకుని పొదుపుగా వాడుకుంటున్నాం.

- పీ ఎస్తారమ్మ, ముసునూరు, కావలి



### నిత్యావసరాల ధరలు అమాంతంగా పెరిగాయి

ఇంట్లోకి వాడుకునే నిత్యావసరాల ధరలు అమాంతంగా పెరిగి పోయాయి. ఏదీ ఎప్పుడు పెరుగుతుందో కూడా అర్థం కావడం లేదు. సరు కుల కోసం దుకాణానికి వెళ్తే అన్నీ పెరిగిన ధరలే కనిపిస్తున్నాయి. ఒక్కటి కూడా తగ్గినట్టు ఈ మధ్య కాలంలో నేను చూడలేదు.

-ఈగ చెంచమ్మ, ధనలక్ష్మీపురం



### ప్రభుత్వం విఫలం..

నిత్యావసరాల ధరలను నియంత్రించడంలో ప్రభుత్వం విఫలమైంది. అందుకు ధరలు పెరుగుదలే నిదర్శనం. పేద, మధ్యతరగతి కుటుంబాలకు బియ్యంతోపాటు పంచదార, కందిపప్పు, నూనెను ప్రభుత్వమే రేషన్ దుకాణాల ద్వారా పంపిణీ చేయాలి.

- సురేష్, సీఐటీయూ నాయుకులు, సంగం



### ధరలు నియంత్రించాలి

పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలను ప్రభుత్వమే నియంత్రించాలి. సామాన్యులకు అందనంత ఎత్తుకు ధర లు పెరిగాయి. ధరలు నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి.

- పెంచలమ్మ, గృహిణి, సంగం


## జాబితాల్లో పేర్లున్నా...

# జాడ లేని ఓటర్లు

● ఆచూకీ కోసం నేతల అగచాట్లు

వెతుకులాట

ఓటర్ల జాబితాలో పేర్లు ఉన్నా, స్థానికంగా వారు కనిపించకపోవడంతో ఆచూకీ కోసం ప్రధాన రాజకీయపార్టీల నేతలు అగచాట్లు పడుతున్నారు. ఆయా పార్టీలలోని వార్డు ఇన్‌చార్జిలు, బూత్ కన్వీనర్లు, బూత్ ఏజెంట్ల ద్వారా కావలిలో ఇంటింటికి తిరిగి ఓటర్ల వివరాలు సేకరిస్తున్నారు. జాబితాలో ఉన్న ఓటర్లు స్థానికంగా ఎంత మంది ఉన్నారు... ఇతర ప్రాంతాల్లో ఎక్కడెక్కడ ఉన్నారు... వారిని ఎలా రప్పించాలి...? తదితర అంశాలపై దృష్టి పెట్టారు. పలు వార్డుల్లో 50 నుంచి 100 మంది వరకు వలస ఓటర్లు ఉన్నట్లు గుర్తించారు. గతంలో బీఎల్వోలు ఇంటింటికి తిరిగి ఎక్కడ నివాసం ఉంటున్నారో అక్కడ వారి ఓట్లను చేర్చాలని అధికారులు చెప్పినా, అది అమలు కాలేదు. అయితే అలాంటి ఓటర్లకు బీఎల్వోలు స్లిప్‌లు ఎలా ఇస్తారో అంతుబట్టడం లేదు. అయితే ఇందువల్ల అసలు ఓటర్ల స్థానంలో దొంగ ఓట్లు పడే అవకాశాలు ఉన్నాయి. అలాగే ఇతర రాష్ట్రాలు, పట్టణాల్లో ఉన్న వలస ఓటర్లను రప్పించేందుకు లింగసముద్రంలోని రాజకీయ నేతలు ఇప్పటి నుంచే ప్రయత్నాలు మొదలెట్టారు.ఇందుకోసం మండలంలోని గ్రామాల నేతలను లింగసముద్రంలోని పార్టీ కార్యాలయానికి రప్పించి తాజా ఓటర్ల జాబితాలో ఉన్న వలస ఓటర్లను గుర్తిస్తున్నారు. బెంగళూరు, చెన్నై, ముంబై, హైదరాబాద్‌లలో ఉన్న వలస ఓటర్లతో పాటు మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల్లో వడ్డీ వ్యాపారానికి వెళ్లిన వారిని కూడా రప్పించేందుకు జాబితా ను సిద్ధం చేస్తున్నారు. వారికి వీలైతే బస్సులు ఏర్పాటు చేయడం కానీ, లేదా ఫోన్లు చేసి, ఫోన్‌పే ద్వారా రానుపోను, ఖర్చులకు డబ్బులు పంపించి రప్పించేందుకు ప్రయత్నాలు మొదలెట్టారు. ఈ ఎన్నికల్లో ప్రతి ఓటు కీలకం కావడంతో వలస ఓట్లకు పాదాన్యం ఏర్పడింది.



- కావలి/ లింగసముద్రం

ప్రచారంలో అభ్యర్థులు, నేతల ఆపసోపాలు

తిరగకుంటే జరిగే నష్టాన్ని తలుచుకొని ఒకటే పరుగులు




# అటు మండే ఎండ.. ఇటు రాజకీయ వేడి !

ఎన్నికల ప్రచారం పూర్తిచేసేందుకు సమయం దగ్గర పడుతోంది. ఏ గ్రామంలో పర్యటించకుంటే అక్కడ పరిస్థితి ఎలా మారుతుందో నని అభ్యర్థులు ఆయా గ్రామాలకు పర్యటన ఖరారు చేస్తున్నారు. మరో వైపు ఎండలు రోజు రోజుకు విజృంభిస్తున్నా యి. అయినా సరే తప్పనిసరి పరిస్థితుల్లో గ్రామాల పర్యటనను ముమ్మరం చేస్తున్నారు. ఆయా గ్రామాలకు చెందిన కార్యకర్తలు చెప్పిన సమయానికే వెళ్లాల్సి వస్తున్నది. రాత్రివేళ ప్రచారం చేద్దామంటే 10 గంటలు దాటాక నిబంధనలు అంగీకరించవు. దీంతో 9.30గంటలకే పర్యటనలు ముగించాలి. పగలు ప్రచారమంటే ఎండదెబ్బకు అభ్యర్థులు హడలిపోతున్నారు. ప్రచార వాహనాలు, ఓపెన్‌టాపు జీబులు కావడంతో ఎండతీవ్రతకు అభ్యర్థులు నానా తంటాలు పడుతున్నారు. ఏ గ్రామానికి ప్రచారానికి వెళ్లినా మహిళలు తిలకం దిద్దుతూ మంగళహారతులు ఇస్తున్నారు. దీంతో ఎండవేడికితోడు మంటను ఓర్చుకుంటూ ప్రచారం సాగిస్తున్నారు. మధ్యాహ్నం ప్రచారానికి పార్టీ కార్యక్రమాల్లో కానీ కార్యకర్తలు, నాయకులు ఎవరూ కనిపించడం లేదు. సాయంత్రం 4గంటలు దాటాక మాత్రమే పర్యటనలు ప్రారంభిస్తున్నారు.

- ఆత్మకూరు



సెంటిమెంట్

# అల్లా దయ ఉందే... విజయం వెన్నంటే !

పార్టీ ఏదైనా.. అభ్యర్థులు ఎవరైనా ఎన్నికల వేళ ఆ దర్గాలో ప్రార్థనలు చేయాల్సిందే. అదేమంటే సెంటిమెంట్ అంటారు. ఉదయగిరి పాత పంచాయతీ బస్టాండ్ సెంటర్ వద్ద ఉన్న అబ్దుల్ ఖాదర్‌ఖాన్ సావలి దర్గా సెంటిమెంట్ దర్గాగా పేరుగాంచింది. కులమతాలకతీతంగా ఆయా పార్టీల అభ్యర్థులు ఇక్కడ ప్రార్థనలు చేసిన అనంతరం నామినేషన్ వేస్తారు. తాజాగా టీడీపీ ఉమ్మడి అభ్యర్థి కాకర్ల సురేష్, వైసీపీ అభ్యర్థి మేకపాటి రాజగోపాల్‌రెడ్డి, తదితరులు ఇక్కడ ప్రత్యేక ప్రార్థనలు చేశాకే నామినేషన్ దాఖలు చేశారు. ఆయా పార్టీల నాయకులు, అభిమానులు, కార్యకర్తలు కూడా విజయం సాధించాలని, పదవులు దక్కాలని ఈ దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తారు.

- ఉదయగిరి రూరల్

## పెద్ద నోటు.. ఈసారి లోటు !

ఓటుకు నోటు దాసోహం

ఎన్నికలు వచ్చాయంటే నగదు, మద్యానిదే కీలకపాత్ర. నోటిఫికేషన్ మొదల పోలింగ్ కేంద్రానికి వెళ్లే వరకు ఈ రెండే ప్రభావం చూపుతాయి. ఓటర్లను దారిలోకి తెచ్చుకోవాలన్నా, ఫిరాయింపులు అడ్డుకోవాలన్నా వీటి అవసరం ఎంతో ఉంది. జేబులో చేయి పెట్టి నోటు తీస్తే కట్టంతా ఇవ్వాలని అడిగే రోజులు ఇవి. అభ్యర్థుల అదృష్టమో, ఓటరు దురదృష్టమో తెలియదు కానీ.. ఈసారి ఎన్నికల్లో పెద్ద నోట్లు కనిపించకుండా పోయాయి. 2014 ఎన్నికల్లో పెద్ద నోటు (వేయి నోటు) రాజ్యమేలింది. ఆ తరువాత నోట్ల రద్దుతో వెయ్యి నోటు కనిపించలేదు. 2019 ఎన్నికల నాటికి రూ.2000 నోటు వచ్చింది. ఇప్పుడు అదీ కనిపించలేదు. జేబులోకి చేయి పెడితే రూ.500 నోటు లేదా రూ.200 నోటు కనిపిస్తున్నాయి. ఈ క్రమంలో ఒకటో రెండో అలాంటి నోట్లు ఇచ్చినా ఓటరు సంతృప్తి పడే రోజులు పోయాయని అభ్యర్థులు బావురమంటున్నారు.

- ఉదయగిరి



# కోవూరు సర్వేపల్లి

## నాలుగేళ్లుగా పూడికతీతకు నోచుకోని చెరువులు

**పొదలకూరు, ఏప్రిల్ 28:** మండలంలో చెరువుల నిర్వహణ అధ్వానంగా తయారైంది. వైసీపీ అధికార పగ్గాలు చేపట్టిన తర్వాత ఒక్కపైసా కూడా నిధులివ్వలేదు. పూడికతీత, ఆధునికీకరణ ఊసేలేదు. పూడిక, ముళ్లపొదలు పెరగడం, చెత్తాచెదారంతో చెరువుల స్వరూపమే మారిపోయింది. ఏటా వేసవిలో పూడిక తొలగింపు, కట్టలు పటిష్టం, తూములు, తలుపుల మరమ్మతులు చేయాల్సి ఉంది. నాలుగేళ్లుగా ఎలాంటి పనులు చేపట్టలేదు. మండలంలోని సుమారు 55 చెరువులు ఉండగా, 38 చెరువులకు కండలేరు ఎడమగట్టు కాలువ నీరు ఉపకాలువల ద్వారా అందుతాయి. ఈ ఏడాది కూడా లైనింగ్ పనులు పూర్తికాకపోవడం, కండలేరు లిఫ్ట్ ఇరిగేషన్‌ను ఆన్ చేయకపోవడంతో చెరువుల్లో నీటి శాతం కూడా తక్కువగా ఉంది. చెరువుల ఆధునికీకరణ చేపట్టకపోవడం, ఈ చెరువు కట్టలకు నాలుగేళ్లుగా ఎటువంటి నిధులు కేటాయించి మరమ్మతులు చేపట్టకపోవడంతో కట్టలు బలహీనంగా ఉండడం, రాబోవు వర్షాకాలంలో ఎప్పుడు ఏప్రమాదం జరుగుతుందోనన్న భయాందోళన మధ్య గ్రామస్థులు జీవిస్తున్నారు. చెరువుల కింద కాలువలన్నీ అధ్వానంగా ఉన్నాయి. పూడిక, కంపచెట్లతో నిండాయి. పలుచోట్ల ధ్వంసం అయ్యాయి. దీంతో మండలంలోని పలు గ్రామాల్లో ఆయకట్టు సాగు చేయలేక, బీడుగా వదిలేశారు. నాడు టీడీపీ ప్రభుత్వ హయాంలో చెరువులకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారు. 2015 - 18 మధ్య నీరు - చెట్టు పథకం, జల సంరక్షణ ఉద్యమం పేరుతో రెండో విడతగా



పూడికతీతకు నోచుకోని చిట్టేపల్లి చెరువు

పనులు చేపట్టారు. చెరువులలో పూడికతీత, ముళ్ల పొదలు తొలగింపు, తూములు, షట్టర్లు మరమ్మతు చేయించారు. చెరువుల్లో నీరు ఉంటే పంటల సాగు, కలప వృద్ధి, పశువులు, పక్షులకు తాగునీరు లభిస్తాయి. చెరువుల నిర్వహణ గాలికి వదిలేశారు. దీనికి తోడు మండలంలోని కొన్ని చెరువులు ఆధునికీకరణకు బదులు ఆక్రమణలకు గురయ్యాయి. అధిక సంఖ్యలో చెరువులను ఆక్రమించి కొందరు సాగు చేసుకుంటుండగా పట్టణంలోని పొదలకూరు చెరువు సగభాగంపైగా ఆక్రమించి ఇళ్ల నిర్మాణాలు చేపట్టడం గమనార్హం.

## గెలిపించండి.. అభివృద్ధి చేసి చూపిస్తా : సోమిరెడ్డి

**తోటపల్లిగూడూరు, ఏప్రిల్ 28:** సర్వేపల్లి నియోజకవర్గంలో అవకాశం ఇచ్చి గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని విలుకానిపల్లి గ్రామంలో సర్పంచ్ గోపిరెడ్డి పావని ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం సోమిరెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలు మహిళలకు ఎంతో ఆమోద యోగ్యంగా ఉన్నాయన్నారు. ప్రజలు ఆదరించి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొమ్మి సురేంద్ర, శివయ్య నాయుడు, వెంకటేశ్వర్లు, బీజేపీ, జనసేన నాయకులు పాల్గొన్నారు. అలాగే సోమిరెడ్డి చంద్ర మోహన్‌రెడ్డి కుమార్తె సోమిరెడ్డి సింధు నక్కవారిపాలెంలో టీడీపీ నాయకుడు అంతటి శ్రీనాథ్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహిం చారు. ఆమె వెంట సురేష్‌రెడ్డి, శివ కోటారెడ్డి, మన్యం కిరణ్, వినోద్, రామయ్య, తదితరులు పాల్గొన్నారు.

**పొదలకూరు:** పట్టణంలోని విఘ్నేశ్వర కాలనీలో సోమిరెడ్డి చంద్ర మోహన్‌రెడ్డి కోడలు సోమిరెడ్డి శృతిరెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు బొద్దు లూరు మల్లికార్జున నాయుడు, నువ్వుల కవిత, ఆదాల సుగుణమ్మ, అరుణమ్మ, తల్లిక ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



తోటపల్లిగూడూరు : ప్రచారం చేస్తున్న సోమిరెడ్డి

### టీడీపీలో చేరిక

**వెంకటాచలం :** వేదాయపాళెం లో ఉన్న సోమిరెడ్డి కా ర్యాలయంలో ఆదివారం మండలంలోని సర్వేపల్లి, తిరుమలమ్మపాళెం, తిక్కవరప్పాడు, గుడ్లూరువారి పాలెం, వెంకటాచలం పంచాయతీ దొడ్డరాజుపాళెం గ్రామాల నుండి 85 కు టుంబాలు వైసీపీని వీడి టీడీపీ లో చేరారు. వీరందరికీ సోమిరెడ్డి పార్టీ కండువాలు కప్పి టీడీపీలోకి ఆహ్వానించారు. అలాగే, మండలంలోని సర్వేపల్లి గ్రా మంలో సోమిరెడ్డి చంద్ర మోహన్‌రెడ్డి ఆదివారం సాయంత్రం కుమార్తె డాక్టర్ సింధు రెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

### టీడీపీ నేతల ఇంటింటి ప్రచారం

మండలంలోని అనికేపల్లి, కంటేపల్లి గ్రామాల్లో సోమిరెడ్డికి మద్దతుగా ఆదివారం టీడీపీ మండలాధ్యక్షుడు గుమ్మడి రాజాయాదవ్ ఆధ్వర్యంలో ఆపార్టీ నేతలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అలాగే కసుమూరు పంచాయతీ శ్రీరామపురం, సర్వేపల్లి పంచాయతీ ముత్యాలగుంట గ్రామాల్లో కూటమి తిరుపతి ఎంపీ అభ్యర్థి వెలగపల్లి వరప్రసాద్, సర్వేపల్లి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డికి మద్దతుగా బీజేపీ నేతలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

**మనుబోలు :** మండలంలోని కాగితాలపూరు గ్రామానికి చెందిన 40 కుటుంబాలు ఆదివారం వైసీపీని వీడి టీడీపీలో చేరినట్లు గ్రామ టీడీపీ నాయకులు వెడిచెర్ల వెంకటరమణారెడ్డి, చల్లగిరి చిట్టిబాబు, వేమా కిరణ్ తెలిపారు. సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి నెల్లూరులోని ఆయన కార్యాలయంలో పార్టీలోచేరిన వారికి కండువాలు వేసి స్వాగతించారు.

## వేమిరెడ్డి దంపతులను విమర్శించే అర్హత ప్రసన్నకు లేదు

**బుచ్చిరెడ్డిపాళెం, ఏప్రిల్ 28:** ఇసుక దోపిడీతో కోవూరు నియోజకవర్గంలో కొన్ని గ్రామాలను ఎమ్మెల్యే ప్రసన్న ముంచేశాడని టీఎన్‌టీయూసి జిల్లా ప్రధాన కార్యదర్శి జి కళ్యాణ్ అన్నారు. ఆదివారం బుచ్చిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వేమిరెడ్డి దంపతులను విమర్శించే అర్హత ప్రసన్నకు లేదన్నారు. ఈ కార్యక్రమంలో నూర్జహాన్,సభ్యులు పాల్గొన్నారు.

## రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన వైసీపీ

**విడవలూరు, ఏప్రిల్ 28:** రాష్ట్రాన్ని వైసీపీ సర్వనాశనం చేసిందని కాంగ్రెస్ పార్టీ కోవూరు అభ్యర్థి నారపరెడ్డి కిరణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని అలగానిపాడులో ఆదివారం సీపీఎం నేతలతో కలసి అయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండ లాధ్యక్షుడు యుగంధర్, సీపీఎం మండల కన్వీనర్ తూళ్లూరు గోపాల్ పాల్గొన్నారు.

## జగన్‌ను ఇంటికి సాగనంపుదాం

**సైదాపురం, ఏప్రిల్ 28:** సార్వత్రిక ఎన్నికల్లో దళితద్రోహి జగన్‌రెడ్డిని ఓడించి ఇంటింకి సాగనంపుదామని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి జెన్ని రమణయ్య పిలుపునిచ్చారు. ఆదివారం కొమ్మిపాడు, సైదాపురం, దాడిశెట్టిపల్లి, గ్రిద్దలూరు గ్రామాల్లోని దళితవాడల్లో పర్యటించి వైసీపీ ప్రభుత్వ అరాచకాలపై వివరించారు. అనంతరం స్థానిక టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడారు. వైసీపీ ప్రభుత్వంలో నా ఎస్సీలు అంటూనే దళితులను హత్య చేసి డోర్ డెలివరీ చేశారన్నారు. మాస్క్ అడిగినందుకు డాక్టర్ సుధాకర్‌ను హత్య చేశారన్నారు .ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధుల నుంచి 80శాతం నిధులను జగన్ ప్రభుత్వం నవరత్నాలకు దారి మళ్లించారన్నారు. 14 రకాల పథకాలను రద్దు చేసి, ఎస్సీలకు చెందిన 4000 ఎకరాల అసైన్‌మెంట్ పొలాల భూములను బలవంతంగా ఇళ్ల స్థలాల కోసం లాకున్నారన్నారు. టీడీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నపుడు సామాజికంగా, ఆర్థికంగా ప్రోత్సహించి దళితులకు న్యాయం చేశారని గుర్తుచేశారు. వెంకటగిరి నియోజకవర్గం కూటమి అభ్యర్థి కురుగొండ్ల రామకృష్ణకు సైకిల్‌గుర్తు, తిరుపతి ఎంపీ అభ్యర్థి డా.వెలగపల్లి వరప్రసాద్ రావుకు కమలం గుర్తుకు ఓటు వేసి దళితుల సత్తా చాటి నారా చంద్రబాబు నాయుడిని ముఖ్యమంత్రిని చేయాలన్నారు. కార్య క్రమంలో తిరుపతి పార్లమెంట్ నియోజక వర్గం ఎస్సీ అధికార ప్రతినిధి కోడూరు వెంకటేశ్వర్లు, నియోజక వర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బోయిన రమేష్‌బాబు, మండల ఐటీడీపీ కన్వీనర్ గోవిందు వెంకటరమణ పాల్గొన్నారు.



## చంద్రబాబుతో టీడీపీ అభ్యర్థుల భేటీ



చంద్రబాబుకు వినతిపత్రం ఇస్తున్న బీజేపీ నాయకులు

**బుచ్చిరెడ్డిపాళెం, ఏప్రిల్ 28 :** తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడుతో ఆ పార్టీ అభ్యర్థులు, ముఖ్య నాయకులు బుచ్చిలోని కేవీఆర్ కల్యాణమండపంలో భేటీ అయ్యారు. శనివారం రాత్రి బుచ్చిలో సభ అనంతరం చంద్రబాబు ఇక్కడ బస చేశారు. ఆదివారం ఉదయం టీడీపీ అభ్యర్థులు వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి, ప్రశాంతిరెడ్డి, సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, ఆనం రామనారాయణరెడ్డి, ఇంటూరి నాగేశ్వరరావు, కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, కాకర్ల సురేష్, కావ్య కృష్ణారెడ్డి, టీడీపీ నేతలు బీద రవిచంద్ర, దేవినేని ఉమామహేశ్వర రావు, వంటేరు వేణుగోపాల్‌రెడ్డి, పోలంరెడ్డి దినేష్‌రెడ్డిలతోపాటు బీజేపీ, జనసేన నాయకులు తదితరులు కలిశారు. పలు సమస్యలపై చంద్రబాబుకు వినతిపత్రాలు అందజేశారు.

**● 'కనిగిరి' గ్రావెల్‌ను కొల్లగొట్టారు!**

కనిగిరి రిజర్వాయర్ కరకట్టల్లో రూ.200 కోట్ల విలువైన గ్రావెల్‌ను వైసీపీ నాయకులు కొల్లగొట్టారని బీజేపీ నాయకులు చంద్రబాబుకు తెలిపారు. బుచ్చిలోని ఓ స్వామీజీ ఆశ్రమం స్థలం, వీరబ్రహ్మేంద్రస్వామి మఠం భూమిని అధికార పార్టీ నాయకులు కబ్జా చేసి వైసీపీ కార్యాలయంగా మార్చారంటూ ఆధారాలతో సహా వివరిస్తూ బీజేపీ నాయకులు కాసా శ్రీనివాసులు, రామిశెట్టి మోహన్ వినతిపత్రం అందజేశారు.

### మజ్జిగ చలివేంద్రం ప్రారంభం

**కొడవలూరు, ఏప్రిల్ 28 :** మండల కేంద్రమైన కొడవలూరులో మసీద్ సెంటర్ నందు ఆదివారం నూర్ -ఉల్ -ఫలాహ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మజ్జిగ చలివేంద్రం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా టీడీపీ ఉపాధ్యక్షుడు కరకటి మల్లికార్జున పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రసిడెంట్ పటాన్ యాసీన్ , వైస్ ప్రసిడెంట్ తౌఫిక్ తదితరులు పాల్గొన్నారు.

### ఏసీ స్టేడియంలో దంత వైద్య శిబిరం

**నెల్లూరు (విద్య), ఏప్రిల్ 28 :** వివేకానంద వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నగరంలోని ఏసీ సుబ్బారెడ్డి స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో ఆదివారం స్మైల్ డెంటల్ హాస్పిటల్స్ సహకారంతో దంత వైద్య శిబిరం నిర్వహించారు. డాక్టర్లు భవాని, యజ్ఞప్రియ, అసోసియేషన్ అధ్యక్షుడు డీవీ సుబ్బరాజు, కార్యద ర్శి స్వర్ణ రమేష్‌బాబు, వ్యవస్థాపకుడు మేకల నరేంద్రరెడ్డి, సభ్యులు పాల్గొన్నారు.

### 'వాత్సల్య'లో అన్నదానం

**నెల్లూరు(హరనాథపురం) :** వాత్సల్య అనాథ శరణాలయంలో ఆదివారం అన్నదానం జరిగింది. దాత, పబ్లిక్ హెల్త్ నర్సు పర్వత ప్రఫుల్లను మానవసేవయే మాధవసేవ టీం, చిన్నారులు సత్క రించారు. అదేవిధంగా విశ్రాంత కమ్యూనిటీ హెల్త్ అధికారి రావిప్రోలు ఇందిర మనవరాలు అక్షయ జన్మదిన వేడుకలు వృద్ధులు, అనాథల మధ్య నిర్వహించారు. ఇందులో ఏపీజీ ఈఎఫ్ జిల్లా చైర్మన్ చేజర్ల సుధాకర్‌రావు, మానవసేవయే మాధవ సేవ టీం నిర్వాహకులు అరవ పరిమళ, డాక్టర్ జిజియాబాయి, డాక్టర్ షాలిని, డాక్టర్ మున్వర్ సుల్తానా, విశ్రాంత అధికారులు జీవీ పుల్లారెడ్డి, విశ్వనాథం తదితరు లు పాల్గొన్నారు.

### గాంధీ ఆశ్రమంలో సర్వమత ప్రార్థనలు

**ఇందుకూరుపేట, ఏప్రిల్ 28 :** మండలంలోని పల్లెపాడు పినాకినీ సత్యాగ్రహ గాంధీ ఆశ్రమంలో ఆదివారం సర్వమత ప్రార్థనలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ముందుగా గాంధీ ఆశ్రమ కమిటీ సభ్యురాలు గంపల మంజుల మహాత్మాగాంధీ, పొణక కనకమ్మ విగ్రహాలకు నూలుమాలలు, ఖాదీ వస్త్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ మేనేజర్ మనోజ్, దార్ల సుబ్రహ్మణ్యం, డైట్ కాలేజీ విద్యార్థి భూషణ్, స్కూల్ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రావెల్‌ను దోచుకోవడమే నిజాయితీనా!?

**● ఎమ్మెల్యే ప్రసన్నపై ప్రశాంతిరెడ్డి ఫైర్**

**బుచ్చిరెడ్డిపాళెం, ఏప్రిల్ 28 :** లక్షలాది ఎకరాలకు సాగునీరందించే కనిగిరి రిజర్వాయర్ కరకట్టల్లో గ్రావెల్ కొల్లగొట్టి రూ.కోట్లు దోచుకోవడమేనా నిజాయితీ, నీతివంతమైన రాజకీయాలు అంటూ ఎమ్మెల్యే ప్రసన్నపై టీడీపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం పట్టణంలోని 2, 16, 18, 19వ వార్డుల్లో ప్రశాంతిరెడ్డి ప్రచారం నిర్వహించారు. వవ్వేరులో స్థానిక నాయకుల ఫిర్యాదుతో కనిగిరి రిజర్వాయర్ కరకట్టల్లో గ్రావెల్ అక్రమ తవ్వకాలను పరిశీలించి ప్రసన్నపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ప్రజల కష్టాలు పట్టించుకోకుండా 6సార్లు గెలిచానంటున్న ఎమ్మెల్యే చేసిన అభివృద్ధి ఇదేనా అన్నారు. కరకట్టల్లో దోచుకున్న దాంట్లో 10 శాతం ఖర్చుపెట్టినా గ్రామంలో తాగునీరు, స్మశానం సమస్యలు పరిష్కారం అయ్యేవన్నారు. దోచుకున్న డబ్బు ఎక్కడ పెట్టాడో దాన్ని రాబట్టాలని ప్రజలకు పిలుపునిచ్చారు. చంద్రబాబును సీఎంగా చేసుకునేందుకు నెల్లూరు ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని, తనను గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ ప్రచారంలో ఆయా వార్డుల ఇన్‌చార్జులు పురుషోత్తం, కల్యాణ్, దశరథ్ కోదండరామిరెడ్డి, శివప్రసాద్‌నాయుడు, కాసా శ్రీనివాసులు, ఎంవీ. శేషయ్య, గోవర్దన్ రెడ్డి, పుట్టా సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు. కాగా నాగాయ గుంటకు చెందిన కాంగ్రెస్, వైసీపీ నాయకులు సూరా శ్రీనివాసులు రెడ్డి, కత్తి మహేష్ ఆధ్వర్యంలో టీడీపీలో చేరారు. వీరందరికి ప్రశాంతిరెడ్డి టీడీపీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.



కనిగిరి రిజర్వాయర్ కరకట్టలను పరిశీలిస్తున్న ప్రశాంతిరెడ్డి, తదితరులు

### వేమిరెడ్డి దంపతులను గెలిపించాలి

**విడవలూరు:** త్వరలో జరగనున్న ఎన్నికల్లో వేమిరెడ్డి దంపతులను గెలి పించాలని ఆదివారం ఊటుకూరు, వావిళ్ల గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఊటుకూరు గ్రామంలో వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి కుమార్తె నీలి మారెడ్డి, అల్లుడు శ్రీనివాసులు రెడ్డిలు స్థానిక టీడీపీ నాయకుడు బెజవాడ వంశీ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కోవూరు నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే ఎంపీగా ప్రభాకర్‌రెడ్డిని, ఎమ్మెల్యేగా ప్రశాంతిరెడ్డిలను గెలిపించాలని కోరారు. అలాగే వావిళ్ల గ్రామంలో టీడీపీ రజక సాధికార సమితి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రజక సాధికార సమితి జిల్లా అధ్యక్షుడు కోవూరు మధు ఇంటింటికి వెళ్లి కరపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు బెజవాడ ప్రదీప్‌రెడ్డి, ఉచ్చూరు సుదీప్‌రెడ్డి, సాధికార సమితి సభ్యులు గోనుల సిద్దయ్య, శ్రీనివాసులు, కొండయ్య, లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.



విడవలూరు: ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తున్న వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అల్లుడు శ్రీనివాసులురెడ్డి

### ప్రశాంతిరెడ్డితోనే నియోజకవర్గం అభివృద్ధి

**కొడవలూరు:** వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డితోనే నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమని టీడీపీ సీనియర్ నాయకుడు బద్వేల్ వినీల్‌రెడ్డి అన్నారు. మండలంలో రెడ్డిపాలెం గ్రామంలో ఆదివారం బాబు మళ్ళీ రావాలి కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా సూపర్‌సిక్స్ పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు ప్రశాంతంగా ఉండాలంటే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డితోనే సాధ్యమని, ఆమెతోనే అవినీతి రహిత నియోజకవర్గ స్థాపన జరుగుతుందన్నారు. ఎమ్మెల్యేగా వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిని, ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. బాబు ష్యూరిటీ - భవిష్యత్ గ్యారెంటీ పథకాలు అన్నిరంగాల ప్రజలను ఆదుకోనున్నాయన్నారు. చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కాడడం తథ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు బద్వేల్ సందీప్‌రెడ్డి, వాసా ప్రభాకర్‌రెడ్డి, బద్వేల్ గిరిధర్‌రెడ్డి, బద్వేల్ శ్రీనివాసులురెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కొడవలూరు: బాబు మళ్లీ రావాలి కార్యక్రమంలో ర్యాలీ నిర్వహిస్తున్న టీడీపీ నాయకుడు వినీల్ రెడ్డి

### టీడీపీ నేతల ఇంటింటి ప్రచారం

**కోవూరు :** టీడీపీ పార్లమెంటు అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి, అసెంబ్లీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి విజయాన్ని కోరుతూ టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఆదివారం పీఆర్ఆర్ నగర్, శాంతినగర్ కాలనీల్లో ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా నీటి వినియోగదారుల సంఘం మాజీ అధ్యక్షుడు అత్తిపల్లి శివప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ గతంలో ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు రైతుల సంక్షేమానికి ఎంతో కృషిచేశారని, పేద, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా పనిచేస్తున్న చంద్రబాబును ముఖ్యమంత్రిగా ఎన్నుకోవాల్సి ఉందన్నారు. ప్రచారంలో రైతు నాయకుడు పచ్చిపాల విజయసాయిరెడ్డి, టీడీపీ నాయకులు ఇంతా మల్లారెడ్డి, తేజ, బాలకృష్ణారెడ్డి, బాలరవి, శ్రీధర్‌రెడ్డి, వాసు, రాము, టవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



కోవూరు : ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న టీడీపీ నాయకులు

## ఆటలకు టాటా?

- వేసవి క్రీడా శిక్షణ శిబిరాలకు 'కోడ్' అడ్డంకి!
- నిర్వహణకు శాప్ ప్రతిపాదనలు..
- అనుమతులపై స్పష్టత ఇవ్వని ఎన్నికల సంఘం



**నెల్లూరు (విద్య), ఏప్రిల్ 28 :** విద్యార్థుల్లో క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు ఏటా వేసవిలో నిర్వహించే క్రీడా శిక్షణా శిబిరాలు ఈ ఏడాది లేనట్టేనని తెలుస్తోంది. సార్వత్రిక ఎన్నికల నియమావళి అమల్లో ఉన్నందున నిర్వహణపై అనేక సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ప్రతి ఏడాది మే 1 నుంచి 31వతేదీ వరకు ఉచిత క్రీడా శిక్షణ శిబిరాలు ప్రారంభం అవుతాయి. అయితే ఈ ఏడాది ఏప్రిల్ 24 నుంచే వేసవి సెలవులు ఇచ్చినందున విద్యార్థులను క్రీడాశిబిరాల వైపు మళ్లించాలని శాప్ నిర్ణయించింది. ఈ మేరకు ప్రతిపాదనలు కూడా తొలుత సిద్ధం చేసింది. క్రీడా శిబిరాల ఏర్పాటుకు అనుమతుల కోసం శాప్ ఎన్నికల సంఘానికి లేఖ రాసినా సమాధానం రాకపోవడంతో ఈ ఏడాది శిబిరాల నిర్వహణ లేనట్లేనని అధికారులు చెపుతున్నారు.

**● శిబిరాలపై ప్రభావం**

జిల్లావ్యాప్తంగా ప్రతి ఏడాది 50 శిబిరాలకు తక్కువ కాకుండా నిర్వహిస్తారు. దీనితోపాటు పట్టణాలు, నగరాల్లో అదనంగా మరికొన్ని శిబిరాలు అందుబాటులో ఉంటాయి. అకాడమీలున్న చోట పతకాలు సాధించే క్రీడాకారులకు ప్రత్యేకంగా రెసిడెన్షియల్ క్యాంప్‌లను కూడా ఏర్పాటు చేస్తారు. వీటిని నిర్వహించే కోచ్‌లకు, పీఈటీలకు క్రీడా సామగ్రి సమకూర్చి గౌరవవేతనం అందచేస్తారు. శిబిరాల నిర్వహణకు జిల్లావ్యాప్తంగా నెలకు రూ.6లక్షలు బడ్జెట్ కూడా కేటాయిస్తుంది. ఈ శిభిరం నిర్వహించే వారికి ఒక్కొక్కరికి రూ.2,500 గౌరవవేతనం, రూ.7,500 క్రీడాసామగ్రి కోసం నిధులను శాప్ విడుదల చేస్తుంది. ప్రతి ఏడాది ఈ వేసవి శిబిరాల ద్వారా దాదాపు 2 వేల మంది యువ క్రీడాకారులు వెలుగులోకి వస్తుంటారు. బాస్కెట్‌బాల్, ఫుట్‌బాల్, టేబుల్ టెన్నిస్, హాకీ, వాలీబాల్, ఫుట్‌బాల్, తైక్వాండో, జూడో, సాఫ్ట్‌బాల్, అథ్లెటిక్స్, కబడ్డీ, ఖోఖో, టెన్నికాయిట్ అంశాల్లో సాధన చేసిన ఎంతోమంది క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో రాణిస్తుంటారు. ఈ ఏడాది ఈ శిబిరాలు కూడా లేకపోవడంతో క్రీడాకారులు తీవ్ర నిరుత్సాహంలో ఉన్నారు. దీనిపై సంబంధిత అధికారులతో మాట్లాడగా శాప్ నుంచి ఎలాంటి ఆదేశాలు రాలేదని, కోడ్ అమల్లో ఉన్నందును తమ వద్ద ఎలాంటి సమాచారం లేదని చెప్పడం గమనార్హం.

**● కానరాని సమావేశాలు**

ప్రతి ఏడాది వేసవికి రెండు నెలల ముందు నుంచే శిబిరాలు ఎక్కడ పెట్టాలి, వాటి నిర్వహణ ఎలా తదితర అంశాలపై డీఎస్‌ఏ అధికారులు, క్రీడా సంఘాలతో సమావేశాలు నిర్వహిస్తుంటారు. అందరి అభిప్రాయాలను సేకరించి వచ్చిన దరఖాస్తుల ద్వారా వేదికలను ఖరారు చేస్తుంటారు. అయితే ఈ ఏడాది అలాంటి ఊసే లేకపోవడంతో ఈ ఏడాది వేసవి శిభిరాలు నిర్వహణ కష్టమేనని పలువురు క్రీడా సంఘాలు చెపుతున్నాయి.

## చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని పూజలు

**కావలిటౌన్, ఏప్రిల్ 28:** టీడీపీ అధికారంలోకి వచ్చి చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావాలని జిల్లా రైతు సంఘం నాయకులు రామిరెడ్డి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక అక్కమ్మబావి సెంటర్ వద్దనుంచి పాతూరు రైతులు, వందలాది మహిళలు మేళతాళాలతో ఊరేగింపుగా బ యలు దేరి పాతూరులోని పోలేరమ్మ అరుగు వద్ద పూజలు నిర్వహించారు. అక్కడినుంచి గ్రామదేవత కలుగోళశాంభవి అమ్మవారి ఆలయం చేరుకుని కుంకుమ పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతు నాయకులు పులిగుంట రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



నెల్లూరులో ఆదివారం జరిగిన ముస్లింల ఆత్మీయ సమావేశంలో టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడును కలిసిన ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి

## విద్యుత్‌తీగలు తగలి గడ్డిలోడ్ ట్రాక్టర్ దగ్ధం

**అనంతసాగరం, ఏప్రిల్ 28:** ఆమనిచిరివేళ్ల సమీపంలో ఆదివారం గడ్డిలోడుతో వెళ్తున్న ట్రాక్టర్‌కు విద్యుత్ తీగలు తగలి మంటలు చెలరేగాయి. వెంగంపల్లి నుంచి మర్రిపాడుకు వెళ్తున్న క్రమంలో ఈ ప్రమాదం చోటుచేసుకొంది. విషయం గుర్తించిన డ్రైవర్ మాల్యాద్రి అప్రమత్తమై గడ్డిని అన్‌లోడ్ చేసే ప్రయత్నం చేయగా మంటలతో ఉన్నా గడ్డి అతనిపై పడడంతో గాయా లైయ్యాయి. స్థానికులు అతన్ని 108 వాహనంలో ఆత్మకూరు జిల్లా వైద్యశాలకు తరలించారు.



మంటల్లో కాలుతున్న ట్రాక్టర్

## వడదెబ్బకు గురై ఆటోడ్రైవర్ మృతి

**మనుబోలు, ఏప్రిల్ 28:** వడదెబ్బకు గురై మండలంలోని యాచవరం గ్రామానికి చెందిన ఆటోడ్రైవర్ బండి సురేష్ (46) ఆదివారం మృతిచెందాడు. ప్యాసింజర్ ఆటో నడుపుకుంటూ జీవనం సాగించే సురేష్ బాడుగకు వెళ్ళి వడదెబ్బకు గురై ఇంటికి చేరుకున్నాడు. కొద్దిసేపటికి కుప్పకూలి మృతిచెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.



మృతి చెందిన బండి సురేష్

### గ్రంథాలయాల్లో నేటి నుంచి వేసవి తరగతులు

**నెల్లూరు (సాంస్కృతికం):** నగరంలో రేబాలవారివీధిలోని జిల్లా గ్రంథాలయ సంస్థతోపాటు జిల్లాలోని అన్ని గ్రంథాలయాల్లో సోమవారం నుంచి జూన్ 7వతేదీ వరకు వేసవి విజ్ఞాన తరగతులు జరుగుతాయని జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కుమార్ రాజా ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ తరగతుల్లో పుస్తక పఠనం, కథ చెప్పించడం, పేపర్ ఆర్ట్స్ డ్రామా, స్పోకెన్ ఇంగ్లీషు, కవితలు, సులువుగా గణితం, సంగీతం, డ్యాన్సు, భగవద్గీత శ్లోకాలు, చదరంగం, క్యారమ్స్ యోగా నేర్పుతామని తెలిపారు. ఈ శిక్షణకు విద్యార్థులు హాజరయ్యేలా తల్లిదండ్రులు చొరవ చూపాలని కోరారు.

### చికెన్ ధరలు

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్


| | కిలో |
|---|---|
| బాయిలర్ లైవ్ | 143 |
| లేయర్ లైవ్ | 93 |
| స్కిన్ చికెన్ | 254 |
| స్కిన్‌లెస్ | 284 |
| లేయర్ | 158 |

### బంగారం, వెండి ధరలు

బంగారం (22 క్యారెట్లు)

| | |
|---|---|
| ఒక గ్రాము ధర | రూ. 6878 |
| వెండి కిలో ధర | రూ. 83,500 |
| వెండి ఒక గ్రాము | రూ. 85.50 |




జాతీయ రహదారిపై ఎండమావి

# సమ్మర్ సలసల

ఎండలు మండిపోతున్నాయి. రోజురోజుకు ఉష్ణోగ్రతలు, వడగాడ్పులు పెరుగుతుండటంతో ప్రజలు అల్లాడిపోతున్నారు. అవసరమైన పనుల కోసం బయటకు వచ్చిన వారు నిప్పుల కొలిమిలో ప్రయాణిస్తున్నట్లు భావిస్తున్నారు. వేసవి తాపాన్ని తీర్చుకోవడానికి ఫ్రూట్ జ్యూస్‌లు, కూల్‌డ్రింక్ షాపులు, ఐస్‌క్రీమ్ పార్లర్లకు పరుగులు తీస్తున్నారు.





వేసవి తాపాన్ని తీర్చుకోవడానికి కూల్‌డ్రింక్ షాపు వద్ద గుమికూడిన జనం



ఫొటోలు : స్టాఫ్ ఫొటోగ్రాఫర్

## వైభవంగా ఏకాంతసేవ : ముగిసిన బ్రహ్మోత్సవాలు

**నెల్లూరు (సాంస్కృతికం), ఏప్రిల్ 28 :** మూలాపేటలోని రుక్మిణీ సత్యభామ సమేత వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాలు ఆదివారంతో ఘనంగా ముగిశాయి. చివరిరోజు ఉదయం తిరుమంజనం సేవలు, చక్ర స్నానం శాస్త్రోక్తంగా జరిగాయి. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రాత్రి పూలంగిసేవ, విశేష పూజలు, ఏకాంతసేవ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాలకు వీ గిరికృష్ణ, సంయుక్త, సన్నపురెడ్డి సుకన్య, సుధాకర్‌రెడ్డి, సుమున ఉభయకర్తలుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమాలను ఆలయ ఛైర్మన్ మజ్జిగ చంద్రమౌళిరెడ్డి, సహాయ కమిషనర్ ఈవో గిరికృష్ణ పర్యవేక్షించారు.



రుక్మిణీ సత్యభామ సమేత వేణుగోపాలస్వామికి స్నపన తిరుమంజనం

## వైభవంగా శ్రీరామ పట్టాభిషేకం



పట్టాభిషేకం అలంకరణలో సీతారాములు

నగరంలోని బాలాజీనగర్ త్యాగరాజస్వామి కల్యాణ మండపంలో ఆదివారం రాత్రి శ్రీరామ పట్టాభిషేకం వైభవంగా జరిగింది. సీతారామ మందిరంలో స్నపన తిరుమంజనం, హోమాలు, విశేష పూజలు జరిగాయి. అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా డాక్టర్ ఏవీఎస్ కృష్ణమోహన్, బాలత్రిపుర సుందరి, ఏవీఎస్ సాయి అభిలేష్, సాయిలక్ష్మి, లేఖన వ్యవహరించారు. సీతారామస్వామి మందిరం కమిటీ, వాకాటి నరసయ్య, త్యాగరాజ కల్యాణ మండపం కమిటీ పర్యవేక్షించాయి.

## మజ్జిగ చలివేంద్రం ప్రారంభం

**నెల్లూరు (వీఆర్సీ):** వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు ఖాజన వెంకట శేషయ్య ఆధ్వర్యంలో హైవే సమీపంలో భగత్‌సింగ్ కాలనీ వద్ద ఆదివారం మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేశారు. సంఘం సభ్యుల సహకారంతో చలివేంద్రాన్ని ప్రారంభించామని చెప్పారు. తొలిరోజు మజ్జిగ పంపిణీ చేశామని, ఇక నుంచి ప్రతిరోజూ మంచినీటిని అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి తల్లం సురేష్, కోశాధికారి ఏలూరి బాబు, ఉపాధ్యక్షుడు రఘురామయ్య మహిళా కమిటీ మహేశ్వరి, జయలక్ష్మి, రోహిణి, సురేష్, జనార్దన్, మోహన్ పాల్గొన్నారు.

## దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలి

**గూడూరు, ఏప్రిల్ 28:** విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని బెంగళూరుకు చెందిన అలయన్స్ వర్సిటీ చాన్సలర్ డాక్టర్ మధుకర్ అంగూర్ పిలుపునిచ్చారు. శనివారం రాత్రి స్థానిక ఆదిశంకర ఇంజనీరింగ్ కళాశాలలో 23వ వార్షికోత్సవాన్ని నిర్వహించారు. సినీగాయని గీతా మాధురి, జబర్దస్త్ ఫేం బుల్లెట్ భాస్కర్ తదితరులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమం ఆదివారం ఉదయం వరకు కొనసాగింది. ఈ సందర్భంగా మధుకర్ మాట్లాడుతూ విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకుని ఉపాధి అవకాశాలను మెరుగుపరుచుకోవాలన్నారు. విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ వంకి పెంచలయ్య మాట్లాడుతూ నాణ్యమైన సాంకేతిక విద్యను అందించాలనే లక్ష్యంతో విద్యాసంస్థలను స్థాపించామని చెప్పారు. తమ కళాశాలలో చదివిన ఎంతో మంది విద్యార్థులు నేడు ఉన్నత స్థానాల్లో ఉన్నారన్నారు. కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్ ధనుంజయ, వేణుమాధవ్, రాజయ్య, హరనాథ్, సురేష్, రవిచంద్ర, రామయ్య తదితరులు పాల్గొన్నారు.



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న గీతామాధురి, డాక్టర్ మధుకర్

## బాలికల ఆచూకీ లభ్యం

**నెల్లూరు (వీఆర్సీ), ఏప్రిల్ 28 :** మహిళ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోని బాలికా వసతి గృహం నుంచి మూడు రోజుల క్రితం అదృశ్యమైన ఇద్దరు బాలికల ఆచూకీని పోలీసులు కనుగొన్నారు. చిన్నారులు కనిపించకపోవడంపై వసతిగృహం అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వెతుకులాట ప్రారంభించారు. ఎట్టకేలకు జొన్న వాడ కామాక్షమ్మ ఆలయం సమీపంలో ఉన్నట్లు తెలుసుకుని బాలికలను వసతిగృహానికి తరలించామని జిల్లా బాలల సంరక్షణాధికారి సురేష్ తెలిపారు.

## హైవేపై లారీలో మంటలు

**నెల్లూరు(క్రైం), ఏప్రిల్ 28:** నగరంలోని జాతీయ రహదారిపై ఆగి ఉన్న లారీలో ఒక్కసారిగా మంటలు వ్యాపించాయి. వివరాల్లోకి ఇలా ఉన్నాయి.. గుంటూరు జిల్లా నుంచి ఆదివారం నెల్లూరుకు సిమెంటు లోడుతో ఓ లారీ బయలుదేరింది. మెడికవర్ వైద్యశాల సమీపంలో ఏ-1 హోటల్ వద్ద జాతీయ రహదారిపై డ్రైవర్ లారీని ఆపాడు. ఆగిఉన్న లారీలో బ్యాటరీ షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగాయి. ఇది గమనించిన డ్రైవర్ లారీలో నుంచి దిగి అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. ఫైర్ సిబ్బంది అక్కడికి చేరుకుని మంటలను అదుపు చేశారు. ఈ ఘటనలో లారీ క్యాబిన్ దగ్ధమైంది.

## వైసీపీ పాలనలో పేదలకు అన్యాయం : కేతంరెడ్డి

**నెల్లూరు (విద్య), ఏప్రిల్ 28 :** వైసీపీ ప్రభుత్వంలో పేదలు, దళితులు, బడుగుబలహీన వర్గాలకు తీవ్ర అన్యాయం జరిగిందని టీడీపీ నాయకుడు కేతంరెడ్డి వినోద్‌రెడ్డి అన్నారు. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ఎంపీ, నగర ఎమ్మెల్యే అభ్యర్థులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, పొంగూరు నారాయణకు మద్దతుగా ఆదివారం ఆయన 13వ డివిజన్‌లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. వైసీపీ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులను దారిమళ్లించి, దుర్వినియోగం చేసిందని విమర్శించారు.

## పెరిగిపోతున్న మానవహక్కుల ఉల్లంఘనలు

**నెల్లూరు (సాంస్కృతికం), ఏప్రిల్ 28 :** నేటి సమాజంలో మానవహక్కుల ఉల్లంఘనలు పెరిగిపోతున్నాయని, పేదలు, మధ్యతరగతి ప్రజలు బాధితులు అవుతున్నారని మాజీ కౌన్సిల ర్ పడవల సుధాకర్ అన్నారు. బాధితులకు మానవ హక్కుల సంఘం సభ్యులు అండగా ఉండాలని కోరారు. ఆదివారం మూలాపేటలో జరిగిన ఆల్‌ఇండియా హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ జిల్లా శాఖ ద్వితీయ వార్షికోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సభ్యులకు ఐడీ కార్డులు, నియామక పత్రాలు అందజేసి అభినందించారు. అసోసియేషన్ జిల్లా శాఖ అధ్యక్షుడు చౌహాన్ లక్ష్మణ సింగ్ మాట్లాడుతూ ఢిల్లీ ప్రధాన కార్యాలయంగా 1987లో నాటి భారత రాష్ట్రపతి జ్ఞానీ జైల్ సింగ్ ఈ సంఘాన్ని ప్రారంభించారని తెలిపారు. దేశంలో 860 రకాల మానవ హక్కులు ఉన్నాయని తెలిపారు. తాము ఆ హక్కుల పరిరక్షణ కోసం ప్రజలను చైతన్యం చేయడానికి, సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్యాట్రన్ వై రామచంద్రారెడ్డి పాల్గొన్నారు.

# సంక్షోభంలో వసతి గృహాలు

- ఏటా తగ్గుతున్న ప్రవేశాలు
- విద్యార్థులు లేక వెలవెలబోతున్న హాస్టళ్లు
- సౌకర్యాలు అంతంతమాత్రమే...
- నెలల తరబడి అందని కాస్మెటిక్ చార్జీలు
- విద్యార్థినులకూ ఇదే దుస్థితి

**నెల్లూరు(వీఆర్సీ) ఏప్రిల్ 28 :** ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలు(హాస్టళ్లు) సంక్షోభంలో పడ్డాయి. గతంలో ఒక్కో హాస్టల్‌లో 100 మంది వరకు విద్యార్థులు ఏటా ప్రవేశం పొందుతుండగా నేడు ఆ పరిస్థితి లేదు. ఎన్నో ఏళ్లనాడు కట్టిన హాస్టల్ భవనాలు నేడు శిథిలావస్థకు చేరాయి. అవి ఎప్పుడు కూలుతాయోనని విద్యార్థులు వాటిల్లో చేరేందుకు ఆసక్తి చూపడంలేదు. గ్రామీణ హాస్టళ్ల సంగతి అటుంచితే, నెల్లూరు నగరం కొండాయపాళెం గేటుసెంటర్‌లోని బాలుర వసతిగృహంలో ప్రస్తుతం 20లోపే విద్యార్థులున్నారు. గతంలో వందలాదిమందితో ఈ హాస్టల్ కళకళలాడేది. అదే ప్రాంతంలో ఉన్న కళాశాల బాలుర వసతిగృహంలో గతంలో 300 మందికి తగ్గకుండా విద్యార్థులు ఉండేవారు. ప్రస్తుతం అక్కడ 50 మందిలోపే ఉన్నారు.

2018లోఉమ్మడి నెల్లూరు జిల్లాలో బీసీ సంక్షేమ శాఖ వసతి గృహాలు 79 ఉండగా, వాటిల్లో 7,000 మంది బాల బాలికలు వసతి పొందేవారు. జిల్లా విభ జన జరిగాక 63 హాస్టళ్లు ఉండగా, విద్యార్థులు లేక ఐదు హాస్టళ్లు మూతపడ్డాయి. సాంఘిక సంక్షేమ శాఖ వసతిగృహాలు 71 ఉండగా, వాటిల్లో 4,365 మంది మాత్రమే ఉన్నారు. గతంలో ఆ హాస్టళ్లలో విద్యార్థుల సంఖ్య 8,000కు పైగానే ఉండేది. అంటే సగానికిపైగా తగ్గిపోయార న్నమాట. ప్రభుత్వ సంక్షేమ వసతిగృహాలను పూర్తిగా నిర్వీర్యం చేసేలా అధికారులు వాటిని పట్టించుకోవడంలేద నే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గత ప్రభుత్వ హయాం లో గిరిజన సంక్షేమ వసతిగృహాలను ప్రత్యేక గురుకులా లుగా మార్పు చేశారు. తాత్కాలిక భవనాలలో వాటిని ఏర్పాటు చేసినా నేటికీ నేటికీ శాశ్వత భవనాలను ఏర్పాటు చేయలేదు.



### బాలికల వసతిలోనూ అంతే..

జిల్లాలో సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహాలు 71 ఉండగా, వాటిలో బాలికలు 4,365 మంది ఉన్నారు. బీసీ సంక్షేమ వసతి గృహాలు 58 ఉండగా, వాటిల్లో 2,708 మంది ఉన్నారు. ఇక, గిరిజన వసతిగృహాల విషయానికి వస్తే ఆరు హాస్టళ్లలో 180 మంది ఉన్నారు. వీరికి కూడా ప్రభుత్వం సకాలంలో కాస్మెటిక్ చార్జీలు ఇవ్వనేలేదు. ఇలా ప్రభుత్వం హాస్టల్ విద్యార్థులను దగా చేస్తునందున ప్రవేశాలు తగ్గుతున్నాయని పలువురు అంటున్నారు.

### అందని కాస్మెటిక్ చార్జీలు

ప్రభుత్వం రోజువారీ మెనూతోపాటు ప్రతి నెలా విద్యార్థుల వ్యక్తిగత పరిశుభ్రతకు కాస్మెటిక్ చార్జీలను తరగతుల వారీగా అందిస్తుంది. ఇవి ఒక నెల రాకపోయినా మరుసటి నెలలో విద్యార్థులకు గతంలో అందించేవారు. ప్రస్తుతం ప్రభుత్వం వాటిని మొండిచేయి చూపించింది. దీంతో విద్యార్థులు తమ సొంత ఖర్చుతో ఇంటి నుంచే ప్రతినెలా కొబ్బరి నూనె, సబ్బులు తదితర సామగ్రి తెచ్చుకుంటున్నారు.

### వచ్చే ఏడాదైనా ఇస్తారా ?

వేసవి సెలవులు ఇచ్చిన నేపథ్యంలో విద్యార్థులు ఇళ్లకు వెళ్లిపోయారు. ఈ సంవత్సరం విద్యార్థులకు అందించాల్సినవి ఏవీ సకాలంలో అందించలేదు. వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభానికి కూడా ఇచ్చే పరిస్థితి కనిపించడంలేదు. 10వ తరగతి పరీక్షలు రాసి పాఠశాల విద్యా పూర్తి చేసుకున్న వారికి కూడా ఈ ఏడాది ప్రయోజనాలు ఏవీ అందలేదు. తొలి త్రైమాసికంలో అక్టోబరు నాటికి మాత్రమే ప్రభుత్వం కాస్మెటిక్ చార్జీలకు నిధులు విడుదల చేసి తల్లుల బ్యాంకు ఖాతా ల్లో వేసింది. బీసీ సంక్షేమ శాఖ విద్యార్థులకు డిసెంబ రు వరకు ఇటీవల నిధులు విడుదల చేసిందని సమాచారం. విద్యా సంవత్సరం పూర్తయినా అవి వారికి అందకపోవడం గమనార్హం.

# టీడీపీ ప్రభుత్వంలోనే ప్రశాంత జీవనం

**మాజీ మంత్రి పొంగూరు నారాయణ**

**నెల్లూరు (విద్య), ఏప్రిల్ 28 :** రాష్ట్రంలో జగన్ అరాచక పాలన భరించలేక టీడీపీ ప్రభుత్వంలోనే ప్రశాంతమైన జీవనం సాగుతుందని ప్రజలంతా తెలుగుదేశం పార్టీకి మద్దతు తెలుపుతున్నారని మాజీ మంత్రి, టీడీపీ నగర ఎమ్మెల్యే అభ్యర్థి పొంగూరు నారాయణ తెలిపారు. నగరంలోని 15, 16 డివిజన్లలో ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడంలో టీడీపీ ముందంజలో ఉంటుందని, అందరి అంచనాలకు అనుగుణంగా మంచి పాలన అందిస్తామని హామీ ఇచ్చారు. గతంలో టీడీపీ పాలనలో రూ.వందలకోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామని, వైసీపీ వచ్చాక అభివృద్ధి కుంటుపడిందని విమర్శించారు. మళ్లీ అధికారంలోకి వచ్చిన వెంటనే పనులన్నీ కూడా వేగవంతంగా పూర్తి చేస్తామన్నారు. నిలిచిపోయిన అభివృద్ధి పనులతోపాటు పేదలందరికీ పక్కా గృహాలు, యువతకు స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ వంటివి ఏర్పాటు చేస్తామని తెలిపారు. మే 13న జరిగే ఎన్నికల్లో ప్రజలందరూ సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.



బాలాజీనగర్‌లో జరిగిన రోడ్‌షోలో నారాయణ, కోటంరెడ్డికి గజమాలతో సత్కారం



ప్రచారంలో మహిళను ఓటు అభ్యర్థిస్తున్న పొంగూరు రమాదేవి

### టీడీపీలో చేరిన వైసీపీ నేతలు

బాలాజీనగర్ అన్నపూర్ణ అపార్ట్‌మెంట్ ప్రాంతంలో ఆదివారం వైసీపీకి చెందిన నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున టీడీపీలో చేరారు. టీడీపీ నాయకుడు కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరిన వారికి పొంగూరు నారాయణ కండువాలు కప్పి ఆహ్వానించారు. చంద్రబాబు పాలనలో రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్న నమ్మకంతో ప్రజలు పార్టీలో చేరడం శుభ పరిణామమన్నారు. అందరూ పార్టీ విజయానికి కృషి చేయాలని కోరారు. మద్దినేని శ్రీనివాసులు, నరసింహారావు, కోటేశ్వరరావు, మామిడాల రవికుమార్, ఫయాజ్, సిరాజ్, మిత్రబృందం పార్టీలో చేరారు.

### టీడీపీతోనే మహిళా సాధికారత

రాష్ట్రంలో మహిళల సాధికారత టీడీపీ ప్రభుత్వంలోనే సాధ్యమవుతుందని పొంగూరు నారాయణ సతీమణి రమాదేవి తెలిపారు. నగరంలోని 50వ డివిజన్‌లో ఆదివారం ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నగరంలో ఏ ప్రాంతానికి వెళ్లినా ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందన్నారు. మహిళలు సైతం చంద్రబాబు పాలన కోసం ఎదురు చూస్తున్నా రని చెప్పారు. రానున్న ఎన్నికల్లో ప్రజలంతా టీడీపీకి ఓటువేసి ఎమ్మెల్యేగా నారాయణను, ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని గెలపించాలని కోరారు.

# ఈ ఐదేళ్లు పడిన కష్టాలు చాలు

- టీడీపీ వస్తేనే ప్రజలకు మంచి
- రూరల్ అభ్యర్థి శ్రీధర్‌రెడ్డి

**నెల్లూరు రూరల్, ఏప్రిల్ 28 :** ప్రజలు గడిచిన ఐదేళ్లుగా వైసీపీ పాలనలో పడిన కష్టాలు చాలని, టీడీపీ అధికారంలోకి వస్తేనే మంచి జరుగుతుందని నెల్లూరు రూరల్ టీడీపీ అభ్యర్థి కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం 29, 30, 31 డివిజన్లలో రోడ్ షో నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వైసీపీ పాలనలో ఏ ఒక్క వర్గంకూడా బాగుపడింది లేదన్నారు. టీడీపీ ప్రభుత్వంలో దేశంలో ఏపీ మంచి రాష్ట్రంగా ఏర్పడి అన్ని రంగాలలో అగ్రగామిగా ఎదిగిందన్నారు. ప్రపంచమే ఏపీ వైపు చూసే పరిస్థితికి వచ్చిందని తెలిపారు. కానీ, జగన్ ముఖ్యమంత్రి అయ్యాక సంక్షేమంతోపాటు అభివృద్ధిని పూర్తిగా విస్మరించారని దుయ్యబట్టారు. పేదలకు అందచేసే రాయితీలకు మంగళంపాడి, వ్యవసాయ రంగాన్ని సైతం పట్టించుకోలేదని విమర్శించారు. చంద్రబాబు సీఎం అయితేనే రాష్ట్రానికి గత వైభవం వస్తుందని చెప్పారు. ఎన్డీఏ కూటమి ప్రకటించిన మేనిఫెస్టోను అన్ని వర్గాలకు న్యాయం చేసేలా రూపకల్పన చేశారన్నారు. ప్రజలు రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని వచ్చే నెల 13న సైకిల్ గుర్తుకు ఓటేయాలని అభ్యర్థించారు. కాగా, రూరల్ మండలంలోని కొత్తవెల్లంటి గ్రామానికి చెందిన కైపు నారపరెడ్డి, అశోక్‌రెడ్డి, పూర్ణసాయిరెడ్డి, తరుణ్, శావణ్‌కుమార్‌ను టీడీపీ నేత కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి నెల్లూరులోని కార్యాలయంలో కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.



రోడ్‌షోలో అభివాదం చేస్తున్న శ్రీధర్‌రెడ్డి



టీడీపీలోకి చేరిన వెల్లంటి గ్రామస్తులతో గిరిధర్‌రెడ్డి

■ లీడర్స్ వాయిస్

## పోలీసులూ..తీరు మార్చుకోండి

వైసీపీ నేతలు ముందస్తు ప్రణాళికతోనే మా ఎన్నికల ప్రచారాన్ని అడ్డుకోవడంతో పాటు అల్లర్లకు, దాడులకు తెగబడుతున్నారు.గిరిపురంలో కూడా పోలీసుల సమక్షంలోనే కూటమి అభ్యర్థుల ప్రచారాన్ని వైసీపీ నేతలు అడ్డుకుని దాడులకు పాల్పడ్డారు.అయినా టీడీపీ, జనసేన నేతలపై కేసులు పెట్టడం పోలీసుల పక్షపాతవైఖరికి నిదర్శనం. దాడులను అడ్డుకోవాల్సిన పోలీసులే ఇలా ఏకపక్షంగా వ్యవహరించడమేంటి?మరోసారి ఇలా జరిగితే న్యాయం కోసం ఎస్పీ కార్యాలయాన్ని ముట్టడిస్తాం. ఈసీ దృష్టికి తీసుకెళ్లి చర్యలకు పట్టుబడతాం.



- నరసింహ యాదవ్, టీడీపీ అధ్యక్షుడు

## జగన్ ఎంతకైనా తెగిస్తాడు

అధికారం కోసం రక్తసంబంధీకులనే అంతమొందించడంతో పాటు అన్న అరాచకాలను భరించలేక రోడ్లపైకి వచ్చిన సొంత చెల్లెళ్లను అసభ్యకరంగా మాట్లాడే సీఎం జగన్ అధికారంకోసం ఎంతకైనా తెగిస్తాడని ప్రజలు గ్రహించాలి.ఇచ్చిన మద్యపాన నిషేధం హామీని గాలికొదిలేసి కల్తీమద్యంతో ఎంతోమంది మృతికి కారకుడయ్యాడు జగన్.వైసీపీ ప్రభుత్వంలో ఇసుక, గంజాయి, భూ అక్రమణలు ఏ రీతిలో పెరిగాయో గుర్తించండి.కూటమి పార్టీల గెలుపుతోనే ఈ అరాచకాలు అంతమవుతాయి.



- కోడూరు బాలసుబ్రహ్మణ్యం, టీడీపీ నేత

## పుణ్యక్షేత్రాన్ని అవినీతికి అడ్డాగా మార్చేశారు

పవిత్ర పుణ్యక్షేత్రమైన తిరుపతిని గడిచిన ఐదేళ్ల కాలంలో వైసీపీ ప్రభుత్వం దోపిడీలకు, గూండాయిజానికి, అవినీతికి అడ్డాగా మార్చేసింది.ఆఖరుకు గంజాయి సేవించిన వైసీపీ అల్లరి మూకలు ఎన్నికల ప్రచారంలో ఎన్డీయే కూటమి నేతలను అడ్డుకోవడం, దాడులకు పాల్పడటం చూస్తుంటే తిరుపతిలో వైసీపీ నేతలు ఎంత దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారో అర్థమవుతోంది. ఈ సంస్కృతి మన తిరుపతికి ఎంత మాత్రం మంచిది కాదు.



- మబ్బు దేవనారాయణరెడ్డి, టీడీపీ నేత

## గంజాయికి అడ్డాగా తిరుపతి

తిరుపతి అంటే అందరికీ గుర్తొచ్చేది శ్రీవారి లడ్డూ . కానీ ఇప్పుడు తిరుపతి అంటే గంజాయికి అడ్డా అనేంత ఫేమస్ చేసిన ఘనత ఎమ్మెల్యే కరుణాకర రెడ్డి, ఆయన తనయుడు అభినయ్‌దే. రాజకీయ స్వలాభం, ఆదాయం కోసం గంజాయి వ్యాపార సామ్రాజ్యాన్ని నగరంలో విస్తరింపజేశారు. యువతను గంజాయి మత్తులోకి దించి ప్రతిపక్షాలపైకి ఆయుధాలుగా వినియోగిస్తూ అరాచకాలకు తెగబడుతున్నారు.



-ఎన్డీయే కూటమి నేతలు అజయ్‌కుమార్, చిన్నబాబు, సుభాషిణి



బస్సుపై నుంచి ప్రసంగిస్తున్న జగన్

# జగన్ నోట వినిపించని హామీల మాట



హెలిప్యాడ్‌లో జగన్‌ను కలవడానికి దూసుకొస్తున్న వలంటీర్ పెంచలయ్య

## ● నిరాశపడ్డ వైసీపీ నేతలు ● మండుటెండ భరించలేక మధ్యలోనే వెనుదిరిగిన జనం

వెంకటగిరి/వెంకటగిరి టౌన్, ఏప్రిల్ 28 : ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం వెంకటగిరికి వచ్చిన సీఎం జగన్మోహన్ రెడ్డి స్థానికంగా పలు సమస్యలకు సంబంధించి పరిష్కార హామీలు ఇస్తారని ఆశించిన వైసీపీ నాయకులతో పాటు జనానికి నిరాశే మిగిలింది. గత ఎన్నికల సమయంలో జగన్ హామీ ఇచ్చిన ఎస్‌ఎస్ కెనాల్ పూర్తి, ఆల్తూరుపాడు రిజర్వాయర్ పనులు ఏవీ కూడా పూర్తి కాలేదు.దీంతో మెట్ట ప్రాంత ప్రజలు సాగు, తాగునీరు కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితిలోనే వున్నారు. గత ఏడాది ఆగస్టులో వెంకటగిరి పర్యటనకు వచ్చిన సీఎం ఆల్తూరుపాడు రిజర్వాయర్ నిర్మాణం కోసం రూ. 530కోట్లు మంజూరు చేస్తున్నట్లు చెప్పినప్పటికీ అదింకా టీడీపీ వేసిన పునాదుల్లోనే ఉండడం గమనార్హం. ఎన్నికల సందర్భంగా వచ్చారు కాబట్టి వరాలిస్తారని ఎదురుచూసిన జనం అలాంటిదేమీ లేకపోవడంతో నిరాశపడ్డారు.స్థానిక ఎన్‌జేఆర్ సర్కిల్ వద్ద జరిగిన ప్రచార సభలో ఆయన పాల్గొన్నారు.ఉదయం నుంచే బారికేడ్లతో రోడ్డును పోలీసులు బ్లాక్ చేయడంతో వాహనాల రాకపోకలు స్తంభించాయి. కైవల్యానది, ఎన్‌జేఆర్ సర్కిల్, ఆర్టీసీ బస్టాండ్, క్రాస్ మీద వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడడంతో ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు.షెడ్యూల్ ప్రకారం 1.30గంటలకే రావాల్సిన జగన్ మధ్యాహ్నం 2గంటలకు కూడా రాకపోవడంతో చాలా మంది జనం ఎండకు తట్టుకోలేక వెనక్కి వెళ్లిపోయారు.2.30 గంటలకు వేదిక వద్దకు చేరుకున్న జగన్ 32నిమిషాలు మాట్లాడారు. కూటమి పార్టీలకు ఓట్లేస్తే సంక్షేమ పథకాలన్నీ ఆగిపోతాయంటూ జనాన్ని భయపెట్టే ప్రయత్నం చేశారు. ఆయన ప్రసంగిస్తుండగానే ఎండ దెబ్బ భరించలేక నెమ్మదిగా జనం తిరుగుముఖం పట్టారు.జగన్ మెప్పు పొందేందుకు స్థానిక వైసీపీ నేతలు చేసిన ప్రయత్నాలు వృధాగా మారాయి. మిట్టమధ్యాహ్నం 2.30గంటలకు సభ ప్రారంభం కావడంతో జనాలను పోగు చేసేందుకు తీవ్ర ఇబ్బంది పడాల్సి వచ్చింది. మద్యం, బిర్యానీ ప్యాకెట్లతో సీఎం వచ్చేవరకు సభకు సమీపంలో ఉంచగలిగారు కానీ సీఎం మాట్లాడుతున్న సమయంలో మాత్రం జనాలను ఆపలేకపోయారు.సీఎం సభకు రావాలని కౌన్సిలర్లు బలవంతపెట్టడంతో చాలా మంది అనారోగ్య పరిస్థితుల్లో ఉన్నప్పటికీ మండుటెండలో రావాల్సిన పరిస్థితి తలెత్తింది. 'సభ వద్ద కనిపించకపోతే పథకాలు కట్, మీ అంతు చూస్తాం, ఎండైనా రావాల్సిందే' అంటూ కొందరు వైసీపీ నేతలు బెదిరింపులకు దిగినట్టు సమాచారం.సభకు వచ్చిన వైసీపీ శ్రేణులతో, కిరాయి జనంతో సమీపంలోని మద్యం దుకాణాలు కిటకిటలాడాయి.ఎక్కడ పడితే చాలా మంది మద్యం సేవిస్తూ కనిపించారు. సీఎం తిరుగుప్రయాణమవుతున్న క్రమంలో హెలిప్యాడ్ వద్దకు డక్కిలి మండలం పెదయాచసముద్రం గ్రామ వలంటీరు కె.పెంచలయ్య దూసుకురావడం కలకలం రేపింది. గమనించిన సీఎం సెక్యూరిటీ సిబ్బంది అతడిని ఆపి హెలిప్యాడ్ నుంచి దూరంగా తీసుకొచ్చి బాంబ్‌స్క్వాడ్‌తో క్షుణ్ణంగా తనిఖీ చేశారు. విచారణలో తాను వలంటీరునని, సీఎంను కలవడానికి ప్రయత్నించానని చెప్పడంతో వదిలేశారు.



ట్రాఫిక్ ఆంక్షలతో స్తంభించిన ట్రాఫిక్



మద్యం దుకాణాల వద్ద వైసీపీ శ్రేణులు



బహిరంగంగానే మద్యం సేవిస్తున్న సభకొచ్చిన జనం

# మీ మేనిఫెస్టోల్లో మేమెక్కడ?

## ప్రశ్నిస్తున్న సెక్స్‌వర్కర్లు



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఫోరం సభ్యులు

తిరుపతి(కపిలతీర్థం), ఏప్రిల్ 28 : "అన్ని రాజకీయ పార్టీలనూ హెచ్చరిస్తున్నాం.. ఎన్నికల మేనిఫెస్టోల్లో మా సమస్యలు ప్రస్తావించి పరిష్కారానికి హామీ ఇవ్వాలి. లేనిపక్షంలో మా ఓట్లన్నీ నోటాకి వేసి నిరసన తెలుపుతాం"అని సెక్స్‌వర్కర్ల ప్రతినిధులు ప్రకటించారు. మానవ అక్రమ రవాణా బాధిత మహిళల ఫోరం సభ్యులు రజని, లక్ష్మీ, ప్రసన్న, శాంతి ఆదివారం విముక్తి సేవా సంస్థ ప్రతినిధి రామ్మోహన్‌తో కలిసి తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో మీడియాతో మాట్లాడారు. "బలవంతంగా సెక్సువర్కర్లుగా మమ్మల్ని మార్చారు. రాష్ట్రం విడిపోయిన తరువాత ఏ ప్రభుత్వమూ మా గురించి పట్టించుకోలేదు. గతంలో వేశ్య వృత్తిని వదిలేసినవారికి రేషన్‌కార్డు, ఆధార్‌కార్డు, ఇళ్లు అందించి సమాజంలో గౌరవంగా జీవించే దారి చూపేవారు. కానీ నేడు ఆ పరిస్థితి లేదు. జీవనోపాధి లేక రాష్ట్రంలో దాదాపు నాలుగు లక్షల మంది మా లాంటి వారు దుర్భర జీవితాలను గడుపుతున్నారు." అని కన్నీటితో తెలిపారు.తమ సమస్యలను గుర్తించి,భవిష్యత్తుకు దారి చూపే పార్టీలకే మా మద్దతు ఉంటుందని ప్రకటించారు.

## పోలింగ్ విధుల్లో 15,936 మంది

తిరుపతి(కలెక్టరేట్), ఏప్రిల్ 28: మే 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల పోలింగ్ విధుల్లో 15,936మంది ఉంటారని కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. ఎన్నికల పరిశీలకులు ఉజ్వల్‌కుమార్ ఘోష్, జ్యోతితో కలిసి కలెక్టరేట్‌లో ఆదివారం రాజకీయ పార్టీ నేతల సమక్షంలో పోలింగ్ సిబ్బంది రెండో దఫా ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. పోలింగ్ విధులు కేటాయించిన సిబ్బందికి తిరిగి మే2న శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. పోలింగ్ విధుల్లో పీవోలు 2,094, సహాయ పోలింగ్‌అధికారులు 2,094, ఇతర సిబ్బంది 8,376 ఉంటారని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా రాజకీయ పార్టీల నేతల సందేహాలను కలెక్టర్ నివృత్తి చేశారు. చంద్రగిరి నియోజకవర్గంలో భారీగా ఓటరు ఎపిక్‌కార్డులు గల్లంతయ్యాయని టీడీపీ మహిళా నేత పులివర్తి సుధారెడ్డి.. కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. తిరుపతి, చంద్రగిరి నియోజకవర్గాల్లో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి నాగరాజు కోరారు.

## నేటినుంచి అమల్లోకి ల్యాండ్ టైటిలింగ్ చట్టం

● పైలట్ ప్రాజెక్టుగా రేణిగుంట సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం

తిరుపతి(ఉపాధ్యాయనగర్), ఏప్రిల్ 28: ల్యాండ్ టైటిలింగ్ చట్టం సోమవారం నుంచి అమలు కానుంది. ఇందు కోసం పైలట్ ప్రాజెక్ట్‌గా రాష్ట్రవ్యాప్తంగా 16 సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలను ప్రభుత్వం ఎంపిక చేసింది. మన జిల్లాలో రేణిగుంట సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో నూతన విధానాన్ని అమలు చేయనున్నారు. ఇకపై ఏదైనా ఆస్తి రేణిగుంట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం పరిధిలో కొనుగోలుచేసి, రిజిస్ట్రేషన్ చేయించుకుంటే సంబంధిత కొనుగోలుదారులకు జిరాక్స్ పత్రాలు మాత్రమే జారీ అవుతాయి. గతంలో మాదిరిగా స్టాంపు పేపర్లు ఉండవు.

**నూతన విధానమిలా :** కంప్యూటర్‌లో సంబంధిత ఫారం నింపి రిజిస్ట్రేషన్‌కు పంపించాలి. ఆ ఫారంపై విక్రయదారులు, కొనుగోలుదారులతోపాటు సబ్‌రిజిస్ట్రార్ సంతకాలు పెట్టి, స్కాన్‌చేసి కొనుగోలుదారులకు ఈ-మెయిల్‌కు లేదా వాట్సప్‌కు పంపిస్తారు. ఈ-మెయిల్‌కు వచ్చిన పత్రాలను ప్రింట్ తీసుకుంటే వచ్చే ఇకపై అవే ఆస్తికి సంబంధించిన హక్కు పత్రాలు కానున్నాయి. 15 రోజుల తర్వాత ఈ విధానాన్ని రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయనున్నారు. ఈ విధానం మోసగాళ్లకు వరంలా మారుతుందని ఎంతమంది వ్యతిరేకించినా రాష్ట్ర ప్రభుత్వం ముందుకే వెళ్లడం గమనార్హం.

## బ్యాంకు అకౌంట్లలోకి 'పింఛన్ల' జమ

● ఖాతా లేనివారికి ఇంటి వద్దే నగదు పంపిణీ

● సచివాలయాలకు ఎవరూ రానవసరం లేదు: కలెక్టర్

తిరుపతి(కలెక్టరేట్), ఏప్రిల్ 28: సామాజిక భద్రతా పింఛన్లను బుధవారం నుంచి లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలకే జమ చేస్తారని కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. బ్యాంకు ఖాతా లేని వారికి, డీబీటీ (డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్) ఫెయిల్ అయిన వారికి ఇంటి వద్దే గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది ద్వారా నగదు పంపిణీ చేయనున్నట్లు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. పింఛన్ల కోసం ఎవరూ సచివాలయాల వద్దకు రావాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. మే ఒకటి నుంచి మూడో తేదీ సాయంత్రంలోపు పింఛన్ల పంపిణీ పూర్తి చేసేలా ఏర్పాట్లు చేసుకోవాలని ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు.

## ఏపీ సెట్‌కు 82 శాతం హాజరు

తిరుపతి (విశ్వవిద్యాలయాలు), ఏప్రిల్ 28: తిరుపతిలో నిర్వహించిన ఏపీసెట్‌కు 82 శాతం మంది విద్యార్థులు హాజరయ్యారు. 4073మంది దరఖాస్తు చేసుకోగా, 3365 మంది పరీక్ష రాశారు. ఎస్వీయూ, పద్మావతి మహిళా వర్సిటీలతోపాటు ఎస్వీ, పద్మావతి కాలేజీ కేంద్రాల్లో పరీక్షలు జరగ్గా.. ఎస్వీయూ అధికారులు పర్యవేక్షించారు. పరీక్షలు ప్రశాంతంగా ముగిసినట్టు ఎస్వీయూ మీడియా కో-ఆర్డినేటర్ పీసీ వెంకటేశ్వర్లు తెలిపారు.



పరీక్షలను పర్యవేక్షిస్తున్న అధికారులు

# జగన్ రెడ్డీ... నీ ఆటలిక సాగవు

## ● గుడితో పాటు లింగాన్నీ మింగే బియ్యపు రెడ్డి ● ఇసుక కింగ్ కిలివేటి సంజీవయ్య ● సూళ్లూరుపేట,రేణిగుంట సభల్లో బాలకృష్ణ





రేణిగుంట సభలో టీడీపీ, బీజేపీ అభ్యర్థులు, నేతలతో బాలకృష్ణ

రేణిగుంట , ఏప్రిల్ 28 : 'జగన్ రెడ్డీ ఇక నీ ఆటలు సాగవు. మొదలైన ఎన్నికల యుద్ధంలో ఓటమిని తట్టుకునేందుకు సిద్ధంగా ఉండు. నీ పొగరు అణిచే రోజు వచ్చింది. సునామీ యుద్ధం రాబోతుంది, అందరూ సిద్ధంగా ఉండండి. ఎన్డీఏ కూటమి విజయాన్ని ఆపే శక్తి ఎవరికీ లేదు' అని హిందూపురం ఎమ్మెల్యే, సినీ నటుడు నందమూరి బాలకృష్ణ స్పష్టం చేశారు. స్వర్ణాంధ్ర సాకార యాత్రలో భాగంగా ఆదివారం రాత్రి శ్రీకాళహస్తి నియోజకవర్గ పరిధిలోని రేణిగుంటలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు.'టీడీపీకి ఉన్న కార్యకర్తలు మరే పార్టీకి లేరు. ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఐదేళ్ల పాటు వైసీపీ దౌర్జన్యాలను ఎదుర్కొన్నారు. ఇక మంచి రోజులు వస్తాయి. అభివృద్ధికి, నీతినిజాయితీలకు మారుపేరైన బొజ్జల గోపాలకృష్ణారెడ్డి స్థానంలో శ్రీకాళహస్తి గుడి, గుడిలో లింగాన్ని మింగేవాళ్లను చూస్తున్నాం.భూ కబ్జాలతో పాటు ఉద్యోగాలు అమ్ముకోవడంలో బియ్యపు రెడ్డిది ప్రత్యేక బ్రాండు. జగన్ రౌడీ రాజ్యానికి నిదర్శనం శ్రీకాళహస్తిలో సుధీర్ రెడ్డిపై హత్యాయత్నం' అంటూ బాలకృష్ణ ధ్వజమెత్తారు.

### ఆలస్యానికి క్షమించండి

'రేణిగుంటకు రావడం ఆలస్యమైనందుకు క్షమించాలి. ఎక్కడికెళ్లినా మీ అభిమానంతో ఎక్కువ సమయం గడిపేలా చేస్తోంది. శ్రీకాళహస్తి, ఏర్పేడు, రేణిగుంటల్లో జనాన్ని చూస్తుంటే కూటమిని గెలిపించుకోవాలన్న మీ పట్టుదల, అకుంఠిత దీక్ష కనిపిస్తోంది.ఎక్కడ చూసినా.. సైకో పోవాలి.. సైకిల్ రావాలి అన్న నినాదాలే వినిపిస్తున్నాయి'అని బాలకృష్ణ చెప్పుకొచ్చారు. శ్రీకాళహస్తి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల సుధీర్ రెడ్డి, బీజేపీ ఎంపీ అభ్యర్థి వరప్రసాద రావు ఈ సందర్భంగా బాలకృష్ణకు 500రూపాయల నోట్లతో తయారు చేయించిన కిరీటం పెట్టి నాణేల మాల వేసి సత్కరించారు.చేతికి కత్తి అందించారు.కేంద్ర మాజీ మంత్రి పనబాక లక్ష్మి, మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీ నాయుడు, టీడీపీ నేతలు నరసింహ యాదవ్, శ్రీధర్ వర్మ, బీజేపీ నేత కోలా ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

### ఇటువంటి ఎమ్మెల్యే మీకు అవసరమా?

ఆదివారం సాయంత్రం సూళ్లూరుపేటకు వచ్చిన బాలకృష్ణ ప్రచార రథంపై వినాయకుడి గుడి నుంచి బాపూజీ వీధి గుండా ఆర్టీసీ బస్టాండు వరకు రోడ్‌షో నిర్వహించారు.ఈ సందర్భంగా బాలయ్యను పలువురు గజమాలలు,శాలువాలతో సత్కరించారు.ఆయన రాకముందే అభిమానులు, పార్టీ నాయకులు భారీగా చేరుకోవడంతో సూళ్లూరుపేటంతా జనసంద్రంగా మారింది.అనంతరం బస్టాండ్ వద్ద జరిగిన సభలో బాలకృష్ణ మాట్లాడారు. ఇక్కడి ఎమ్మెల్యే ఇసుకలో కింగ్ అంట... మైనింగ్‌లో తోపు అంట.. గ్రావెల్ కనిపిస్తే మాయం చేస్తాడంట.. దందాలు చేయడంతో డిగ్రీ పట్టా పొందాడంట... ఇటువంటి ఎమ్మెల్యే మీకు అవసరమా అంటూ ప్రజలను బాలకృష్ణ ప్రశ్నించారు.ప్రజల సమస్యలు పట్టని, అభివృద్ధి చేతకాని ఎమ్మెల్యేని ఇంటికి పంపాలంటూ పిలుపునిచ్చారు. బెదిరించి బ్లాక్‌మెయిల్ చేసి డబ్బులు దోచేయడం ప్రవృత్తిగా పెట్టుకున్నాడని దుయ్యబట్టారు.కరోనా సమయంలో మాస్క్ అడిగిన పాపానికి దళిత డాక్టర్ సుధాకర్‌ను మానసికంగా వేధించి ఆత్మహత్య చేసుకునేలా ప్రేరేపించిన ఈ ప్రభుత్వాన్ని ఎమ్మెల్యే ప్రశ్నించకపోవడం దురదృష్టకరమన్నారు. రాబోయే ఎన్నికలు ఎంతో ప్రతిష్ఠాత్మకమని టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నెలవల విజయశ్రీకి,బీజేపీ ఎంపీ అభ్యర్థి వెలగపల్లి వరప్రసాదరావుకు ఓటువేసి జగన్ అవినీతి పాలనకు చమరగీతం పాడాలని పిలుపునిచ్చారు. మాజీ కేంద్ర మంత్రి పనబాక లక్ష్మి, మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం, మాజీ ఎమ్మెల్యే పరసారత్నం,టీడీపీ తిరుపతి పార్లమెంటు అధ్యక్షుడు నరసింహయాదవ్, కార్యదర్శి వేనాటి సతీష్‌రెడ్డి,నాయకులు కొండేపాటి గంగాప్రసాద్, తిరుమూరు సుధాకర్‌రెడ్డి, జనసేన నాయకుడు ఉయ్యాల ప్రవీణ్, బీజేపీ నాయకులు ఆరణి విజయభాస్కర రెడ్డి, ఆదినారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు. - సూళ్లూరుపేట



సూళ్లూరుపేట సభలో కూటమి పార్టీల అభ్యర్థులతో బాలకృష్ణ

# ఒమే.. లచ్చిమీ జగనాలు సేతులెత్తేశాడు !

• పింఛన్ పెంచేది నాలుగేళ్లకంట • అదీ రెండొందల యాభైయేనంట...

ఒమే లచ్చిమీ జగనాలు చేతులెత్తేశాడు.. ఏందిమే ఎంకమ్మా నువ్వు అనేది... నాకు అద్దమే కాలేదుమే... నువ్వు టీవీ సూడ్లే... సూడలేదుమే... ఏంది సెప్పరాదా... ఇప్పుడు ఓట్లెచ్చన్లు జరగుతుల్లే.. అందుకు నేను మళ్లా సీఎం అయితే ఏమేమి సేస్తాడో సెప్పాడే... ఏమి సెప్పిండు ఎంకమ్మ... అదేనే మనకి ఇప్పుడు నెలనెలా ఇచ్చే మూడేల పింఛను ఇంకో మూడేళ్లు మూడేలేనంట... మూడేళ్ల తర్వాత నాలుగో పేడు అంటే 2028లో రెండొందలయాభై పెంచతాడంట... ఆ మరుసటి ఏడాది ఇంకొక రెండందల యాభై పెంచి మూడేలైదొందలు సేస్తాడంటమే... ఇదేంది మే ఎంకమ్మా కొంపముంచాడే జగనాలు.. సెందరబాబు సీఎం అవగానే నాలుగేలు సేస్తానన్నే... అదీ ఈ నెలతోటి లెక్కుంటగదమే... అదే అచ్చప్పా నేను సేప్పేది... జగనాలు సేతులెత్తాడని గదా నేను అనింది... ఊరికినే అన్నానంటమే... నీ పాసుగాల ఇదేందిమే ఇది సెందరబాబు నాలుగేలంటే జగనాలు ఐదేలంటాడనుకుంటే... మూడేలే అంటే ఎట్టమే... ఎంకమ్మ ఎక్కడ సెప్పాడుమే... అమరావతిలో అంట ఆయన ఇంట్లో ఈ రోజు మళ్లా సీఎం ఐతే ఇది సేస్తా... అది సేస్తా పెజలకి అని సెప్పాడుమే... ఇంకేమి సెప్పాడు ఎంకమ్మా... అదే సదువుకేనూ పిలకాయలకి ఇంటికొకరికి పదమూడువేలిస్తున్నిల్లే అది పదేనేలు సేస్తానన్నాడు... అదేందిమే సెందరబాబు ఇంట్లో ఎంతమంది పిలకాయలు సదువుకుంటే అంతమందికీ ఒక్కొక్కరికి పదేనేలుల ఏస్తానన్నే.. అదేనే నేను ఎందుకు సెప్పినాననుకుంటున్నావా... జగనాలు సేతులెత్తేశాడనే ఇందుకే లచ్చప్పా... ఒమే ఏందిమే ఇదా... ఇట్టా ఎందుకు సెప్పాడుమే... డబ్బులు లేవంట... అందుకంటమే... మరి సెందరబాబు ఎట్టిస్తానన్నాడుమే.. డబ్బులేకపోతే... సెందరబాబు కంప్యూటరు కంపెనీలు... కార్లకంపెనీలు లాంటివి ఇక్కడి తెప్పించి డబ్బులు సంపాయిస్తాడంటమే... ఆ డబ్బులు మనలాంటి పేదోళ్ళకి పంచతాడంట.. అదేమే మొన్న టీడీపోళ్లు

మా ఇంట్లో ఒక కాగితం ఇచ్చారుమే... అది నా మనవడి చేత సదివిచ్చా... ఏందో సంవచ్చరానికి మూడు గేసు సిలిండర్లంట... ఎర్రబస్సెక్కితే ఆడోళ్ళు డబ్బులు ఇయ్యబల్లేదంట... మా కోడలు వయసోళ్ళకి నెలకి పదేనొందలు ఇస్తారంట కదమే... అవునే లచ్చప్పా... దాని పేరేందో నాకు నోరుతిరగలేదే... ఉండే మా మనవడిని పిలిసి అడగతా ఉండు... ఒరే మనవడా ఇట్రా... ఏందవ్వా... మొన్న టీడీపోళ్లు మనింట్లో కాగితమిచ్చారు కద నాయనా... దాని పేరేంటి.. ఓ అదా బాబుష్యూరిటీ... భవిష్యత్తుకు గ్యారెంటీ అవ్వా... అదేనే దాంట్లో ఇయ్యన్నీ రాసున్నాయే మా మనవడు సదివితే ఇన్నా... అయితే ఏంది మందల ఎంకమ్మ... అదేనే జగనాలు సెప్పింది ఏమీ నచ్చలేదే... ఈ సారి ఓట్లెలచ్చన్లో మనకి మేలు చేస్తానని సెపతుండాడుకదా... అందుకే లచ్చప్పా... నేనైతే సెందరబాబుకే ఓటేద్దామనుకుంటు న్నానే... అంతేకదంటే ఎంకమ్మ నాలుగేళ్ళకి రెండొందల యాభై పింఛిను పెంచేదేంటే మరీను ఉప్పుపొప్పు పెరిగిపోయి మనలాంటి ముసలోళ్లకు ఇళ్లు గడిసేదే కట్టంగా ఉంటే... నేను కూడా నా ఓటు సైకిలికేస్తానే ఎంకమ్మా... జలదంకి మండలం బ్రాహ్మణక్రాకలో ఓ ఇంటి ముందు అరుగు పై చేతి కర్ర ఊతతో ఉన్న ఇద్దరు వృద్ధ మహిళల మధ్య జరిగిన చర్చ ఇది.

- జలదంకి







## పెద్దమాట

# మాటిస్తే.. ఓటేసేవాళ్లం !



అప్పట్లో మాట ఇచ్చిన వారికే ఓటు వేసేవాళ్లం. 83 ఏళ్ల వయసులో ఈ సారీ కూడా ఓటు వేసేందుకు సిద్ధంగా ఉన్నా. అప్పట్లో ప్రచారం తక్కువే. గ్రామానికి ఒకరు వచ్చి చెప్పి వెళ్లేవారు. డబ్బుల పంపిణీ ఉండేది కాదు. ఎన్నికల్లో ఘర్షణల్లేవు. మనస్పర్థలు లేవు. నడుచుకుంటూ వెళ్లి పోలింగ్ కేంద్రంలో ఓటు వేసి వచ్చేవాళ్లం.

- ఎండీ ఉస్మాన్‌అలీ, రిటైర్డ్ పీఈటీ, ఉదయగిరి రూరల్

# సిరా కో చరిత్ర !

తెలుసుకుందాం

పోలింగ్‌రోజు ఓటు వేశామని తెలియచేసేందుకు గుర్తుగా ఎడమ చేతివేలి గోరుపై సిరా గుర్తు పెడతారు. ఒకసారి ఓటు వేసిన వ్యక్తి మరోసారి ఎక్కడా ఓటు వేయడానికి అవకాశం లేకుండా ఈ సిరా గుర్తు పనిచేస్తుంది. వారం పది రోజుల వరకు ఇది చెరగకుండా ఉంటుంది. ఇందుకు కారణం 7.25 శాతం సిల్వర్ నైట్రేట్ ఉండడమే. కర్ణాటక రాష్ట్రంలోని మైసూర్‌లో ఈ సిరాను తయారు చేస్తారు. మైసూర్ మహారాజ్ నల్వాడి కృష్ణవడయార్ స్థాపించిన సిరా కర్మాగారాన్ని తరువాత ఆ రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకుంది. తొలిసారిగా 1962 ఎన్నికల్లో ఈ సిరాను వినియోగించగా ఫలితాలు మెరుగ్గా వచ్చాయి. అప్పట్నుంచి ప్రతి ఎన్నికల్లో ఈ సిరాను వినియోగిస్తున్నారు. - ఉదయగిరిరూరల్




సీఎం జగన్ ఎన్ని సార్లు బటన్ నొక్కినా పేద, మధ్యతరగతి కుటుంబాలు బతుకు బండి లాగడానికి ఎంతో ఆయాసపడుతున్నాయంటే... ? అందుకు ప్రధాన కారణం పెరిగిన నిత్యావసరాల ధరలే. కంటికి కనిపించని విధంగా, పెద్దనష్టంగా భావించని విధంగా ప్రతి కుటుంబంపై ఉప్పు..పప్పు.. బియ్యం.. బెల్లం.. కొనుగోళ్లలో నెలకు వెయ్యి రూపాయల వరకు అదనపు భారం పడింది. జిల్లా మొత్తంపై ఈ భారాన్ని లెక్కకడితే ఏటా రూ. 800 కోట్ల అదనపుభారం జనంపై పడింది. ఈ ఐదేళ్ల కాలంలో రూ. 4వేల కోట్ల వరకు అదనంగా ఖర్చు చేయాల్సి వచ్చింది.

- నెల్లూరు, (ఆంధ్రజ్యోతి)

• ధరల పెరుగుదలపై సామాన్యుల రుసరుసలు
• ఐదేళ్లలో ఆకాశాన్నంటిన నిత్యావసరాలు
• 2019తో పోల్చితే ఏటా రూ.800 కోట్ల భారం
• జగనన్న పాలనలో ఏం కొని.. ఏం తింటాం !

# ధరల దరువు.. బతుకు బరువు

జిల్లాలో 8లక్షల కుటుంబాలు ఉన్నాయి. అన్ని కుటుంబాల పరిస్థితి కూడా ఇంతే. పేద, ధనిక తేడా లేకుండా ప్రతి కుటుంబంపై ఈ ధరల పీడన ఒకేలా కొనసాగుతుంది. ప్రతి కుటుంబంపై సభ్యుల సంఖ్య ఆధారంగా ఏడాదికి రూ. 10 నుంచి రూ.15వేల వరకు అదనపు భారం పడింది. ఈ లెక్కన 2019- 2024కు పెరిగిన నిత్యావసరాల ధరల రూపంలో జిల్లా పరిధిలోని మొత్తం కుటుంబాలపై పడిన భారం లెక్కకడితే సుమారుగా ఏడాదికి (రూ.10వేలు చొప్పున) 800 కోట్ల రూపాయలు పెరిగిన ధరల రూపంలో ప్రజలు నష్టపోయారు. ఈ ఐదేళ్ల కాలానికి లెక్కకడితే ధరల నియంత్రణలో ప్రభుత్వ వైఫల్యం కారణంగా ప్రజలు సుమారుగా రూ. 4వేల కోట్ల వరకు అదనపు భారం మోయాల్సి వచ్చింది.

● ఓనుగంటి కిషోర్. ఇతనిది మధ్యతరగతి కుటుంబం. నెల్లూరు బాలాజీనగర్‌లో ఉంటున్నాడు. అమ్మా, నాన్న, భార్యతో కలిపి మొత్తం నలుగురు సభ్యులున్నారు. 2019 ధరలతో పోల్చితే నిత్యావసరాల ధరలు విపరీతంగా పెరిగిపోయాయని అంటున్నాడు. నెలకు పది వేల వరకు అదనపు ఖర్చు అవుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేశాడు. పెరిగిన తన కుటుంబ వ్యయాన్ని ఇలా లెక్కకట్టి వివరించాడు. కుటుంబానికి నెలకు 30 కిలోల బియ్యం అవసరం. 2019లో సోనా మసూరా కిలో రూ.47. ఇప్పుడు రూ. 60. ఒక్క బియ్యంపైనే రూ. 490 పెరిగింది. నెలకు కిలో కందిపప్పు వినియోగిస్తారు. 2019లో కిలో రూ. 87. ఇప్పుడు 180. తేడా 93 రూపాయలు. శనగపప్పు కిలో ధర అప్పట్లో 69 రూపాయలు. ఇప్పుడు రూ. 103. నెలకు 500 గ్రాములు వాడుతారు. దీనిపై రూ. 18లు అదనపు భారం. పెసరపప్పు అర కిలో. అప్పటికి ఇప్పటికి దీనిపై అదనపు భారం రూ. 20. మినపప్పు నెలకు కిలో. అప్పట్లో కిలో రూ.80. ఇప్పుడు రూ. 133. దీనిపై అదనపు భారం 57 రూపాయలు. పల్లీలు అప్పట్లో కిలో రూ. 80. ఇప్పుడు రూ. 137. నెల అవసరం కిలో. దానిపై అదనపు భారం రూ.50. ఉల్లి అప్పట్లో రూ.16. ఇప్పుడు రూ.30. నెలకు ఐదు కిలోలకు 75రూపాయలు అదనపు భారం. వేరుశనగనూనె అప్పుడు రూ.112. ఇప్పుడు రూ. 175. నెలకు ఖర్చు రెండు లీటర్లు. దీనిపై భారం 126రూపాయలు. చింతపండు అప్పుడు రూ. 113. ఇప్పుడు రూ.215. నెలకు అర కిలో అవసరం. దీనిపై అదనపు భారం రూ.40లు. చక్కెరపై అదనపు భారం మరో 15 రూ పాయలు. 2019కి ఇప్పటికి పెరిగిన ధరల ప్రకారం ఆ కుటుంబ ఆహార సరుకు లపై నెలకు పడిన అదనపు భారం 858 రూపాయలు. సంవత్సరానికి రూ. 10,300.




| కిలో | 2019లో ధర రూపాయల్లో | 2024లో ధర రూపాయల్లో |
|---|---|---|
| సోనామసూరి | 47 | 60 |
| కందిపప్పు | 87 | 180 |
| శనగపప్పు | 69 | 103 |
| పెసరపప్పు | 87 | 123 |
| మినపప్పు | 80 | 137 |
| పల్లీలు | 80 | 133 |
| ఉల్లిపాయలు | 16 | 30 |
| వేరుశనగ నూనె | 112 | 175 |
| పామాయిల్ | 68 | 103 |
| సన్‌ఫ్లవర్ ఆయిల్ | 90 | 120 |
| చింతపండు | 133 | 215 |
| పంచదార | 39 | 46 |
| బెల్లం | 48 | 65 |

## ఏం కొనేటట్టులేదు..



ఇప్పట్లో డబ్బులకు తగ్గట్టు సరుకులు రావడం లేదు. ఏం కొనాలన్నా భయమేస్తుంది. ధరల దెబ్బకి దిమ్మతిరిగిపోతుంది. అంగట్లో సరుకుల ధరలు రోజురోజుకు పెంచుకుంటూ పోతున్నారే తప్ప వాటిని తగ్గించే వారే కనిపించడం లేదు. ఇలాగైతే ఏం తినాలి..? ఎలా బతకాలి..?

- మల్లి జయమ్మ, వావిలేటిపాడు



## నిత్యావసరాల ధరలు పైపైకి... సామాన్యుల జీవనం ఎలా ?

నిత్యావసరాల ధరలు పైపైకి పోవటంతో సామాన్య కుటుంబాలు జీవనం సాగించడం కష్టంగా మారింది. కందిపప్పు, పెసరపప్పు, మినపప్పు, వేరుశనగపప్పుల ధరలు ఇటీవల కిలోకు రూ.10 నుంచి రూ.20ల వరకు పెరిగాయి. గతంలో రేషన్ షాపుల ద్వారా సబ్సిడీపై కందిపప్పు ఇస్తుండటంతో సామాన్యులకు కొంత వెసులు బాటు ఉండేది. కానీ ఇప్పుడు కందిపప్పు ఇవ్వకపోవటంతో మండుతున్న ధరలకు పప్పులు కొని కుటుంబ జీవనం సాగించటం ఎంతో భారమైంది.

- మాదాల గోవిందమ్మ, ఇందిరమ్మ కాలనీ, కావలి



## ఇంతటి ధరలు నేనెప్పుడూ చూడలేదు...

నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగాయి. భారమైనా భరించక తప్పడంలేదు. నా జీవితంలో ఇంతటి ధరలు మునుపెన్నడూ చూడలేదు. కూలీనాలీ చేసుకుని బతికేటోళ్లం. మునుపు రూ.1,500లకు నెల సరుకులు వచ్చే యి. నేడు రూ.4000కు పైగా ఖర్చు అవుతుంది. బియ్యంబస్తా రూ.700 ఉండేది. నేడు రూ.1300 పలుకుతోంది. చింతపండు, ఉప్పు, పప్పు, నూనె, పప్పుదినుసులు, కూరగాయలు ధరలు పేదలకు అందుబాటులో లేవు. చేసేదిలేక సరుకుల కొనుగోళ్లు తగ్గించుకుని పొదుపుగా వాడుకుంటున్నాం.

- పీ ఎస్తారమ్మ, ముసునూరు, కావలి



## నిత్యావసరాల ధరలు అమాంతంగా పెరిగాయి

ఇంట్లోకి వాడుకునే నిత్యావసరాల ధరలు అమాంతంగా పెరిగిపోయాయి. ఏదీ ఎప్పుడు పెరుగుతుందో కూడా అర్థం కావడం లేదు. సరు కుల కోసం దుకాణానికి వెళ్తే అన్నీ పెరిగిన ధరలే కనిపిస్తున్నాయి. ఒక్కటి కూడా తగ్గినట్టు ఈ మధ్య కాలంలో నేను చూడలేదు.

-ఈగ చెంచమ్మ, ధనలక్ష్మీపురం



## ప్రభుత్వం విఫలం..

నిత్యావసరాల ధరలను నియంత్రించడంలో ప్రభుత్వం విఫలమైంది. అందుకు ధరలు పెరుగుదలే నిదర్శనం. పేద, మధ్యతరగతి కుటుంబాలకు బియ్యంతోపాటు పంచదార, కందిపప్పు, నూనెను ప్రభుత్వమే రేషన్ దుకాణాల ద్వారా పంపిణీ చేయాలి.

- సురేష్, సీఐటీయూ నాయుకులు, సంగం



## ధరలు నియంత్రించాలి

పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలను ప్రభుత్వమే నియంత్రించాలి. సామాన్యులకు అందనంత ఎత్తుకు ధర లు పెరిగాయి. ధరలు నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి.

- పెంచలమ్మ, గృహిణి, సంగం

## జాబితాల్లో పేర్లున్నా...

# జాడ లేని ఓటర్లు

• ఆచూకీ కోసం నేతల అగచాట్లు

వెతుకులాట

ఓటర్ల జాబితాలో పేర్లు ఉన్నా, స్థానికంగా వారు కనిపించకపోవడంతో ఆచూకీ కోసం ప్రధాన రాజకీయపార్టీల నేతలు అగచాట్లు పడుతున్నారు. ఆయా పార్టీలలోని వార్డు ఇన్‌చార్జిలు, బూత్ కన్వీనర్లు, బూత్ ఏజెంట్ల ద్వారా కావలిలో ఇంటింటికి తిరిగి ఓటర్ల వివరాలు సేకరిస్తున్నారు. జాబితాలో ఉన్న ఓటర్లు స్థానికంగా ఎంత మంది ఉన్నారు... ఇతర ప్రాంతాల్లో ఎక్కడెక్కడ ఉన్నారు... వారిని ఎలా రప్పించాలి...? తదితర అంశాలపై దృష్టి పెట్టారు. పలు వార్డుల్లో 50 నుంచి 100 మంది వరకు వలస ఓటర్లు ఉన్నట్లు గుర్తించారు. గతంలో బీఎల్వోలు ఇంటింటికి తిరిగి ఎక్కడ నివాసం ఉంటున్నారో అక్కడ వారి ఓట్లను చేర్చాలని అధికారులు చెప్పినా, అది అమలు కాలేదు. అయితే అలాంటి ఓటర్లకు బీఎల్వోలు స్లిప్‌లు ఎలా ఇస్తారో అంతుబట్టడం లేదు. అయితే ఇందువల్ల అసలు ఓటర్ల స్థానంలో దొంగ ఓట్లు పడే అవకాశాలు ఉన్నాయి. అలాగే ఇతర రాష్ట్రాలు, పట్టణాల్లో ఉన్న వలస ఓటర్లను రప్పించేందుకు లింగసముద్రంలోని రాజకీయ నేతలు ఇప్పటి నుంచే ప్రయత్నాలు మొదలెట్టారు.ఇందుకోసం మండలంలోని గ్రామాల నేతలను లింగసముద్రంలోని పార్టీ కార్యాలయానికి రప్పించి తాజా ఓటర్ల జాబితాలో ఉన్న వలస ఓటర్లను గుర్తిస్తున్నారు. బెంగళూరు, చెన్నై, ముంబై, హైదరాబాద్‌లలో ఉన్న వలస ఓటర్లతో పాటు మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల్లో వడ్డీ వ్యాపారానికి వెళ్లిన వారిని కూడా రప్పించేందుకు జాబితా ను సిద్ధం చేస్తున్నారు. వారికి వీలైతే బస్సులు ఏర్పా టు చేయడం కానీ, లేదా ఫోన్లు చేసి, ఫోన్‌పే ద్వారా రానుపోను, ఖర్చులకు డబ్బులు పంపించి రప్పించేం దుకు ప్రయత్నాలు మొదలెట్టారు. ఈ ఎన్నికల్లో ప్రతి ఓటు కీలకం కావడంతో వలస ఓట్లకు పాధాన్యం ఏర్పడింది.



- కావలి/ లింగసముద్రం

## ప్రచారంలో అభ్యర్థులు, నేతల ఆపసోపాలు

### తిరగకుంటే జరిగే నష్టాన్ని తలుచుకోని ఒకటే పరుగులు

ఎన్నికల ప్రచారం పూర్తిచేసేందుకు సమయం దగ్గర పడుతోంది. ఏ గ్రామంలో పర్యటించకుంటే అక్కడ పరిస్థితి ఎలా మారుతుందో నని అభ్యర్థులు ఆయా గ్రామాలకు పర్యటన ఖరారు చేస్తున్నారు. మరో వైపు ఎండలు రోజు రోజుకు విజృంభిస్తున్నా యి. అయినా సరే తప్పనిసరి పరిస్థితుల్లో గ్రామాల పర్యటనను ముమ్మరం చేస్తున్నారు. ఆయా గ్రామాలకు చెందిన కార్యకర్తలు చెప్పిన సమయానికే వెళ్లాల్సి వస్తున్నది. రాత్రివేళ ప్రచారం చేద్దామంటే 10 గంటలు దాటాక నిబంధనలు అంగీకరించవు. దీంతో 9.30గంటలకే పర్యటనలు ముగించాలి. పగలు ప్రచారమంటే ఎండదెబ్బకు అభ్యర్థులు హడలిపోతున్నారు. ప్రచార వాహనాలు, ఓపెన్‌టాపు జీబులు కావడంతో ఎండతీవ్రతకు అభ్యర్థులు నానా తంటాలు పడుతున్నారు. ఏ గ్రామానికి ప్రచారానికి వెళ్లినా మహిళలు తిలకం దిద్దుతూ మంగళహారతులు ఇస్తున్నారు. దీంతో ఎండవేడికితోడు మంటను ఓర్చుకుంటూ ప్రచారం సాగిస్తున్నారు. మధ్యాహ్నం ప్రచారానికి పార్టీ కార్యక్రమాల్లో కానీ కార్యకర్తలు, నాయకులు ఎవరూ కనిపించడం లేదు. సాయంత్రం 4గంటలు దాటాక మాత్రమే పర్యటనలు ప్రారంభిస్తున్నారు.

- ఆత్మకూరు

బాబోయ్. సెగలు



# అటు మండే ఎండ.. ఇటు రాజకీయ వేడి !

సెంటిమెంట్



# అల్లా దయ ఉందే... విజయం వెన్నంటే !

పార్టీ ఏదైనా.. అభ్యర్థులు ఎవరైనా ఎన్నికల వేళ ఆ దర్గాలో ప్రార్థనలు చేయాల్సిందే. అదేమంటే సెంటిమెంట్ అంటారు. ఉదయగిరి పాత పంచాయతీ బస్టాండ్ సెంటర్ వద్ద ఉన్న అబ్దుల్ ఖాదర్‌ఖాన్ సావలి దర్గా సెంటిమెంట్ దర్గాగా పేరుగాంచింది. కులమతాలకతీతంగా ఆయా పార్టీల అభ్యర్థులు ఇక్కడ ప్రార్థనలు చేసిన అనంతరం నామినేషన్ వేస్తారు. తాజాగా టీడీపీ ఉమ్మడి అభ్యర్థి కాకర్ల సురేష్, వైసీపీ అభ్యర్థి మేకపాటి రాజగోపాల్‌రెడ్డి, తదితరులు ఇక్కడ ప్రత్యేక ప్రార్థనలు చేశాకే నామినేషన్ దాఖలు చేశారు. ఆయా పార్టీల నాయకులు, అభిమానులు, కార్యకర్తలు కూడా విజయం సాధించాలని, పదవులు దక్కాలని ఈ దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తారు.

- ఉదయగిరి రూరల్

## పెద్ద నోటు.. ఈసారి లోటు !

ఓటుకు నోటు కం దూరం

ఎన్నికలు వచ్చాయంటే నగదు, మద్యానిదే కీలకపాత్ర. నోటిఫికేషన్ మొదలు పోలింగ్ కేంద్రానికి వెళ్లే వరకు ఈ రెండే ప్రభావం చూపుతాయి. ఓటర్లను దారిలోకి తెచ్చుకోవాలన్నా, ఫిరాయింపులు అడ్డుకోవాలన్నా వీటి అవసరం ఎంతో ఉంది. జేబులో చేయి పెట్టి నోటు తీస్తే కట్టంతా ఇవ్వాలని అడిగే రోజులు ఇవి. అభ్యర్థుల అదృష్టమో, ఓటరు దురదృష్టమో తెలియదు కానీ.. ఈసారి ఎన్నికల్లో పెద్ద నోట్లు కనిపించకుండా పోయాయి. 2014 ఎన్నికల్లో పెద్ద నోటు (వేయి నోటు) రాజ్యమేలింది. ఆ తరువాత నోట్ల రద్దుతో వెయ్యి నోటు కనిపించలేదు. 2019 ఎన్నికల నాటికి రూ.2000 నోటు వచ్చింది. ఇప్పుడు అదీ కనిపించలేదు. జేబులోకి చేయి పెడితే రూ.500 నోటు లేదా రూ.200 నోటు కనిపిస్తున్నాయి. ఈ క్రమంలో ఒకటో రెండో అలాంటి నోట్లు ఇచ్చినా ఓటరు సంతృప్తి పడే రోజులు పోయాయని అభ్యర్థులు బావురమంటున్నారు.

- ఉదయగిరి





# మిస్ రమణయ్య

## ఇదీ మందు



'అదృష్టం ముందు తలుపు తడుతూవుంటే దురదృష్టం వెనుక తలుపు తోసుకుని వచ్చేసింది' అనే సామెత సూళ్లూరుపేటలో ఒక తెలుగుదేశం వీరాభిమాని విషయంలో నిజం అయ్యింది. 1989లో టీడీపీ టికెట్ల కోసం ఎవరైనా దరఖాస్తు చేసుకోవచ్చు అని ఎన్టీయార్ ప్రకటించారు దరఖాస్తుల కట్ట చేతబట్టుకుని స్థానిక టీడీపీ బాధ్యుడు హైదరాబాదుకి బయలుదేరారు. సమాచారం తెలిసి సూళ్లూరుపేటలో మెస్ నడుపుకునే టీడీపీ కార్యకర్త నూలేటి వెంకట రమణయ్య పరుగున రైల్వేస్టేషన్‌కి చేరుకుని తన దరఖాస్తు కూడా అందించారు. ఆ తర్వాత టీడీపీ జాబితా ప్రకటించారు. సూళ్లూరుపేట టీడీపీ అభ్యర్థిగా ఎన్టీయార్ మెస్ రమణయ్య పేరు ప్రకటించారు. అదృష్టం నీ మెస్‌ని వెతుక్కుంటూ వచ్చింది పో అంటూ అందరూ ఆయనను అభినందనలతో ముంచెత్తారు. ఆ తర్వాతే అదృష్టం అడ్డం తిరిగింది. ఓటర్ల జాబితాలో రమణయ్య పేరే లేదని బయటపడింది. కొత్తగా నమోదు చేసుకునే అవకాశమూ లేకపోయింది. దాంతో రమణయ్య బదులుగా నట్టి ప్రకాశం పేరు జాబితాలోకి ఎక్కింది. ఉసూరుమంటూ రమణయ్య తిరిగి మెస్‌లోకి నడిచారు. జాబితాలో తమ ఓటు ఉందా లేదా అన్నది చూసుకోవడం ఎంత ముఖ్యమో ఈ సంఘటన చెంపపెట్టులా చెప్పింది.

– తడ

## బోరుమంటున్న బీరు బాబులు




తిరుపతిలో బీరు ప్రియులకు గొప్ప చిక్కొచ్చి పడింది. బయట ఎండలు మండిపోతుంటే చల్లగా బీరు తాగుదామని వెళ్తే స్టాక్ లేదనే మాట విని నిరాశ పడిపోతున్నారు. ఎప్పుడూ లేని కొరత ఇప్పుడేంటా అని మండిపడుతున్నారు. అసలేం జరుగుతోందంటే తిరుపతిలో దాదాపు 16 బార్లున్నాయి. బారుకు కనీసం ఒక్కో బ్రాండుకు చెందిన 400 బాక్సుల బీర్లు అవసరముంటాయి. బాక్సులో 12 బాటిళ్ళు ఉంటాయి. నగర బార్లలో అత్యధికం అధికార వైసీపీకి చెందిన వారివే. ఎన్నికల ప్రచారం మొదలయ్యాక బార్ల నిర్వాహకులు తమ పార్టీ నాయకుల కోరిక మేరకు అడిగిన చోటకు అడ్డదారుల్లో స్టాకు తరలిస్తున్నారని సమాచారం. గత ఏడాది ఇదే నెలలో జరిగిన అమ్మకాల ప్రకారం సరిచూసి 30 శాతం అదనంగా స్టాకు రిలీజ్ చేస్తున్నామని ఎక్సైజ్ సూపరింటెండెంట్ జానకిరామ్ చెబుతున్నారు. కానీ స్టాకులో 70 శాతం బీర్లు వైసీపీ నాయకుల కనుసన్నల్లోకి మళ్ళిపోతున్నాయి. డిమాండ్‌లో సగం కూడా తమకు ఇవ్వడం లేదని వైసీపీయేతర బార్ల నిర్వాహకులు చెపుతున్నారు. దీంతో బీరులకు కొరత ఏర్పడింది. చేసేదేం లేక కొందరు చీప్ లిక్కర్ వైపు మొగ్గు చూపుతున్నారు. బార్లపైన ఎక్సైజ్ శాఖకు అజమాయిషీ లేకపోవడం, సెబ్‌కు సిబ్బంది కొరత ఉండడంతో బీరు ప్రియులకు కష్టాలు తప్పడం లేదు.

– తిరుపతి(నేరవిభాగం)

**నోట్ దిస్ పాయింట్**

## ప్రచారంలో నోరు పారేసుకుంటే జైలే



ప్రచారంలో నోరు అదుపులో పెట్టుకోకపోతే ఇబ్బందేనంటోంది ఎన్నికల నియామవళి. అభ్యర్థులే కాదు రాజకీయనేతలందరికీ ఈ రూలు వర్తిస్తుంది. వ్యక్తిగత విమర్శలు చేస్తే కటకటాల పాలు కాకతప్పదని హెచ్చరిస్తోంది. వ్యక్తిగత, కులం, వర్గం, మతం, ప్రాంతం పేరుతో రెచ్చగొట్టే వ్యాఖ్యలకు అడ్డుకట్ట వేసేందుకు ఎన్నికల సంఘం కఠిన నిబంధనలు రూపొందించింది. పైన ప్రస్తావించిన అంశాలకు సంబంధించి నోరుజారితే ఆర్పీ చట్టం 1951సెక్షన్ 125 ఐపీసీ, 153ఏ ఐపీసీ ప్రకారం మూడేళ్ల జైలు శిక్ష, జరిమానా విధిస్తారు. ఓటర్లను భయభ్రాంతులకు గురి చేసినా శిక్షార్హులే. మద్యం, డబ్బులు పంపిణీ చేసినా, తీసుకున్నా నేరస్థులుగా పరిగణిస్తారు. ఐపీసీ 171బి, 171 ఈ ప్రకారం ఏడాది జైలు శిక్ష విధిస్తారు. ప్రచారంలో లౌడ్ స్పీకర్లు వాడినా, ప్రత్యర్థులను ఇష్టమొచ్చినట్లు రెచ్చగొట్టేలా మీడియా సమావేశాలు పెట్టినా క్రిమినల్ కేసులు నమోదు చేస్తారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని నిబంధనలు ఉల్లంఘిస్తే తీవ్ర నేరంగా పరిగణిస్తారు సుమా..


– తిరుపతి(నేరవిభాగం)



# జన చైతన్యం

సోమవారం 29 ఏప్రిల్ 2024

శెట్టిపల్లి ఫైల్స్


శెట్టిపల్లె భూములు




తిరుపతి - ఆంధ్రజ్యోతి

# శఠగోపం పెట్టేశారు

## దశాబ్దాల వివాదంతో వైసీపీ గేమ్స్

శెట్టిపల్లి భూమి సమస్య అనే మాట తరచూ వార్తల్లోకి వస్తూ ఉంటుంది. తరాలుగా భూములకు యజమానులైన ప్రజలకు ఆ భూములపై హక్కులు లేకపోవడమే శెట్టిపల్లి సమస్య. ప్రభుత్వం తలచుకుంటే హక్కులు ఇచ్చేయడం సులభమే. అయితే ఈ భూముల విలువ బంగారంతో పోటీపడడంతోనే అందరి కన్నూ శెట్టిపల్లిమీద పడింది. పాత రికార్డుల్లో 636 ఎకరాలని ఉన్నా అమ్మకాలూ కొనుగోళ్ళూ, సీఆర్ఎస్‌కు కేటాయింపులూ వంటివి పోగా ఇంకా 550 ఎకరాలు అక్కడ ఉన్నాయి. ఒక ఎకరా రిజిస్ట్రేషన్ విలువ ఇక్కడ రూ. 65 లక్షలున్నా.. మార్కెట్ విలువను 1.4 కోట్లుగా పేర్కొన్నారు. వాస్తవానికి తిరుపతి నగరంలో దాదాపుగా భాగమైన ఈ భూమి ఎకరా రూ. 3 నుంచి 5 కోట్లు చేస్తుంది. ఈ లెక్కన ఇది రూ. 2000 కోట్ల విలువైన భూమి. ఈ విలువే శెట్టిపల్లి ప్రజలకు శాపంగా మారింది. మీకు కొంత .. మాకు కొంత పద్ధతిలో అభివృద్ధి చేస్తామంటూ టీడీపీ పాలనలో ప్రభుత్వమూ.. ఆ తర్వాత వైసీపీ పాలనలో తుడ, కార్పోరేషన్‌లు పోటీలు పడ్డాయి. అభివృద్ధి అంటూ జరిగితే తమకు కొనే, అమ్మే హక్కులు వస్తాయనీ, తమ భూమి విలువా పెరుగుతుందని ఆశపడ్డ శెట్టిపల్లి వాసులతో వైసీపీ నాయకులు ఆడుకున్నారు. అద్భుతాలు జరుగుతాయని కళ్లకు కడుతూ అబద్ధాలు చెప్పారు. చివరికి ఏమీ చేయకుండానే కాలం గడిపేశారు. వైసీపీ వంచన పరిణామాల పరంపర ఇలా కొనసాగింది...

### ■ శెట్టిపల్లి సమస్య ఇదీ..


శెట్టిపల్లె గ్రామం

తిరుపతి నగర పరిధిలోని శెట్టిపల్లె గ్రామంలో 636 ఎకరాల భూమి ఉంది. అనాదిగా 500 కుటుంబాల అధీనంలో ఈ భూమి ఉంది. ఈ భూమిలో వారు వ్యవసాయం చేసుకునే వారు. 3-5-1979లో ఇనామ్ చట్టం రద్దు అయిన ఏడాది జూన్ 25న శెట్టిపల్లి గ్రామం ఏర్పడింది. 1980-81 మధ్య కాలంలో సాగుబడిని అనుభవంగా పరిగణనలోకి తీసుకున్న అప్పటి కలెక్టర్, గట్టువారీ సర్వే నిర్వహించి అనుభవదారులకు రఫ్ పట్టాలను మంజూరు చేశారు. ఆ పట్టాల ఆధారంగానే భూమి హక్కుదారులుగా ఉండేవారు. ఈక్రమంలోనే క్రయవిక్రయాలు కూడా పెద్దఎత్తున జరిగాయి. ఈనేపథ్యంలోనే శెట్టిపల్లె భూముల్లోని 82.67 ఎకరాలను రైల్వే శాఖ తిరుపతి క్యారేజ్ రిపేర్ షాప్ నిర్మాణం కోసం రైతులకు పరిహారం చెల్లించి మరీ భూములు తీసుకుంది. అంతేకాకుండా భూములు కోల్పోయిన ప్రతి ఇంటికి సీఆర్ఎస్‌లో ఒక ఉద్యోగాన్ని కల్పించింది. అయితే 2007-08లో అప్పటి జాయింట్ కలెక్టర్ శెట్టిపల్లె భూముల్లో సర్వే నిర్వహించి, వీటిని ప్రభుత్వ భూములుగా రికార్డుల్లోకి ఎక్కించారు. ఇక్కడి నుంచీ వివాదం మొదలైంది. దీనిపై పలువురు హైకోర్టుకు వెళ్లినా కూడా లాభం లేకుండా పోయింది. అమ్మే, కొనే హక్కులు కోల్పోయిన ఈ భూ యజమానులు ఆందోళనతోనే గడుపుతున్నారు. తాజాగా 270 ఎకరాల భూమిని 348 మంది రైతుల అనుభవంలోనూ, తక్కిన భూమి ఇళ్లు, లేఅవుట్ల రూపంలో 2448మంది అనుభవంలోనూ ఉన్నట్టు గుర్తించారు. ఈ విలువైన భూములను అభివృద్ధి పరచి లేఅవుట్లు వేసి రోడ్లు ఇతర మౌలిక వసతులు కల్పించాలన్నది ఆలోచన. వ్యవసాయ భూములైతే రైతులకు 30శాతం కార్పొరేషన్‌కి 70 శాతం వంతున, కమర్షియల్ అయితే 40/60 విధానంలో పంపిణీ చేస్తామని చెప్పి ఖాళీ ప్రొసీడింగ్స్ ప్రజల చేతుల్లో పెట్టారు. ఈ విధంగా చేయడం వల్ల కార్పొరేషన్‌కి 120 నుంచి 150 ఎకరాలు లభిస్తుందని భూమన తండ్రీకొడుకులు అభిప్రాయపడ్డారు. చివరికి శెట్టిపల్లి ప్రజలకు ఉత్త చేతులు చూపించేశారు.

### తుడా స్కెచ్ వేసింది

2020 జనవరి: శెట్టిపల్లి వద్ద అద్భుతమైన టౌన్‌షిప్ నిర్మాణం చేపట్టాలని తుడా ఛైర్మన్‌గా చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి యోచన చేసి కార్యచరణ మొదలు పెట్టారు. శెట్టిపల్లి భూములకు సంబంధించి 2020 జనవరిలో ఒక నోటిఫికేషన్ జారీ చేశారు. పాత, కొత్త రికార్డుల ఆధారంగా ఉన్న 636 ఎకరాల భూములు తదితర వివరాలను పొందుపరిచారు. భూ సేకరణ ద్వారా సీఆర్ఎస్‌కు కేటాయించిన భూములు మినహాయించి, ప్రభుత్వ భూములు, కుంటపోరంబోకు, కాలువ పోరంబోకు, రస్తా పోరంబోకు స్థలాలను ప్రకటనలో పొందుపరిచారు. అభ్యంతరాలు ఉంటే స్వీకరించేందుకు తుడా కార్యాలయంలో హెల్ప్‌డెస్క్‌ను అందుబాటులో ఉంచారు. తుడా, రెవెన్యూ అధికారులతో కూడిన ఓ కమిటీని కూడా ఏర్పాటు చేశారు. అవసరమైతే తుడా ఆస్తులను సైతం బ్యాంకుల్లో తనఖా పెట్టైనా రుణం తెచ్చి టౌన్‌షిప్‌ను అభివృద్ధి చేస్తామని చెప్పారు. డిప్యూటీ కలెక్టర్ పర్యవేక్షణలో శెట్టిపల్లి భూముల విషయంలో అనుభవం కలిగిన విశ్రాంత తహసీల్దారులను నియమించారు. అయితే కొవిడ్ తర్వాత ఇదంతా మూలన పడింది.

### కార్పొరేషన్ కాజేయాలనుకుంది

"మూడు నెలల్లో మీరు అనుకున్నదానికన్నా ఎక్కువే చేస్తాం.

● తన నివాసంలో శెట్టిపల్లి భూ బాధితులతో 2019 జూన్ 24న ఎమ్మెల్యే కరుణాకర్‌రెడ్డి

ఆ తర్వాత శెట్టిపల్లి కథ ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి సారథ్యంలో మున్సిపాల్టీకి చేరింది. ఆగమేఘాలపై శెట్టిపల్లి ఫైళ్లు పరుగులు పెట్టాయి.

**1-8-2021:** కౌన్సిల్ సమావేశంలో శెట్టిపల్లి విలీనం అంశాన్ని ప్రస్తావించారు. తనకు మాటమాత్రం అయినా చెప్పకుండానే అజెండాలోకి ఎలా చేర్చారని మేయర్ శిరీష అసంతృప్తి వ్యక్తం చేశారు. శెట్టిపల్లిను తుడాకు అప్పగిస్తే లేఅవుట్లు వేసుకుని డబ్బుచేసుకుంటుంది తప్ప మరో కార్యక్రమం ఉండదని డిప్యూటీ మేయర్ అభినయరెడ్డి వ్యాఖ్యానించారు. విలీనం చేసుకుంటే ఆస్తులు పెద్దగాలేని కార్పొరేషన్‌కు దాదాపు 120 ఎకరాలు ఆస్తులుగా రానున్నాయని విలీనం వెనుక రహస్యం చెప్పారు.

**28-9-2021:** శెట్టిపల్లి భూముల సమస్యలపై ఎమ్మెల్యే కరుణాకర్ రెడ్డి రెవెన్యూ అధికారులతో అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. శెట్టిపల్లిని కార్పొరేషన్‌లో విలీనం చేయాలంటూ పంచాయితీ తీర్మానం కావాలని సూచన చేశారు.

**29-9-2021:** శెట్టిపల్లి పంచాయితీలోని శెట్టిపల్లి, శెట్టిపల్లి హరిజనవాడ, సీఆర్ఎస్ క్వార్టర్స్, ఉప్పరపాళెం, వినాయకనగర్‌లను కార్పొరేషన్‌లో విలీనం చేయాలని కోరుతూ పంచాయితీ తీర్మానం చేసింది. అదేరోజు కమిషనర్‌కు ఆ కాపీ చేరింది.

**30-9-2021:** జరగబోయే కౌన్సిల్ సమావేశపు అజెండాలో శెట్టిపల్లిని విలీనం చేసుకునే అంశాన్ని చేర్చారు.

**3-12-2021:** తిరుపతి పర్యటనకు వచ్చిన సీఎం జగన్మోహన్ రెడ్డిని శెట్టిపల్లి బాధితులు కలిసి తమ గోడు చెప్పుకున్నారు. ఆయన పక్కనే ఉన్న కలెక్టర్‌ను పిలిచి సమస్యను పరిష్కరించండి అని చెప్పి వెళ్లిపోయారు.

**27-9-2022:** తాతయ్యగుంట గంగమ్మ ఆలయానికి వచ్చిన సీఎం జగన్ రెడ్డిని నానాతంటాలు పడి మరోసారి శెట్టిపల్లె ప్రజలు కలిశారు. సేమ్ సీన్ రిపీట్. పక్కనే ఉన్న కలెక్టర్‌కు అప్పగించి వెళ్లిపోయారు.

**2-11-2023:** శెట్టిపల్లి సమస్యలను పరిష్కరించేశామని ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి పెద్ద మీటింగ్ పెట్టారు.

**3-11-2023:** కలెక్టర్, జాయింట్ కలెక్టర్, ఇతర రెవెన్యూ అధికారులు, మేయర్, డిప్యూటీ మేయర్ల సమక్షంలో ప్రొసీడింగ్స్ చేతిలో పెట్టారు. శెట్టిపల్లికి నిజమైన పండుగ వచ్చిందని గొప్పలు చెప్పుకున్నారు. మున్సిపల్ కార్పొరేషన్‌కు వచ్చే భూభాగంతో సాఫ్ట్‌వేర్ కంపెనీలను తీసుకొస్తామన్నారు. **8-2-2024:** ప్రొసీడింగ్స్ కాపీలు అందుకున్నవారు స్థలంలోకి దిగితే రెవెన్యూవాళ్లు అడ్డుకుని వెనక్కి పంపుతున్నారు.

### మాట మోసం చేశారు

శెట్టిపల్లి పంచాయితీ ఎన్నికలు జరిగి పదవుల్లోకి వచ్చిన ఏడాది కాలంలోనే తమ భూ సమస్య పరిష్కారం అవుతుందన్న వైసీపీ నేతల మాటలతో పంచాయితీని కార్పొరేషన్లో విలీనం చేసేందుకు సిద్దమయ్యారు. వారి మాటలు నమ్మి సర్పంచ్ పదవులు త్యాగం చేసి రాత్రికి రాత్రే తీర్మానాలు చేసి కార్పొరేషన్లో కలిసిపోయారు. సెటిల్ చేసే క్రతువును దిగ్విజయంగా పూర్తిచేశామంటూ రైతులకు ఖాళీ ప్రొసీడింగ్స్ చేతిలో పెట్టారు. అందులో లేఅవుట్ వేసి, ప్లాట్ నెంబర్లు నమోదు చేయలేదు. అభివృద్ది మాటలు అమలు కాకపోవడంతో నేతలను అడిగితే, లేఅవుట్ డెవలప్మెంట్ కోసం బెంగుళూరు వాళ్లకు కాంట్రాక్ట్ ఇచ్చామని, ఎన్నికల తర్వాత చేసేస్తామని తాపీగా చెప్పారు. పంచాయితీ పాలకమండలిని కూడా కోల్పోయి, ఊరించి ఉసూరుమనిపించడంతో శెట్టిపల్లి ప్రజలు ఆవేదనతో రగిలిపోతున్నారు.

### ఆర్థిక నగరిగా చంద్రబాబు విజన్



2018: శెట్టిపల్లె పంచాయితీ పరిధి తిరుపతి, చంద్రగిరి నియోజకవర్గాల్లో ఉండటంతో టీడీపీ నేతలు సుగుణమ్మ, పులివర్తి నానిలు ప్రత్యేక చొరవ తీసుకుని అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారు. దశాబ్దాలుగా మగ్గుతున్న ఈ సమస్య పరిష్కారానికి ఒక ప్రణాళికను ప్రభుత్వం ప్రతిపాదించింది. 30 శాతం భూములు రైతులకు, 70 శాతం భూములు ప్రభుత్వం తీసుకుని ఈప్రాంతాన్ని అభివృద్ధి చేసేలా నిర్ణయం తీసుకున్నారు. 2018లోనే కేబినెట్‌లో ఆమోదముద్ర కూడా పడింది. శెట్టిపల్లిని ఎకనమిక్ జోన్‌గా తీర్చిదిద్దడం చంద్రబాబు ఆలోచన. చిన్న, మధ్య తరహా పరిశ్రమలు ఏర్పాటు చేయడం ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయనేది ఆయన భావన. ఉన్న భూముల్లో ఓ వైపు ఆర్థిక నగరం, మరోవైపు రైతులకు, ప్లాట్ల కొనుగోలు దారులకు భూములు, స్థలాలను అందించేలా ప్లాన్ చేశారు. ఆర్థిక నగరంగా తమ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని శెట్టిపల్లి ప్రజలు కూడా సంతోషపడ్డారు. అయితే 2019 ఎన్నికల్లో తెలుగుదేశం ఓడిపోవడంతో దీనిని వైసీపీ ప్రభుత్వం అటకెక్కించింది.

అసలు 2012లోనే ప్రతిపక్ష నేత హోదాలో చంద్రబాబునాయుడు శెట్టిపల్లెలో పర్యటించారు. భూముల సమస్యను ప్రజలు ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. పరిష్కారానికి కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. 2018-19లో అప్పటి కలెక్టర్ ప్రద్యుమ్న చొరవతో రెవెన్యూ బృందాన్ని ఏర్పాటు చేసి దాదాపు రెండు నెలల పాటు సర్వే నిర్వహించి రికార్డులను సేకరించారు. శెట్టిపల్లె గ్రామం, భూముల్లో పర్యటించి రైతులు, ప్లాట్ల కొనుగోలుదారులతో సమావేశాలు ఏర్పాటు చేసి భూముల వాస్తవ పరిస్థితులను వారికి వివరించారు.

### బాబు కోసం నేను సైతం



తాను ఉద్యోగిగా స్థిరపడటానికి బాటలు వేసిన ప్రియతమ నేత నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయ్యే దాకా నల్లచొక్కానే ధరిస్తానని ప్రతినబూనాడో యువకుడు. ఏర్పేడు మండలం గోవిందరం గ్రామానికి చెందిన అబ్బూరి రమేష్ 2012 నుంచి బెంగళూరులో సాఫ్ట్‌వేర్ సంస్థలో పనిచేస్తున్నాడు. మంచి శాలరీ ప్యాకేజీనే తీసుకుంటున్నాడు. చంద్రబాబునాయుడు ముందుచూపుతో సాఫ్ట్‌వేర్ రంగాన్ని ప్రోత్సహించడం వల్లే తనకు ఉద్యోగం వచ్చిందని రమేష్ బలంగా నమ్ముతాడు. అందుకే ఆయనంటే అమితాభిమానం. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఉందని భావిస్తూ తాజాగా ప్రచారం రంగంలోకి దిగాడు. సాఫ్ట్‌వేర్ కొలువుకు సెలవుపెట్టి మరీ శ్రీకాళహస్తి నియోజకవర్గంలో విస్తృతంగా ప్రచారం చేస్తున్నాడు. ఆయన మళ్లీ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసే వరకు తాను నల్ల చొక్కానే ధరిస్తానంటున్నాడు.

– ఏర్పేడు

### మీటింగ్‌కు వస్తే చికెన్ మీల్స్...

చంద్రగిరి మండలంలో మీటింగులకు జన సమీకరణ నాయకులకు తలనొప్పిగా మారింది. మొక్కుబడిగా కాసేపు కూర్చుని వెళితే చాలని బతిమలాడినా జనం ముఖం చాటేస్తున్నారు. దీంతో .చికెన్ భోజనం ఉంది.. రండంటూ ఆఫర్ ఇస్తున్నారు. ఎన్నికల సమయం కావడంతో అన్ని రాజకీయ పార్టీల నాయకులు గ్రామాల్లో బల నిరూపణకు సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఎండలు దంచేస్తుండటంతో ప్రజలు ఇంటి నుంచి బయటకు రావడంలేదు. కొంతమంది తటస్థంగా ఉంటూ కనిపించకుండా తిరుగుతున్నారు. ఈక్రమంలోనే తమ నేత ముందు బల నిరూపణకు చిన్నాచితకా నాయకులు నానా తంటాలు పడుతున్నారు. మహిళలకు కూల్ డ్రింక్స్, పురుషులకు మద్యం ఆఫర్ చేస్తున్నారు. అంతేకాదండోయ్ చికెన్ భోజనం కూడా ఉందని నోరూరిస్తున్నారు. ఇంట్లో జరిగే శుభకార్యాలకు పిలిచినట్లుగా గ్రామ నాయకులు ఆహ్వానిస్తున్నారు. ఇన్ని ఆఫర్లు ఇస్తున్నా మీటింగులకు జన స్పందన అంతంతమాత్రంగానే ఉంటోందని నాయకులు ముఖం చిట్లిస్తున్నారు.

– చంద్రగిరి



## దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలి

### ఘనంగా ఆదిశంకర ఇంజనీరింగ్ కళాశాల వార్షికోత్సవం



జ్యోతిప్రజ్వలన చేస్తున్న సినీగాయని గీతామాధురి, డాక్టర్ మధుకర్ అంగూర్

గూడూరు, ఏప్రిల్ 28: విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని బెంగళూరుకు చెందిన అలయన్స్ వర్సిటీ ఛాన్సలర్ డాక్టర్ మధుకర్అంగూర్ అన్నారు. శనివారం రాత్రి ఆదిశంకర ఇంజనీరింగ్ కళాశాలలో 23వ వార్షికోత్సవాన్ని నిర్వహించారు. సినీగాయని గీతా మాధురి, జబర్దస్త్ ఫేం బుల్లెట్ భాస్కర్ తదితరుల కార్యక్రమాలు అలరించాయి. ఈ సందర్భంగా మధుకర్ మాట్లాడుతూ... విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకుని ఉపాధి అవకాశాలను మెరుగు పరుచుకోవాలన్నారు. విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వంకి పెంచలయ్య మాట్లాడుతూ... నాణ్యమైన సాంకేతిక విద్యను అందించాలనే లక్ష్యంతో విద్యాసంస్థలను ఏర్పాటు చేశామన్నారు. తమ కళాశాలలో చదివిన ఎంతో మంది విద్యార్థులు నేడు ఉన్నత స్థానాల్లో ఉన్నారన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ధనుంజయ, గీతామాధురి, వేణుమాధవ్, రాజయ్య, హరనాథ్, సురేష్, రవిచంద్ర, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా ఏర్పాట్లు

పెళ్లకూరు, ఏప్రిల్ 28: సార్వత్రిక ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా అన్ని ఏర్పాట్లు చేశామని తహసీల్దార్ ప్రసాదరావు తెలిపారు. ఆదివారం ఆయన పెళ్లకూరులో మీడియాతో మాట్లాడుతూ... పెళ్లకూరు మండలంలోని 24 పంచాయతీల పరిధిలోని 65 గ్రామాల్లో 27,070 మంది ఓటర్లున్నారన్నారు. అదేవిధంగా 36 పోలింగ్ కేంద్రాలున్నాయని వాటిలో అన్ని వసతులు ఉండేలా చర్యలు తీసుకున్నామన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద కేంద్ర బలగాలతో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఓటర్లు ప్రలోభాలకు లోను కాకుండా స్వేచ్ఛగా తమ ఓటుహక్కు వినియోగించుకోవాలని కోరారు.

## వైసీపీని ఓడిద్దాం

గూడూరు అర్బన్, ఏప్రిల్ 28: ప్రజావ్యతిరేక పాలన సాగిస్తున్న వైసీపీ ప్రభుత్వాన్ని సాగనంపుదామని బీజేపీ పట్టణాధ్యక్షుడు ఎ.బాలకృష్ణమ నాయుడు అన్నారు. పట్టణంలోని బీసీ కాలనీ, నరసింగరావుపేట తదితర ప్రాంతాల్లో ఎన్డీఏ కూటమి అభ్యర్థులను గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. కూటమి అభ్యర్థులైన పాశిం సునీల్‌కుమార్, వరప్రసాదరావును గెలిపించాలన్నారు. దయాకర్, సురేష్‌బాబు, శంకర్, శివ తదితరులు పాల్గొన్నారు.

## వలంటీర్ల రాజీనామా

కోట, ఏప్రిల్ 28: మండల పరిధిలోని నెల్లూరుపల్లి కొత్తపాళెం, జరుగుమల్లి పంచాయతీలకు చెందిన 18మందివలంటీర్లు ఆదివారం రాజీనామా చేశారు. రాజీనామా పత్రాలను ఎంపీడీవో శంకరయ్యకు అందజేశారు. అదే విధంగా వంజివాకలోని పోలింగ్ కేంద్రాన్ని ఆదివారం ఎంపీడీవో శంకరయ్య, ఈవోపీఆర్డీ శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శి రియాజ్‌ఉద్దీన్ తనిఖీ చేశారు.

## వైసీపీకి బుద్ధిచెప్పండి

తడ, ఏప్రిల్ 28: పేదలను పీడిస్తున్న వైసీపీ ప్రభుత్వానికి బుద్ధిచెప్పాలని మాజీ మంత్రి పరసారత్నం పిలుపునిచ్చారు. మండలంలోని రామాపురం, పెరియవట్టు, భీములవారిపాళెం పంచాయతీల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. టీడీపీ అభ్యర్థి నెలవల విజయశ్రీ, నాయకులు మురళీరెడ్డి, నీలకంఠం, టీకే శ్రీనివాసన్, బొమ్మన పళణి, సెల్వం, తదితరులు పాల్గొన్నారు.

## కేశవరంలో బీజేపీ ప్రచారం

కోట, ఏప్రిల్ 28 : మండల పరిధిలోని కేశవరంలో ఆదివారం బీజేపీ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. బీజేపీ ఎంపీ అభ్యర్థి వెలగపల్లి వరప్రసాదరావు, టీడీపీ అభ్యర్థి డాక్టర్ పాశిం సునీల్‌కుమార్‌లను గెలిపించాలని కరపత్రాలు పంపిణీ చేస్తూ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కోర్ కమిటీ సభ్యులు గిరిధర్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పనబాక కోటేశ్వరరావు, కోటారెడ్డి, రమేష్‌బాబు, రాము, తదితరులు ఉన్నారు.

# జనసంద్రంగా మారిన సూళ్లూరుపేట

### బాలయ్య పర్యటన విజయవంతం ● తెలుగు తమ్ముళ్లలో జోష్



రోడ్‌షోలో జనానికి అభివాదం చేస్తున్న బాలకృష్ణ

సూళ్లూరుపేట, ఏప్రిల్ 28: సినీ నటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సూళ్లూరుపేట పర్యటన సూపర్ సక్సెస్ కావడంతో తెలుగు తమ్ముళ్లలో జోష్ నింపింది. ఆదివారం సాయంత్రం సూళ్లూరుపేటకు వచ్చిన ఆయన వినాయకుడి గుడి నుంచి బాపూజీ వీధి మీదుగా ఆర్టీసీ బస్టాండు వరకు రోడ్‌షో నిర్వహించారు. బాలయ్య రాకముందే అభిమానులు, పార్టీ నాయకులు భారీగా చేరుకోవడంతో సూళ్లూరుపేటంతా జనసంద్రంగా మారింది. వినాయకుడి గుడి నుంచి ప్రచారరథంపై వచ్చిన బాలకృష్ణకు అడుగడుగునా నీరాజనం పలికారు. తన అభిమాన నాయకుడిని చూసేందుకు మహిళలు సైతం భారీగా తరలివచ్చారు. బాలయ్య జనాలకు అభివాదం చేస్తూ రోడ్‌షో సాగింది. ఆర్టీసీ బస్టాండు వద్ద ఏర్పాటు చేసిన సభాప్రాంగణానికి చేరుకున్న తరువాత ఆయన ప్రసంగించారు. సీఎం జగన్ పైనే కాకుండా స్థానిక ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్యపై బాలయ్య వేసి పంచ్‌లకు జనాల నుంచి చప్పట్లు, ఈలలతో ప్రాంగణం దద్దరిల్లి పోయింది. దాదాపు 45 నిమిషాల పాటు ఆయన ప్రసంగం సాగింది. ఈ సందర్భంగా బాలయ్యను పలువురు గజమాలలు, శాలువాలతో సత్కరించారు. ముందుగా బాలయ్యకు వినాయకుడి గుడి వద్ద నియోజకవవర్గ ఇన్‌చార్జి నెలవల సుబ్రమణ్యం, అభ్యర్థి నెలవల విజయశ్రీ, టీడీపీ నేతలు ఘన స్వాగతం పలికారు.

## సజావుగా ఎన్నికల నిర్వహణ

● పింక్ పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్



అధికారులకు సూచనలు చేస్తున్న కలెక్టర్ ప్రవీణ్‌కుమార్

గూడూరు, ఏప్రిల్ 28: జిల్లాలో ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లుకు చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ చెప్పారు. ఆదివారం పట్టణంలోని జడ్పీబాలుర ఉన్నత పాఠశాలలో మహిళా, విభిన్న ప్రతిభావంతుల, జనరల్ ఆదర్శ పోలింగ్ కేంద్రాల ఏర్పాటును, స్ట్రాంగ్‌రూంను ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. భారత ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు నియోజకవర్గంలో మహిళా ఓటర్లు ఎక్కువగా ఉన్న కేంద్రంలో పింక్ పోలింగ్ కేంద్రం ప్రత్యేకంగా ఏర్పాటు చేశామన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో ర్యాంపులు, తాగునీరు, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది తదితర మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పోలింగ్ సిబ్బందికి మే 2న శిక్షణ తరగతులు నిర్వహించాలన్నారు. పోటీ చేస్తున్న రాజకీయపార్టీల అభ్యర్థులతో 29వ తేది సమావేశం నిర్వహించిన అనంతరం 30 నుంచి ఓటరు స్లిప్పులను పంపిణీ చేయాలన్నారు. సీసీ కెమెరాల పర్యవేక్షణ, రెండంచల భద్రతకు చర్యలు తీసుకోవాలన్నారు. ఆర్డీవో కిరణ్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, డీఎల్‌డీవో వాణి, తహసీల్దార్లు కరుణ్‌కుమార్, నరసింహారావు, ఎంపీడీవో రాజశేఖర్‌రావు, సీఐ పాపారావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీకి బుద్ధి చెప్పాలి

● తిరుపతి బీజేపీ ఎంపీ అభ్యర్థి వెలగపల్లి వరప్రసాదరావు



తిరుపతి, సూళ్లూరుపేటల్లో ప్రచారం నిర్వహిస్తున్న తిరుపతి బీజేపీ ఎంపీ అభ్యర్థి వెలగపల్లి వరప్రసాద రావు

తిరుపతి, (ఉపాధ్యాయనగర్)/సూళ్లూరుపేట, ఏప్రిల్ 28: దళితులంటే వైసీపీకి చాల చిన్నచూపని ఆ పార్టీకి బుద్ధి చెప్పాలని తిరుపతి బీజేపీ ఎంపీ అభ్యర్థి వెలగపల్లి వరప్రసాద రావు అన్నారు. ఆదివారం తిరుపతి నగరంలోని కపిలతీర్థంరోడ్డు, అన్నారావుసర్కిల్, ద్వారకానగర్, రామచంద్రానగర్, ప్రశాంతినగర్ ప్రాంతాల్లో కుటుంబసభ్యులు, బీజేపీ నాయకులతో కలసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. బీజేపీ, టీడీపీ, జనసేన కూటమి అభ్యర్థులకు ఓట్లువేసి గెలిపించాలంటూ అభ్యర్థించారు. దేశం ఎన్నడూలేనంత అభివృద్ధిని సాధించిందని, సుస్థిరతకు బీజేపీ అధిక ప్రాధాన్యం ఇస్తుందని తెలిపారు. రాష్ట్రంలో ఐదేళ్ల జగన్ ప్రభుత్వంలో అభివృద్ధి అన్నది కానరావడం లేదని దాన్ని ప్రశ్నిస్తే తమను చులకనగా చూశారని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవస్థలు నిర్వీర్యం అయిపోగా, ఖనిజ సంపద దోపిడీకి గురైందన్నారు. తాను ఈ విషయాల్ని బీజేపీ పెద్దలకు ఫిర్యాదు చేస్తానన్నారు. 27మంది దళిత ఎమ్మెల్యేలుంటే 23మంది ఎమ్మెల్యేలను పక్కనపెట్టిన వైసీపీ దళితులపట్ల కపటప్రేమను కనబరుస్తోందన్నారు. తాను ఎంపీగా ఉన్న సమయంలో అభివృద్ధికి కృషి చేశానని మరోసారి అవకాశం ఇస్తే మరింత ముందుకు తీసుకువెళ్తానని హామీ ఇచ్చారు. ఆయన వెంట ఆయన కుటుంబ సభ్యులు కొల్లూరి లక్ష్మి, నవీన్‌గుప్తా, డాక్టర్ ప్రీతి, డాక్టర్ స్ఫూర్తి, అరుణ్ కల్యాణ్ సుందరం, మాజీ ఐపీఎస్ అధికారి శేఖర్, సామాజిక సేవా కార్యకర్త కొపారం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పార్టీని నమ్ముకున్న వారికి సముచిత స్థానం: పనబాక లక్ష్మి



మీడియాతో మాట్లాడుతున్న పనబాక లక్ష్మి, వేనాటి సతీష్ రెడ్డి

సూళ్లూరుపేట, ఏప్రిల్ 28: వైసీపీ ఐదేళ్ల పాలనలో రాష్ట్రానికి రాజధాని లేకుండా చేశారని టీడీపీ జాతీయ కార్యదర్శి పనబాక లక్ష్మి మండిపడ్డారు. ఆదివారం ఆమె పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. ఐదేళ్ల జగన్ పాలనలో దోపిడీ, అరాచకాలు తప్ప చేసిందేమి లేదని విమర్శించారు. రాష్ట్ర విభజన అనంతరం అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్రప్రభుత్వ సాయంతో అమరావతిని రాజధానిగా ప్రధాని నరేంద్రమోదీ చేతుల మీదుగా శంకుస్థాపన చేసి అంచెలంచెలుగా అసెంబ్లీ తదితర నిర్మాణాలు చేపడితే... వైసీపీ వచ్చాక మూడు రాజధానుల పేరుతో కపట నాటకానికి తెర లేపి దేశంలో రాజధాని లేని రాష్ట్రంగా ఏపీని చేసిందన్నారు. పేదలకు ఉచితంగా ఇస్తున్న ఇసుకను కూడా జగన్ వ్యాపారం చేసిన ఘనుడన్నారు. వైసీపీ పాలనలో రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. ఉత్తుత్తి మేనిఫెస్టోలతో మరోసారి మోసం చేసేందుకు జగన్ సిద్ధమయ్యారన్నారు. ఇక టీడీపీలో కష్టపడే వారికి సముచిత స్థానం కల్పిస్తారని ఇందుకు తానే ఉదాహరణ అన్నారు. జాతీయ కార్యదర్శిగా నియమించడమే కాకుండా తిరుపతి పార్లమెంట్ నియోజకవర్గమే కాకుండా 20 నియోజకవర్గాలకు ఎన్నికల కో-ఆర్డినేటర్‌గా నియమించారన్నారు. పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తారన్నారు. టీడీపీ జిల్లా కార్యదర్శి వేనాటి సతీష్‌రెడ్డి మాట్లాడుతూ... ఒక చాన్సు పేరుతో అధికారంలోకి వచ్చి అన్ని వర్గాల వారిని జగన్ మోసం చేశారన్నారు. టీడీపీ ప్రవేశపెట్టిన పథకాల పేరుమార్చడమే కాకుండా అరకొరగా అమలు చేశారన్నారు. జాతీయ కార్యదర్శి హోదాలో తొలిసారిగా సూళ్లూరుపేటకు విచ్చేసిన పనబాకను టీడీపీ నాయకులు, తెలుగుమహిళలు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో చిట్టేటి పెరుమాల్, కొక్కు శంకరయ్య, తిరుపాల్, మంజుల, బి.విజయలక్ష్మి, జి.రమేష్, శివశంకర్ నాపా మునిరాజా, మెస్ రమణయ్య, ఏజీ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.



## అభివృద్ధికి అవకాశం ఇవ్వండి

కోట, ఏప్రిల్ 28 : రాష్ట్రంలో సాగుతున్న రాక్షసపాలన పోవాలంటే ఎన్డీఏ కూటమి అభ్యర్థులను గెలిపించాలంటూ ఆదివారం టీడీపీ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. పట్టణ పరిధిలోని శ్యామసుందరపురం, పలు వార్డుల్లో టీడీపీ నాయకులు సూపర్ సిక్స్ పథకాలకు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేసి వెలగలపల్లి వరప్రసాద్‌రావు, పాశిం సునీల్‌కుమార్‌లను గెలిపించాలంటూ ప్రచారం నిర్వహించారు. సెంట్రల్ బ్యాంక్ మాజీ వైస్‌చైర్మన్ ఎస్. జగన్‌మోహన్ రెడ్డి, టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి వి.విజయభాస్కర్‌రెడ్డి, మండలపార్టీ ఉపాధ్యక్షుడు వెంకటకృష్ణారెడ్డి, మీజూరు మల్లికార్జున్‌రావు, నందామోహన్, స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## దళితుల అభివృద్ధి టీడీపీతోనే సాధ్యం

### ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షుడు శ్రీపతిబాబు

వాకాడు, ఏప్రిల్ 28: దళితుల అభివృద్ధి టీడీపీతోనే సాధ్యమని పార్టీ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు శ్రీపతిబాబు అన్నారు. మండల కేంద్రంలోని అశోక్ పిల్లర్ సమీపంలో ఉన్న సన్నారెడ్డి విజయశేఖర్‌రెడ్డి సినిమా థియేటర్ ఆవరణలో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడుతూ... దళితులంతా ఏకమై కూటమి బలపరచిన అభ్యర్థులను గెలిపించుకుంటేనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ఈ.భుజగేంద్ర ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి పాశిం సునీల్ కుమార్, ఎంపీ అభ్యర్థి వరప్రసాద్‌ను గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. బీజేపీ నియోజకవర్గ అధ్యక్షుడు పి.పురుషోత్తమరెడ్డి, ఎమ్మార్పీఎస్ నాయకుడు జె.రమణయ్య, టీడీపీ మండల అధ్యక్షుడు డి.మధుసూదన్‌రెడ్డి, జనసేన పార్టీ మండల అధ్యక్షుడు రౌతు శివకుమార్, కె.ప్రసాద్, జి.శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.



## ఎన్డీఏ కూటమితోనే శాంతి భద్రతలు

● టీడీపీలో భారీగా చేరిన వైసీపీ శ్రేణులు

నాయుడుపేట, ఏప్రిల్ 28: ఎన్డీఏ కూటమితోనే శాంతి భద్రతలు నెలకొంటాయని ప్రజలు సుభిక్షితంగా ఉంటారని బీజేపీ సీనియర్ నాయకులు ఏ. మధురెడ్డి అన్నారు. నాయుడుపేట పట్టణంలోని అగ్రహారపేటలో మధురెడ్డి గృహం వద్ద నాయుడుపేట, పెళ్లకూరు మండలాల వైసీపీ నాయకులు టీడీపీలో చేరారు. రాష్ట్రంలో జగన్ అరాచకాలు పోయి ప్రతి ఇంటికి సంక్షేమం, అభివృద్ధి ఫలాలు అందాలంటే సూళ్లూరుపేట టీడీపీ అభ్యర్థి విజయశ్రీ, తిరుపతి పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి వరప్రసాద్‌ను గెలిపించు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ కన్వీనర్ ఉయ్యాల ప్రవీణ్, మున్సిపల్ వైస్‌చైర్మన్ రఫి, డి.రాజేంద్ర, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు మాల్యాద్రినాయుడు, చెంచుకృష్ణయ్య, ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షుడు విజయభాస్కర్, కె.సుబ్రహ్మణ్యం, న్యాయవాది పసల చెంగయ్య, ఎం.బాబు తదితరులు పాల్గొన్నారు.

## దళిత ద్రోహి జగన్‌కు బుద్ధిచెబుదాం

కోట, ఏప్రిల్ 28: దళితులను ఐదేళ్లుగా దగా చేసిన సీఎం జగన్‌కు ఓటుతో బుద్ధి చెబుదామంటూ టీడీపీ దళిత నేతలు ప్రతిజ్ఞ చేశారు. కోటలో ఆదివారం జరిగిన సమావేశాన్ని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి జెన్ని రమణయ్య, జిల్లా అధ్యక్షుడు శ్రీపతిబాబు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. రాజ్యాంగం ద్వారా దళితులు సాధించుకున్న ఎస్సీ సంక్షేమ పథకాలు, హక్కులను జగన్‌రెడ్డి సీఎం అయిన తరువాత కాలరాశారన్నారు. ఎస్సీ కార్పోరేషన్, ఎన్ఎస్ఎఫ్‌డీసీలతో దళితుల పొట్టకొట్టడం జరిగిందన్నారు. దళితులంతా ఏకమై ఓటు అనే ఆయుధంతో జగన్‌రెడ్డిని తరిమికొట్టాలని ఆయన కోరారు.



నెల్లటూరులో ప్రచారం నిర్వహిస్తున్న టీడీపీ అభ్యర్థి పాశిం సునీల్‌కుమార్ - పార్టీలో చేరినవారితో మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్‌కుమార్

# అవినీతి వైసీపీ ప్రభుత్వాన్ని తరిమికొట్టాలి: పాశిం

గూడూరు, ఏప్రిల్ 28: రానున్న ఎన్నికలలో అవినీతి వైసీపీ ప్రభుత్వాన్ని తరిమికొట్టాలని నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి పాశిం సునీల్‌కుమార్ పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలోని నెల్లటూరులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిందన్నారు. దోచుకోవడం, దాచుకోవడం పనిగా పాలన సాగించిందన్నారు. గాడితప్పిన రాష్ట్రాన్ని అభివృద్ధిపథంలో నడిపించ గల సత్తా ఒక్క చంద్రబాబుకే ఉందన్నారు. రాష్ట్రాభివృద్ధి జరగాలంటే రానున్న ఎన్నికలలో ఉమ్మడి కూటమిని గెలిపించాలన్నారు. వైసీపీని గద్దెదించేందుకు టీడీపీ, జనసేన, బీజేపీ కూటమిలా ఏర్పడడం జరిగిందన్నారు. వచ్చేనెల 1వ తేదీ అర్హులైన అందరికీ వారి ఇంటి వద్దకే వెళ్లి ఫించన్ అందించేలా ఉత్తర్వులు వెలువడడానికి చంద్రబాబే కారణమన్నారు. కార్యక్రమంలో ఎన్.భాస్కర్‌రెడ్డి, వెంకటేశ్వర్లురాజు, శంకర్‌దాస్, వెంకటేశ్వరరావు, కరుణాకర్‌రెడ్డి, నారాయణ, రాగయ్య తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా చిల్లకూరు గ్రామంలో పాశిం సునీల్‌కుమార్ సతీమణి సంధ్యారాణి, పారిశ్రామికవేత్త తానంకి నానాజీ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. గొల్లపాళెం యాదవులు వీరికి గొర్రెపిల్లలను అందజేశారు.

**టీడీపీతోనే అభివృద్ధి సాధ్యం...**టీడీపీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని టీడీపీ అభ్యర్థి పాశిం సునీల్ కుమార్ అన్నారు. ఆదివారం స్థానిక టీడీపీ కార్యాలయంలో కోట మండలం గూడలి పంచాయతీ నుంచి పలువురు టీడీపీలో చేరడంతో వారికి పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వంలో ప్రజలకు సుపరిపాలన అందుతుందన్నారు. వైసీపీ రాక్షస పాలనను సహించలేక పలువురు స్వచ్ఛందంగా టీడీపీలోకి చేరుతున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో ఉమ్మడి కూటమి అభ్యర్థులను గెలిపించాలన్నారు. కార్యక్రమంలో నల్లపరెడ్డి జగ స్నేహన్‌రెడ్డి, నాగరాజమ్మ, రాఘవమ్మ, వెంకటేశ్వర్లు, మస్తాన్, వెంకటకృష్ణారెడ్డి, శ్రీధర్‌రెడ్డి, విజయ్‌భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



యాదవులు బహూకరించిన గొర్రెపిల్లలతో సంధ్యారాణి

# జగన్‌ని గద్దె దింపుతాం: రామకృష్ణ

### ఎన్నికల ప్రచారంలో వాడవాడలా కురుగొండ్లకు జనం బ్రహ్మరథం



డి.వడ్డిపల్లి ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న టీడీపీ అభ్యర్థి కురుగొండ్ల రామకృష్ణ

డక్కిలి, ఏప్రిల్ 28 : అన్నింటికి సిద్ధం అంటున్న జగన్‌ను గద్దె దింపేందుకు కూటమి సిద్ధంగా ఉందని మాజీ ఎమ్మెల్యే, టీడీపీ అభ్యర్థి కురుగొండ్ల రామకృష్ణ అన్నారు. ఆదివారం ఆయన మండలంలోని మిట్టవడ్డిపల్లి, కమ్మపల్లి, వెంబులూరు, డి.వడ్డిపల్లి, దేవులపల్లి, మాధవాయపాళెం, మార్లగుంటల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ... జగన్ వెంకటగిరి పర్యటనలో జనం లేక వెలవెలబోయిందన్నారు.గత ఐదేళ్ల అరాచక పాలన సాగించిన ముఖ్యమంత్రికి రోజులు దగ్గర పడ్డాయన్నారు. వైసీపీ పాలనలో యువతకు ఒక్క ఉద్యోగం కూడా రాలేదన్నారు. రాజధాని లేని రాష్ట్రంగా చేసి అమరావతిని నాశనం చేసిన జగన్ అక్కడి రైతులను అన్ని విధాలా ఇబ్బంది పెట్టారని చెప్పారు. వెంకటగిరి నియోజకవర్గంలో తాము పార్టీల కతీతంగా అభివృద్ధి పనులు చేశామన్నారు. అందుకే వైసీపీకి చెందిన నాయకులంతా టీడీపీలో చేరేందుకు సిద్ధమవుతున్నారని తెలిపారు. టీడీపీ అధికారంలోకి రాగానే ఆల్తూరుపాడు రిజర్వాయరు నిర్మాణం పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. టీడీపీ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సూపర్ సిక్స్ పథకాల గురించి వివరించారు. కాగా డి.వడ్డిపల్లి లో వైసీపీ నేతలు టీడీపీలో చేరిపోవడంతో ఇక 90 శాతం ఓట్లు తమ ఖాతాలో పడతాయని ధీమా వ్యక్తం చేశారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో వెంకటగిరి నియోజకవర్గంలో తాను పలు గ్రామాల్లో ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేసి ప్రజలకు తాగునీరు అందిస్తే కొంతమంది వైసీపీ నాయకులు వాటికి తాళాలు వేశారని మండిపడ్డారు. మరో 30 రోజులు ఆగితే తాళాలే పగలకొట్టి ప్రజలకు ప్యూరిఫైడ్ నీటిని అందిస్తానని చెప్పారు. బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఎస్.ఎస్.నాయుడు, నాయకులు ఏ.రామచంద్రయ్య నాయుడు, తెలుగుయువత రాష్ట్ర కార్యదర్శి కేవీకే ప్రసాద్ నాయుడు, చెలికం భాస్కరరెడ్డి, పోలంరెడ్డి కోటేశ్వరరెడ్డి, రంగినేని రాజా, గడ్డం చంద్రశేఖరరెడ్డి, మాధవరెడ్డి, జయరామిరెడ్డి, ఎస్.కొండయ్య, భాస్కర్, జనసేన నాయకుడు జి.వెంకటేశ్వర్లు రెడ్డి, టీడీపీ నాయకులు వి.రమేష్, పి.పి.చౌదరి, శ్రీధర్, వి.యువరాజు, రాములు, పెంచలయ్య, వెంకటపతి, చెంచురామయ్య, నాగభూషణం, చిన్నా, ఏ.సత్యనారాయణ, పప్పు చంద్రమౌళి రెడ్డి, పి.మునెయ్య, పాయసం గోపాల్, ఆలూరు దామోదర నాయుడు పాల్గొన్నారు.

**లక్ష్మీసాయిప్రియ ప్రచారం...**



వెంకటగిరి పట్టణంలోని 8వ వార్డు పెరియవరంలో లక్ష్మీ సాయి ప్రియ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ ప్రాంతానికి చెందిన పలు వురు వైసీపీ నాయకులు ఆమె సమక్షంలో టీడీపీలో చేరారు. ఈ సందర్భంగా వారందరికి పసుపు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పిలిస్తే పలికే వ్యక్తిగా తన తండ్రి గురించి వెంకటగిరి ప్రజలు గొప్పగా చెబుతుంటే తనకు గర్వంగా ఉందన్నారు. ఈ ఎన్నికల్లో తన తండ్రిని గెలిపిస్తే తామిద్దరం కలిసి పనిచేస్తామని చెప్పారు. టీడీపీ గాలి వీస్తోందని ఈ గాలికి వైసీపీ ఫ్యాను కెక్కలు ముక్కలు కావడం ఖాయన్నారు. పట్టణ అధ్యక్షుడు గంగాధర్, క్లస్టర్ ఇన్‌చార్జి పి.రాజేశ్వరరావు, ఏ.సత్యనారాయణ, చంద్రశేఖరరెడ్డి, చిరంజీవి, మాజీ కౌన్సిలర్ గట్టమనేని గోపి తదితరులు పాల్గొన్నారు.